సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

సంపుటి 18 | సంచిక 269

ఆదివారం | 20 జూలై 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

**అనుగ్రహం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, అషాఢ మాసం శుక్ల పక్షం బహుళ పక్షం దశమి ఉ.10.55 వరకు, కృత్తిక రా.10.35 వరకు వర్జ్యం ఉ.11.25 నుంచి 12.54
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.49 నుంచి 5.41 వరకు

## బ్రెజిల్ జడ్జి వీసా రద్దు



6 లో

- రద్దు చేసిన అమెరికా
- బోల్సొనారోపై ఆంక్షలు విధింపు

బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో కాలి చీలమండకు ఎలక్ట్రానిక్ పర్యవేక్షక పరికరాన్ని అమర్చి ఆయన కదలికల్ని గమనించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

## హైజాకర్లను రక్షించేలా పాక్ చట్టసవరణ



- సదరు బిల్లుకు తాజాగా పాక్ సెనెట్ ఆమోదముద్ర
- దోషులుగా తేలిన వారికి శిక్షలను తగ్గిస్తూ ప్రతిపాదనలు
- జైషే చీఫ్ మసూద్ అజార్‌కు ప్రభుత్వ పటిష్ట భద్రత

వివరాలు-6లో

### 23, 24 తేదీల్లో ప్రధాని యూకే

# పర్యటన


- ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతంపై చర్చలు
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసే అవకాశం
- 25, 26 తేదీల్లో మాల్దీవులు సందర్శన
- మాల్దీవుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వచ్చే వారం రెండు దేశాల పర్యటనకు వెళ్లనున్నారు. జులై 23 నుంచి 26 వరకు యునైటెడ్ కింగ్‌డమ్, మాల్దీవులులలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వ్యాపార ఒప్పందాలు, భద్రతా సహకారం వంటి అంశాలపై దృష్టి పెట్టనున్నారు.



6 లో

## రష్యాపై ఈయూ ఆంక్షలు



- యురోపియన్ ద్వంద్వ ప్రమాణాలపై భారత్ ఫైర్
- ఈయూ ఆంక్షలతో నయారా ఎనర్జీపై ఎఫెక్ట్
- జరాత్‌లోని ఈ రిఫైనరీ ఎగుమతులు తగ్గిపోయే ఛాన్స్
- ఉద్యోగుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారే ముప్పు

6 లో



3 లో

### తెలంగాణలో నిర్వహించిన సర్వే

# దేశానికి ఆదర్శం

రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి తమ 300 పేజీల నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### బీజేపీలో

# కుమ్ములాట?

- కేంద్ర మంత్రిపై ఈటెల తీవ్ర ఆరోపణలు
- తన అనుచరులను టార్గెట్ చేస్తున్నారంటూ ఆగ్రహం
- పేరు చెప్పకుండానే తీవ్ర విమర్శలు చేసిన మల్కాజ్‌గిరి ఎంపీ



3 లో

### కాజీపేట రైల్వే యూనిట్‌లో

## కేంద్ర మంత్రులు



2 లో

కేంద్ర రైల్వేలు, సమాచార ప్రచార , ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను సందర్శించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ; సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్; దక్షిణ మధ్య రైల్వే ప్రధాన విభాగాల అధిపతులు, ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అశ్విని వైష్ణవ్ మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ కాజీపేటలోని మెగా రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ దాదాపు రూ. 521 కోట్లతో అత్యాధునిక స్టేట్ ఆఫ్ ఆర్ట్ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

### సంస్కృతిని ప్రతిబింబించేలా

# మేడారం ఆధునీకరణ

- పూజారుల అభిప్రాయాలు, భక్తుల అవసరాలకే పెద్దపీట
- మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ ఆధునీకరణపై రాష్ట్ర స్థాయి సమావేశంలో స్పష్టం చేసిన మంత్రి సీతక్క

ఆదివాసి సంప్రదాయాలకు, పోరాటానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచిన మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణ ఆధునీకరణపై పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అధ్యక్షతన శనివారం నాడు బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. భక్తుల సౌకర్యాల కోసం, ఆలయ పరిసరాల అభివృద్ధి కోసం చేపట్టబోయే మాస్టర్ప్లాన్పై చర్చించారు.



2 లో

## అంతా ఇంతే!




ప్రజల కష్టాలు ఏ మాత్రం మారలేదు సార్

### మరో 4 రోజులపాటు

# వర్షాలు



2 లో

- రైతన్నలను కరుణించిన వరుణుడు
- లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన వాతావరణ శాఖ

ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి.

### బీసీ బిల్లును

# ఆమోదించుకుందాం

- బీసీల మీద ప్రేమ ఉంటే.. రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లును ఓకే చేయించండి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు అడ్డంకులు వస్తే ఆర్డినెన్స్ తెచ్చి సవరిస్తున్నాం
- బీసీ రిజర్వేషన్లపై మా చిత్తశుద్ధి శంకిస్తే మీకు పుట్టగతులు ఉండవు
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

బీసీల మీద ప్రేమ ఉంటే..రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లును ఆమోదించుకునేందుకు ప్రతిపక్ష పార్టీలు కలిసి రావాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.



2 లో

### 200 ఎకరాల్లో

# ఏఐ సిటీ



2 లో

- రాబోయే కాలంలో క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థ
- ఐటీలో అగ్ర రాష్ట్రంగా తెలంగాణ ఎదగడానికి ఆస్కారం
- మంత్రి శ్రీధర్ బాబు

200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. పాడ్‌కాస్ట్ విత్ ఎన్టీవీ తెలుగులో ఆయన ప్రభుత్వ విధానాలను వివరించారు.

### ట్రాఫిక్ సమస్యలకు

# చెక్

హైదరాబాద్‌లోకి జిల్లాల బస్సులు రాకుండా కొత్త బస్ టర్మినల్



2 లో

హైదరాబాద్‌లో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ఆర్టీసీ అడుగులు వేస్తోంది. అంతర్రాష్ట్ర బస్సుల రాకపోకల కోసం కొత్త బస్ టెర్మినల్లు ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, నగర రద్దీ తగ్గి ప్రయాణికుల సమయాన్ని ఆదా చేసే అవకాశముంది.



# తెలంగాణలో మరో 4రోజులు వర్షాలు

● రైతన్నలను కరుణించిన వరుణుడు ● లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ● హెచ్చరించిన వాతావరణ శాఖ

తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. నిన్న జూలై 18న అత్యధిక వర్షపాతం నమోదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవాహక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. హైదరాబాద్ సిటీకి నేడు భారీ వర్ష సూచన.. సాయంత్రం సమయాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం.. హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్ఎంసీ.. డీఆర్ఎఫ్ తో పాటు సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది

# తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్

● రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ● హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్భవన్లో ఆయన చేత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. గతంలో ఆయన త్రివుర హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. నూతన సీజేగా ప్రమాణం చేసిన ఏకే సింగ్ కు అభినందనలు తెలియజేశారు. కాగా ఇటీవల దేశంలో ఐదుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను బదిలీ చేస్తూ, ఐదు హైకోర్టులకు కొత్త సీజేలను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణతో పాటు త్రివుర, మద్రాస్, రాజస్థాన్ హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులు బదిలీ అవ్వగా.. మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, కర్ణాటక, గువాహటి, పట్నా హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు. న్యాయకోవిదుల కుటుంబంలో మూడో తరానికి చెందిన జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ 1965 జూలై 7న డాక్టర్ రాంగోపాల్సింగ్, డాక్టర్ శ్రద్ధ సింగ్ దంపతులకు జన్మించారు. ఆయన తల్లివైపు కుటుంబానికి చెందిన తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు ఆరో ప్రధాన న్యాయమూర్తిగా, మరో తాత అయిన జస్టిస్ శంభుప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్గా బాధ్యతలు నిర్వర్తించారు. సమీప బంధువులైన జస్టిస్ బిశ్వేశ్వర్ ప్రసాద్, జస్టిస్ శివకీర్తి సింగ్ సుప్రీంకోర్టు జడ్జీలుగా పనిచేశారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందిన ఏకే సింగ్ 1990లో ఉమ్మడి పట్నా హైకోర్టులో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1990 నుంచి 2000 వరకు పట్నా హైకోర్టులో, 2001 నుంచి 2012 వరకు జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా పలు కీలక కేసులు వాదించారు. 2012లో జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయయమూర్తిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2022లో జార్ఖండ్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్గా సేవలు అందించి, 2023లో త్రివుర హైకోర్టు చీఫ్ జస్టిస్గా పదోన్నతి పొందారు. తాజాగా తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై రానున్నారు

# 200 ఎకరాల్లో ఏఐ సిటీ

● రాబోయే కాలంలో క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థ
● ఐటీలో అగ్ర రాష్ట్రంగా తెలంగాణ ఎదగడానికి ఆస్కారం
● మంత్రి శ్రీధర్ బాబు..



హైదరాబాద్ః హైదరాబాద్లో 200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. పాడ్కాస్ట్ విత్ ఎన్టీవీ తెలుగు లో ఆయన ప్రభుత్వ విధానాలను వివరించారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా ఎనాలిటిక్స్ వంటి కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. మంత్రి వివరణ ఆయన మాటల్లోనే.. రాబోయే కాలంలో క్వాంటం కంప్యూటింగ్ కి సంబంధించిన అంశాలు కూడా దృష్టిలో పెట్టుకుని రెండో స్థానం నుంచి మొదటి స్థానానికి రావడానికి ముందుగా ఆలోచించి భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించేందుకు కృషి చేస్తున్నాం. ఐటీలో మనం మొదటి రాష్ట్రంగా ఎదగడానికి ఆస్కారం ఉంది. రాబోయే కాలంలో హైదరాబాద్ను ఏఐ గ్లోబల్ క్యాపిటల్గా తీర్చిదిద్దాలని ఒక ప్రయత్నం చేస్తున్నాం. ఆ ప్రయత్నంలో భాగంగానే ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్ పెట్టి ప్రముఖులు, దిగ్గజాలను పిలిచి వారి అభిప్రాయాలను తీసుకుంటున్నాం. వారి అనుభవాలను స్వీకరించి ఏఐ సిటీని నిర్మాణం చేయాలని ఆలోచన చేసి 200 ఎకరాల స్థలంలో ఏఐ సిటీని నిర్మాణం చేయబోతున్నాం. ఈ విధంగా ఒకటి తరువాత ఒకటి కొత్త టెక్నాలజీస్పై మనమే ముందుగా మన దగ్గర ఉన్నా 3 లక్షల మంది ఐటీ రంగ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలను కుంటున్నాం. ఏఐ స్కిల్ ఇక్కడే దొరికేలా చేయాలని ట్రై చేస్తున్నాం. ప్రపంచ స్థాయిలో మనమే ఆదర్శంగా ఉంటూ ఏఐ ప్రోడక్ట్స్ రావడానికి, సర్వీసెస్లో కూడా మొదటి స్థానంలో ఉండటానికి ప్రణాళికలు చేసుకుని ముందుకు వెళ్తున్నాం. ఈ రోజు ఉద్యోగాలు, పరిశ్రమలు, స్కూల్స్, ప్రైవేట్ రంగం ఇలా అన్నింటిలో ఏఐ విస్తరణ జరుగుతోంది.
ప్రభుత్వం రంగంలో కూడా ఏఐని ఉపయోగించుకుని ముందుకు వెళితే ప్రొడక్టివిటీ, ఎఫిషియన్సీ పెరుగుతుంది. పౌరులకు కూడా సేవలు తొందరగా, క్వాలిటీగా అందించడానికి అవకాశం ఉంటుందని ఓ ప్రయత్నం చేస్తున్నాం. ఏఐ వస్తే ఉద్యోగాలు పోతాయి. కానీ.. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీకి అనుగుణంగా స్కిల్స్ నేర్చుకుంటే కొత్త ఉద్యోగాలు కూడా పుట్టుకొస్తాయి. అందుకే స్కిల్ యూనివర్సిటీ పెట్టి కొత్త వారికి శిక్షణతో పాటు ప్రస్తుతం పని చేస్తున్న వాళ్ల నైపుణ్యాలు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్ర శ్రీధర్ బాబు వెల్లడించారు.



# బీసీల మీద ప్రేమ ఉంటే.. రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లును ఆమోదించుకుందాం రండి

● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు అడ్డంకులు వస్తే ఆర్డినెన్స్ తెచ్చి సవరిస్తున్నాం
● బీసీ రిజర్వేషన్లపై మా చిత్తశుద్ధి శంకిస్తే మీకు పుట్టగతులు ఉండవు ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః బీసీల మీద ప్రేమ ఉంటే..రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లును ఆమోదించుకునేందుకు ప్రతిపక్ష పార్టీలు కలిసి రావాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వే చేస్తే బొంబాయి , దుబాయ్ లో ఉన్న వాళ్ళు వచ్చిపోయారు. తెలంగాణ ప్రభుత్వం లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో సర్వే చేసింది. సర్వే లో పాల్గొనని వారికి దీనిపై మాట్లాడే అర్హత లేదు. కుల గణన సమీకరించి ఎక్స్పర్ట్ కమిటీ వేసి ఎం చేయాలనే దానిపై కమిటీ నివేదిక ఇస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల సర్వే కి మాజీ జడ్జి సుదర్శన్ రెడ్డి కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇస్తుంది. కుల సర్వే తరువాత సబ్ కమిటీ క్యాబినెట్ కి ఇచ్చి కేబినెట్ అందించి బిల్లును సభలో పెట్టింది. ఆ బిల్లు గవర్నర్ దగ్గర నుండి రాష్ట్రపతి దగ్గరకు వెళ్లింది. బీసీ ల మీద ప్రేమ ఉంటే రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లును ఆమోదించుకుందాం రండి. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు అడ్డంకులు వస్తె ఆర్డినెన్స్ తెచ్చి సవరిస్తున్నాం. బీసీ రిజర్వేషన్ల పై మా చిత్తశుద్ధి శంకిస్తే మీకు వుట్టగతులు ఉండవు.. బీసీ లకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుకుంటున్నారు. కుల గణన మొదలు ఆర్డినెన్స్ వరకు చిత్తశుద్ధి తో పని చేస్తున్నాం.. ఇది కాకుండా ఎలా అమలవుతాయో చెప్పండి చేస్తాం. కానీ నడిచే వాళ్ళ కాళ్లలో కట్టె అడ్డంపెట్టి నట్టు చేస్తున్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని మిదికి మరోలా వ్యవహరిస్తున్నారు.. తెలంగాణ కుల సంఘాలు ఎవరు చూస్తూ ఊరుకోరు. తెలంగాణ ఉద్యమంలో కుల సంఘాలు ఎలా పోరాడాయో .. రిజర్వేషన్లు కాపాడుకోవడానికి మనం తగిన బుద్ధి చెప్పి పోరాడాలి. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అండగా ఉండాలి. బలహీన వర్గాలు,ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు చూస్తూ ఊరుకోరు అని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

**దివంగత మాజీ మంత్రి చొక్కారావుకు మంత్రి పొన్నం నివాళి**

కరీంనగర్ పట్టణంలో మాజీ మంత్రి చొక్కారావు జయంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఇతర ముఖ్య నేతలు. చొక్కా రావు జయంతి సందర్భంగా వారితో ఉన్న స్మృతులను గుర్తుకు చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చొక్కారావు చిరస్మరణీయం. జిల్లా పరిషత్ ఛైర్మన్గా ,రాజకీయాల్లో ఆదర్శంగా తీసుకోవాల్సిన నేత. నీతికి నిజాయితీకి మారుపేరుగా చొక్కరావు జిల్లా రాజకీయాల్లో చిరస్థాయి గా నిలిచిన వ్యక్తి. 1957 ప్రాంతంలో రవాణా శాఖ మంత్రి అయితే నేను ఆయన శిష్యుడిగా రాజకీయాల్లో ఇప్పుడు రవాణా శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న. ఎల్ఎండి లో ఉన్న రవాణా శాఖ కార్యాలయంలో అక్కడ ఉన్న ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ కి ఆయన పేరు పెట్టుకోవడం జరిగింది.
రాజకీయాల్లో ఒక నితిబద్ధత కలిగిన చొక్కారావు ఉన్నారు..వారి దగ్గర రాజకీయం నేర్చుకోవడం గర్వంగా భావిస్తున్నాం. ఈనాటి యువత చొక్కా రావు లాంటి రాజకీయ నాయకుల చరిత్ర తెలుసుకొని ప్రజా సమస్యల పై ఏవిధంగా లీనమై నాయకులుగా ఎదగాలి వారి జీవిత చరిత్ర చూస్తే అర్థం అవుతుంది. రాజకీయాలు ఆర్భాటానికి పరిమితమైన పరిస్థితి ఉంది. త్వరగా ఉన్నత పదవులకు వెళ్లాలని రాజకీయాలు జరుగుతున్నాయి. కానీ దీర్ఘకాలిక రాజకీయాలు చేయాలంటే చొక్కా రావు ని చూసి నేర్చుకోవాలి. నేటి యువత కు వారి ఆశీర్వాదం వారి ఆలోచన విధానం ఉండాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# సీఎం రేవంత్ వ్యాఖ్యలు సరికాదు

## కోమటిరెడ్డి రాజగోపాలడ్డి



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ చెప్పడం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్లో అధిష్ఠానం ఆదేశాలతోనే ఎన్నిక ఉంటుంది. ప్రజాస్వామ్యబద్ధంగా సీఎం ఎన్నిక జరుగుతుంది. తెలంగాణలోని పార్టీని వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలు సహించం. నిఖార్సయిన నేతలు, కార్యకర్తలు ఎవరూ ఇలాంటివి సహించరు అని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా మేడారం ఆధునీకరణ పనులు

● పూజారుల అభిప్రాయాలు, భక్తుల అవసరాలకే పెద్దపీట
● మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ ఆధునీకరణపై రాష్ట్ర స్థాయి సమావేశంలో స్పష్టం చేసిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆదివాసి సంప్రదాయాలకు, పోరాటానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచిన మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణ ఆధునీకరణపై పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అధ్యక్షతన శనివారం నాడు బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. భక్తుల సౌకర్యాల కోసం, ఆలయ పరిసరాల అభివృద్ధి కోసం చేపట్టబోయే మాస్టర్ప్లాన్పై చర్చించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ జి. సృజన, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, గ్రా సిఎండి వరుణ్ రెడ్డి, ఏటూరు నాగారం ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, మిషన్ భగీరథ ఎన్సీ కృపాకర్ రెడ్డి, గిరిజన సాంస్కృతిక శాఖ అధికారులు, సమ్మక్క సారలమ్మ జాతర పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆలయ పూజారులు, ఆర్కిటెక్టులు, రంగ నిపుణులు పాల్గొన్నారు.
ఈ సమావేశంలో ప్రధానంగా భక్తుల సౌకర్యార్థం ఆధునీకరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. పూజారుల కోరిక మేరకు ఆలయ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. జాతరకు వచ్చే భక్తుల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆధునీకరణ పనుల ప్రణాళికపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయగా, మంత్రి సీతక్క పలు మార్పులను సూచించారు. సమ్మక్క, సారలమ్మ గద్దెల్లో ఎలాంటి మార్పులు చేయకుండా ఆలయ ఆవరణలో చేపట్టాల్సిన ఆధునీకరణ పనులపై పలు సూచనలు చేశారు.సమ్మక్క సారలమ్మల గద్దెల్లో ఎలాంటి మార్పులు చేయకుండా, ఆలయ పరిసరాల్లోనే ఆధునిక వసతులను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఆదివాసుల సాంప్రదాయాలు, తల్లుల ధైర్యసాహసాలు ప్రతిబింబించేలా ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. పూజారుల విశ్రాంతి గదులు, అత్యవసర వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, మీడియా ప్రతినిధులకు అవసరమైన వసతుల కల్పనకు సంబంధించి స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే జంపన్న వాగు అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరయ్యాయని, భక్తుల సౌలభ్యం కోసం ఘాట్లను నిర్మిస్తామని మంత్రి తెలిపారు. రాబోయే మేడారం జాతరకు సంపూర్ణ ఏర్పాట్లు చేసేందుకు సమావేశమయ్యాము. సీఎం ఆదేశాల మేరకు ఆదివాసి సంప్రదాయాలు, పూజారుల అభిప్రాయాలకు అనుగుణంగా ఆధునీకరణ పనులు చేస్తాం. ఒక వారం రోజుల్లో గద్దెల చుట్టూ ఆధునీకరణ పనులకు సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేసి, పూజారుల ఆమోదంతో పనులు ప్రారంభిస్తాం. ప్రతి దశలో వారి అభిప్రాయాలు తీసుకుంటాం అని సమావేశంలో మంత్రి సీతక్క స్పష్టం చేశారు.భక్తుల కోసం మరిన్ని వసతులు కల్పించేందుకు కుంభమేళా లాంటి పెద్ద ఉత్సవాలలో వసతులు కల్పించిన ఏజెన్సీలను సంప్రదించి వారి సలహాలు తీసుకుని, మేడారం అభివృద్ధికి వినియోగించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. భక్తులు బస చేసే ప్రాంతాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించి, వారు ఎలాంటి అసౌకర్యానికి లోను కాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. మేడారం విశిష్టతను నిలుపుకుంటూ, భక్తులకు అధునాతన సౌకర్యాలు కల్పించే దిశగా ఆధునికరణ పనులు ఉంటాయని స్పష్టం చేశారు. ఆధునికతతో పాటు ఆదివాసి సంప్రదాయాలను గౌరవించేలా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్లో ఉన్న కారణంగా సమావేశానికి రాలేకపోయారనీ, వారి సూచన మేరకు మేడారం ఆధునికరణ కోసం రాష్ట్రస్థాయి రెండో సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను చాటే విధంగా, సమ్మక్క సారలమ్మ తల్లుల ధీరత్వాన్ని ప్రతిబింబించే విధంగా ఆలయ ప్రాంగణాన్ని, పరిసరాలను తీర్చిదిద్దుతామని మంత్రి సీతక్క పునరుద్ఘాటించారు. మేడారానికి దారి తీసే అన్ని మార్గాల్లో ఆదివాసి పోరాట యోధులు విగ్రహాలు, ఆదివాసి చిహ్నాలను ప్రతిష్టిస్తామన్నారు. వచ్చే మేడారం జాతర లోపు పూర్తి చేయాల్సిన పనులపై మొదట దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ప్రభుత్వానికి విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించే స్థోమత లేదా

## బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: రాష్ట్రంలో బెస్ట్ ఎవైలబుల్ పథకంలో భాగంగా పేద విద్యార్థుల చదువులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. బెస్ట్ ఎవైలబుల్ స్కీమ్ కింద చదివే పిల్లలంతా పేద వర్గాలే వారేనని ఆయన పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో పుట్టిన మెరికల్లాంటి పిల్లలకు, కార్పొరేట్ స్థాయి విద్యను అందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తే కాంగ్రెస్ పార్టీ నిలిపేయాలని చూస్తుంది. తెలంగాణ విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డికి పేద విద్యార్థులకు మంచి చదువు చెప్పించడం ఇష్టం లేదా? కేవలం 150 కోట్ల బకాయిలు చెల్లించే స్థోమత లేదా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. అందాల పోటీలు, మహిళా శక్తి సంబరాలు, అక్రమ కేసులకు కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు నిధులు ఉన్నాయి కానీ, పేద పిల్లల చదువులకు మాత్రం నిధులు లేవా? పేదలంతా ఓటేస్తేనే కదా మీరు ఆ సీట్లో కూర్చున్నది! అని రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

# కాజీపేటలో రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్‌ను సందర్శించిన కేంద్ర మంత్రులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర రైల్వేలు, సమాచార ప్రచార , ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను సందర్శించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ; సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్; దక్షిణ మధ్య రైల్వే ప్రధాన విభాగాల అధిపతులు, ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ కాజీపేటలోని మెగా రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ దాదావు రూ. 521 కోట్లతో అత్యాధునిక స్టేట్ ఆఫ్ ఆర్ట్ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కు సంబందించిన నిర్మాణ పనులు ఈ సంవత్సరం డిసెంబర్ 2025 నాటికి పూర్తవుతాయని, మొత్తం ప్రాజెక్ట్ 2026 చివరి నాటికి పూర్తవుతుందని ఆయన తెలియజేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అధిక సామర్థ్యాన్ని కలిగి ఉందని, కోచ్లు, ఇంజిన్లు మెట్రో రైళ్లను తయారు చేయడానికి అనువైన విధంగా రూపొందించబడిందని, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లో పనుల పురోగతి పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం త్వరలో భారీ రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్, రైల్వే ఉత్పత్తి ఎగుమతి దేశంగా మారుతుందని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాజీపేటలో త్వరలో ప్రారంభం కానున్న రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. కోచ్లను మాత్రమే కాకుండా ఇంజిన్లను కూడా తయారు చేస్తుందని ఆయన తెలియజేశారు.
ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదావు 3,000 మందికి ప్రత్యక్షంగా, మరికొంత మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేస్తున్నామని, వీటిలో వరంగల్ అమృత్ స్టేషన్తో సహా 3 స్టేషన్లను ఇటీవల ప్రధానమంత్రి ప్రారంభించారని తెలిపారు. ప్రధానమంత్రి, రైల్వే మంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని రైల్వే మౌలిక సదుపాయాలు అపూర్వమైన అభివృద్ధిని చూస్తున్నాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు, అది వందే భారత్ రైళ్లు, విద్యుదీకరణ, కొత్త రైళ్లు, అమృత్ భారత్ స్టేషన్ పథకంలో నిర్మించ బడుతున్న స్టేషన్లు మొదలైనవి కావచ్చు. అంతకు ముందు, కేంద్ర మంత్రులు రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. వారు ప్రాజెక్ట్ పురోగతిని, నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను పరిశీలించారు.

# ఆగస్టు 7న గోవాలో ఓబీసీ జాతీయ మహాసభ

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వచ్చేనెల ఆగస్టు 7న గోవా రాష్ట్రంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జాతీయ ఓబీసీ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. దేశంలో మొదటిసారి మండల కమిషన్ సిఫార్సులైనా ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27% రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్టు స్వర్గీయ మాజీ ప్రధాని వీపీ సింగ్ ప్రకటించిన ఆగస్టు 7 రోజున ప్రతి సంవత్సరం దేశంలోని అన్ని బిసి ఉద్యమ శక్తులను వ్యక్తులను కలుపుకొని జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పదవ సారి జరిగే ఈ జాతీయ ఓబీసీ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పది వేల మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారని, ఈ ఈ మహాసభకు దేశంలోని అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలను, ఓ బి సి జాతీయ నాయకులను ఆహ్వానించినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు గోవా రాష్ట్రంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ మహాసభకు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కదిరి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జాతీయస్థాయిలో ఓబీసీలు ఎదుర్కొంటున్న డిమాండ్లపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



# ట్రాఫిక్ సమస్యలకు చెక్...

## హైదరాబాద్లోకి జిల్లాల బస్సులు రాకుండా కొత్త బస్ టర్మినల్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ లో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ను తగ్గించేందుకు ఆర్టీసీ అడుగులు వేస్తోంది. అంతర్రాష్ట్ర బస్సుల రాకపోకల కోసం కొత్త బస్ టెర్మినల్ను ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, నగర రద్దీ తగ్గి ప్రయాణికుల సమయాన్ని ఆదా చేసే అవకాశముంది. హైదరాబాద్కు మహబూబ్నగర్, గద్వాల, వనపర్తి, నారాయణపేట, నాగర్కర్నూల్ వంటి దక్షిణ తెలంగాణ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా బస్సులు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ బస్సులన్నీ నగర కేంద్రంలోని ఎంజీబీఎస్ కు చేరడానికి ట్రాఫిక్ కారణంగా ఆలస్యమవుతోంది. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని కొత్త ఇంటర్స్టేట్ బస్ టెర్మినల్ను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. జాతీయ రహదారి 44 పక్కన ఉన్న ఆరాంఘర్ ప్రాంతాన్ని ఈ టెర్మినల్ కోసం ఎంపిక చేశారు. ఇక్కడ ఇప్పటికే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ భవనాలున్నాయి. వాటికి పరిహారంగా రూ. 6 కోట్లు చెల్లించేందుకు ఆర్టీసీ అంగీకరించింది. ఈ భూమిని అధికారికంగా బస్ టెర్మినల్ కోసం కేటాయించాలని 2025 జనవరిలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెవెన్యూశాఖకు లేఖ రాశారు. అయినా ఇప్పటివరకు ఈ ప్రతిపాదన రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద పెండింగ్లోనే ఉంది. హైదరాబాద్లో ప్రస్తుతం రెండు ప్రధాన బస్ టెర్మినల్స్ ఉన్నాయి. వీటిలో ఒకటి ఎంజీబీఎస్. ఇక్కడికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాలకు వెళ్లే బస్సులు వస్తుంటాయి. ఇక మరో టర్మినల్ జేబీఎస్. సికింద్రాబాద్లో ఉన్న ఈ స్టేషన్ ఉత్తర తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్, మెదక్ తదితర ప్రాంతాల నుంచి బస్సులు వస్తుంటాయి. ఈ రెండు బస్ స్టేషన్లపై ఒత్తిడి పెరుగుతోంది. అదే విధంగా ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఈ స్టేషన్లకు చేరుకోవడానికి చాలా సమయం పడుతోంది. నూతన టెర్మినల్ ఏర్పాటుతో పాటు నగరంలోకి ప్రవేశించే బస్సుల సంఖ్య తగ్గుతుంది. ఇది ప్రయాణికుల సమయాన్ని ఆదా చేయడమే కాదు, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. రాత్రపూట నగరంలోకి వచ్చే బస్సులు నేరుగా ఆరాంఘర్ టెర్మినల్ వద్దే ఆగిపోతే, నగరప్రజలకు ట్రాఫిక్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇప్పటికే భూ సంబంధిత నివేదికలు సిద్ధమవుతున్నాయి. రంగారెడ్డి కలెక్టరేట్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించగానే బస్ టెర్మినల్ నిర్మాణం ప్రారంభమవుతుంది. ఇది పూర్తయితే హైదరాబాద్ నగరానికి మరో కీలక బస్సు కేంద్రం లభించనుంది. నగర చుట్టుపక్కల ఉన్న జిల్లాల ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయుక్తంగా మారే అవకాశం ఉంది. కాగా గతంలో నగరానికి నాలుగు వైపుల ఇలాంటి టర్మినల్స్ను నిర్మించే ప్రతిపాదనలు వచ్చాయి. దీంతో జిల్లాల నుంచి హైదరాబాద్ వచ్చే ఆర్టీసీ బస్సులన్నీ ఆయా మార్గాల్లో ఉన్న టర్మినల్స్కు మాత్రమే పరిమితమవుతాయి. అక్కడి నుంచి ప్రయాణికులు సిటీ బస్సుల్లో నగరంలోకి వెళ్లాల్సి ఉంటుంది. మరి ఈ టర్మినల్స్ ఆరంఘర్తోనే ఆగిపోకుండా నగర నలుమూలల విస్తరిస్తుందో చూడాలి.

# 'స్థానిక' ఎన్నికలు..

## పంచాయతీరాజ్ శాఖ కీలక ఆదేశాలు జారీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అన్ని జిల్లాల డీపీవోలకు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అత్యవసర ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సామగ్రి సేకరణ, వాటి పనితీరుపై శనివారమే మండలాలు, గ్రామాల వారీగా తనిఖీలు చేసి నివేదిక అందించాలని కోరింది. అవసరమైన చోట కొత్తవి సమకూర్చేందుకు ఇండెంట్ పంపాలని స్పష్టం చేసింది. కాగా బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ రాగానే నోటిఫికేషన్ విడుదలయ్యే ఛాన్స్ ఉంది.



## ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం వరం.. త్వరలో కనీస వేతనాలు భారీగా పెంపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం భారీ శుభవార్త ప్రకటించింది. కనీస వేతనాలు పెంచుతామని తెలిపింది. త్వరలోనే కార్మికులకు ఆ వరం ప్రకటిస్తామని కార్మిక శాఖ మంత్రి ప్రకటించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. అరకొర వేతనాలతో ఇబ్బందులు పడుతున్న వారికి తెలంగాణ ప్రభుత్వం వరం ప్రకటించింది. కనీస వేతనాలు భారీగా పెంచుతామని తెలిపింది. త్వరలోనే దానికి సంబంధించిన ప్రకటన చేస్తామని తెలంగాణ కార్మిక శాఖ మంత్రి తెలిపారు. ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం నియమించామని.. త్వరలో నివేదిక వచ్చాక అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

**మంత్రి పదవులు అచ్చి రావడం లేదా? తాజాగా కొత్త వివేక్ కారు ప్రమాదం**

సంగారెడ్డిలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో మంత్రి గడ్డం వివేక్ పాల్గొని కీలక ప్రకటన చేశారు. '12 సంవత్సరాలుగా రాష్ట్రంలో కనీస వేతనాలు పెంచలేదు. ప్రస్తుత రేట్ల ప్రకారం వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి భావించారు. కనీస వేతనాల పెంపు అంశాన్ని పరిశీలించడానికి ప్రభుత్వం ఒక మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ త్వరలో తన నివేదికను సమర్పిస్తుంది. నివేదిక అనంతరం ప్రభుత్వం కనీస వేతనాలను పెంచడంపై నిర్ణయం తీసుకుంటుంది' అని గడ్డం వివేక్ వివరించారు. పాశమైలారంలోని సిగాచి ఇండస్ట్రీస్లో జరిగిన ప్రమాదంతో కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇస్తుందని గుర్తించినట్లు గడ్డం వివేక్ తెలిపారు. 'సిగాచిలోని కార్మికులకు చాలా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని ప్రభుత్వానికి తెలిసింది. ప్రభుత్వం కనీస వేతనాల పెంపును ఇప్పుడు ప్రకటించాలని భావిస్తోంది' అని వివరించారు. తమ ప్రభుత్వం కోటీశ్వరులను సృష్టించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మరో మంత్రి దామోదర రాజనర్సింహ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 25 పైసల వడ్డీ రుణాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు.

# తెలంగాణలో నిర్వహించిన సర్వే దేశానికి ఆదర్శం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి తమ 300 పేజీల నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు.

ఈ సర్వే సైంటిఫిక్, అథెంటిక్, రిలయబుల్ అని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. తెలంగాణ నిర్వహించిన సర్వే చారిత్రాత్మకమని, ఇది దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా





1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ చేయించింది.

మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటుంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో 1,15,71,457 గృహాలు ఉన్నాయి. 1,12,36,849 (97.10%) కుటుంబాల నుంచి 3,55,50,759 మంది ఈ సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సమగ్ర కుల గణన సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీలు 61,91,294 మంది (17.42%), ఎస్టీలు 37,08,408 మంది (10.43%), బీసీలు 2,00,37,668 మంది (56.36%), ఇతర కులాలకు చెందిన వారు 56,13,389 మంది (15.89%) మంది ఉన్నారు. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది.

వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

### జిల్లాల స్థాయి అధికారులతో
# సమన్వయంగా శిక్షణ

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలోని వలసదారుల బడుగు, బలహీన వర్గాల సంక్షేమాభివృద్ధికి వారి జీవనోపాధి అవకాశాలు పెంచేందుకు మద్దతుగా మొబైల్ వలస సహాయ కేంద్రాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్లో ప్రారంభించారు. ఇది ఐక్యరాజ్య సమితికి చెందిన అంతర్జాతీయ వలస సంస్థ సంయుక్త కార్యచరణగా రూపొందించబడినది. ఈ మొబైల్ వలస సహాయ కేంద్రం ద్వారా నిజామాబాద్ మరియు నారాయణపేట జిల్లాల్లో వలస వెళ్లుతున్న గ్రామీణ కుటుంబాలకు వలసకు ముందు, వలస సమయంలో మరియు తిరిగి వచ్చాక వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత, సేవలు అందించబడతాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. బి.గోపీ, కు చెందిన అగ్రిబిజినెస్ స్పెషలిస్ట్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర సమన్వయకర్త జలజ, అధ్యక్షురాలు సిస్టర్ లిస్సీ జోసఫ్, ప్రాజెక్ట్ అమలు బృందం తదితరులు పాల్గొన్నారు. డా. గోపీ ఈ సంయుక్త కార్యక్రమ లక్ష్యాలను వివరించి, జిల్లాల స్థాయి అధికారులతో సమన్వయంగా శిక్షణలు నిర్వహించబోతున్నట్లు మంత్రి తెలియజేశారు. వలస సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తూ మంత్రి మాట్లాడుతూ ఈ వాహనాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి, ఎంపికచేసిన ప్రాంతాల రైతులకు మట్టి పరిక్షలు, సేంద్రీయ వ్యవసాయ విధానాలపై, పశుపాలనపైన వర్చువల్ శిక్షణలు ఇవ్వాలి అని సూచించారు. ఇకపై ఈ వాహనాల ద్వారా మొబైల్ మట్టి నమూనా పరీక్షలు మరియు పశుసేవల వంటి ఇతర సేవలు కూడా రైతులకు అందించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. భాగస్వామ్య సంస్థల కృషిని మంత్రి ప్రశంసించారు. ఇక వలస వెళ్ళిన కుటుంబాలలో మహిళలు తరచూ ఇంటిలో ఒంటరిగా మిగిలిపోతున్నారు. అటువంటి మహిళలకు గ్రామాల్లోనే సేవలు అందించేందుకు ఈ మొబైల్ వాహనం ఉపయోగపడుతుంది. ఇది వారిని శక్తివంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అని మంత్రి అన్నారు.



# బీజేపీలో కుమ్ములాట?

● కేంద్ర మంత్రిపై ఈటెల తీవ్ర ఆరోపణలు! ● తన అనుచరులను టార్గెట్ చేస్తున్నారంటూ ఆగ్రహం ● పేరు చెప్పకుండానే తీవ్ర విమర్శలు చేసిన మల్కాజ్గిరి ఎంపీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:: బీజేపీలో కొత్తగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావుకు మరో సవాల్ ఎదురైంది. కరీంనగర్ బీజేపీలో ముసలం పుట్టినట్టు కనిపిస్తోంది. గత కొన్ని రోజులుగా కాస్త సైలెంట్గా ఉన్న ఈటల రాజేందర్ ఇవాళ కార్యకర్తలను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. శత్రువుతో కొట్లాడుతామే కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కావలించుకునే కుట్రలు చేయడం తెలియదని అన్నారు. తనపై తన వర్గంపై సోషల్ మీడియాలో ఓ వ్యక్తి దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అన్నింటినీ ఢిల్లీకి పంపే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. రేపటి గెలుపునకు షామీర్పేట అడ్డగా మారుతుందని ఈటల అన్నారు. తాను బీజేపీలోకి అడుగు పెట్టే వరకు అక్కడ బీజేపీకి కార్యకర్తలే లేరని చెప్పుకొచ్చారు. తాన వచ్చిన తర్వాత గ్రామగ్రామన పార్టీ బలోపేతం అయిందని చెప్పుకొచ్చారు.

అలాంటిది తనను కోవర్ట్ అని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. రేపటి గెలుపునకు సంకేతం ఇచ్చే అడ్డా షామీర్పేట. దాన్ని పట్టుకొని వాడు ఎవడో వాడు సైకోనా? శాడిస్టా? మనిషా? పశువా? వాడు ఏ పార్టీలో ఉన్నాడు? ఎవరి అండతో ఆ ధైర్యం చేస్తున్నాడు? వాడిని ఏనాలి?. బి కేర్ఫుల్ కొకా! మేము శత్రువుతో కొట్లాడుతాం కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కావలిచ్చుకునే సంస్కృతి మా రక్తంలో లేదు. అని వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియాలో తప్పుడు కూతలు కూస్తున్న వాళ్లకు సమాధాం చెబుతానని ఈటల అన్నారు. ఇలాంటి వారిని పార్టీ అరికడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లేకుంటే ఎవరికి నష్టమే అర్ధంచేసుకోవాలని చెప్పారు. ఎవడెవడు సోషల్ మీడియాలో పెడుతున్నారో, ఏమేమి రెచ్చగొడుతున్నారో, ఏమేమి చేస్తున్నారో మొత్తం పైకి పంపించే ప్రయత్నం చేస్తా. నేను అనుకుంటున్న సంస్కారం ఉందని సభ్యత ఉందని ,ఇట్లాంటి వాటిని అరికడతారని భావిస్తున్నా. అరికట్టకపోతే నష్టపోయేది ఎవరో అర్థం చేసుకోండి. అని అన్నారు. ఇలాంటి వాళ్ల చరిత్ర ప్రజలకు బాగా తెలుసనని అన్నారు ఈటల. తన పని తీరు ఏంటో కూడా తెలుసునని చెప్పుకొచ్చారు.

ఇలాంటి వారిని నివారించకపోతే నష్టం జరిగేది మాకు కాదు. మాకు ఏం తక్కువ ఉంది. అసలు మీరు ఎవరు. అసలు నీ శక్తి ఏంది. నీ యుక్తి ఏంది, నీ చరిత్ర ఏంది, మా చరిత్ర ఏందిరా, నా జిల్లాకి 2002లో వచ్చినా. జిల్లాకి రెండు సార్లు నేను జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పని చేశా. నేను రెండుసార్లు మంత్రిగా పని చేసినా. నా అడుగుపడని గ్రామాలు లేవు కరీంనగర్ జిల్లాలో. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉదయం పొయ్యి ముట్టిస్తే రాత్రి 12 గంటల కూడా ఆ పొయ్యి ఆరిపోయేది కాదు. ఒక్క హుజరాబాదు ఒక కమలాపూర్ వచ్చినోళ్ళు కాదు బిడ్డ మొత్తం కరీంనగర్ జిల్లా వచ్చేది. పక్క జిల్లాల ప్రజలు కూడా అప్పుడప్పుడు వచ్చిపోయారు.

నేను పోని మండలం ఉంటదా నేను మాట్లాడనటువంటి జాతులు ఉంటాయా మీకు మా చరిత్ర తక్కువ తెలుసు కొకా అని విరుచుకుపడ్డారు. ఈటల రాజేందర్ ఎవరిని ఉద్దేశించి మాట్లాడారనే చర్చ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో జోరుగా సాగుతోంది. కేంద్రమంత్రిని టార్గెట్ చేస్తూనే ఈటల రాజేందర్ ఇలాంటి కామెంట్స్ చేశారని అంటున్నారు. ఈ మధ్య కాలంలో ఆ మంత్రి తనను ఓడించేందుకు హుజూరాబాద్లో కుట్ర జరిగిందని ఆరోపించారు. ఈ కామెంట్స్ వైరల్ కావడంతో ఈటల రాజేందర్పై ఒత్తిడి పెరిగింది. ఈటర రాజేందర్ అనుచరులు గత కొన్ని రోజుల నుంచి ఆయనపై ఒత్తిడి తీసుకొస్తున్నారు.

కేంద్రమంత్రిగా ఉన్న వ్యక్తి తమను టార్గెట్ చేసుకొని మాట్లాడుతున్నారని పార్టీలో ఉండాలా బయటకు వెళ్లిపోవాలా చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఇవాళ ఏకంగా ఈటల ఇంటికే అభిమానులు తరలి వచ్చారు.

వారిని ఉద్దేశించి మాట్లాడిన ఈటల ఆ మంత్రిపై విమర్శలు చేసినట్టు కనిపిస్తోంది. స్థానికంగా నాయకులను ప్రోత్సహిస్తేనే రేపటికి గెలుపు ఈజీ అవుతుందని అన్నారు. 2002నుంచి తాను అదే నమ్ముతున్నానని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా హుజూరాబాద్లోని ప్రతి గ్రామం, మండలంలో తన అనుచరులే పోటీ చేస్తారని విజయం సాధిస్తారని చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి, మాజీ మంత్రి మధ్య సాగుతున్న ఈ అంతర్గత కుమ్ములాటను కొత్తగా ఎంపికైన స్టేట్ పార్టీ అధ్యక్షుడు ఎలా డీల్ చేస్తారో అన్న ఆసక్తి బీజేపీలో ఉంది.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. భారీ వర్షాల పై జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన ,సిపి సివి ఆనంద్,హైడ్రా కమిషనర్ రంగనాథ్ లతో ఫోన్ లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా బృఎందాలు ఇతర విభాగాల అధికారులు ఈప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ లో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ ఎంసీ బృఎందాలను ఉంచాలని మ్యాన్ హోల్స్ నాళాల వద్ద ఎక్కడైనా నీరు జామ్ అయితే వెంటనే సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయం చేసుకుంటూ నగర ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పదేళ్లు సిఎం కాదు, పది రోజులు భరించడమే కష్టం

● పోడు రైతులకు యూరియ ఎందుకివ్వరు? ● తునికాకు బకాయిలు వెంటనే చెల్లించాలి
● స్థానిక ఎమ్మెల్యేతోప్రయోజనం శూన్యం ● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రైతుల సమస్యలు పరిష్కరించకుండా నేనే ఇంకా పదేళ్లు సిఎం గా ఉంటానని ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.రైతు రాజ్యం మేమే తెచ్చామన్న రేవంత్ రెడ్డి రైతులకు యూరియ ఎందుకివ్వడం లేదని నిలదీశారు. ప్రజాపాలన,రైతు రాజ్యం అంటే రైతులను రోజంతా లైన్లలో నిలబెట్టడమా అని నిలదీశారు. వ్యవసాయశాఖ మంత్రి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గత 5 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు యూరియ పంపిణీ ఆపేయడం సరికాదన్నారు.విత్తనాలు ఇచ్చి,వారి పంటను కొనుగోలు చేసే ప్రభుత్వం వారికి యూరియ మాత్రం ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. ఈ రోజు చింతలమానెపల్లి మండలం డబ్బా గ్రామంలో యూరియ పంపిణీ కేంద్రంలో రైతులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎకరానికి 2 యూరియా బస్తాలు ఇవ్వాల్సిన చోట ఒకటే ఇస్తున్నారని,అవి కూడా సకాలంలో ఇవ్వడం లేదని విమర్శించారు. ఇంకో ఐదు రోజుల్లో యూరియ అందకపోతే పంట నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు.గతంలో కేసిఆర్ ప్రభుత్వంలో రైతులకు కావలసినంత యూరియ సకాలంలో అందేదని గుర్తుచేశారు.గత ప్రభుత్వ కాలంలో రైతులు ఏనాడు అసౌకర్యానికి గురికాలేదన్నారు. కాంగ్రెస్ పాలనలోనే రైతులు కన్నీరు పెడడుతున్నారన్నారు. స్థానికంగా బిజెపి ఎమ్మెల్యే ఉన్నా,ప్రయోజనం లేదన్నారు,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో మాట్లాడి ఒక్క యూరియ బస్తా తెప్పించే పరిస్థితి కూడా లేదని,రైతుల బాధల గురించి ఎందుకు మాట్లాడడం లేదన్నారు. కేతిని గ్రామంలో ఇటీవల దిందా వాగులో ప్రమాదవశాత్తు జారిపడి మరణించిన సుమన్ కుటుంబాన్ని పరామర్శించారు.మారుమూల అటవీ ప్రాంతం నుండి డిగ్రీ వరకు చదివి రేవు టీచర్ ఉద్యోగిగా మారే సుమన్ ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరమన్నారు. సుమన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ ఈ ప్రమాదాన్ని గుర్తించి సాయం చేయాలన్నారు. గ్రామంలో చాలా మంది ఆదివాసులు తునికాకు సేకరించి ఫారెస్ట్ అధికారులకు అప్పగిస్తే ఏడాది దాటినా ఇప్పటికీ బకాయిలు చెల్లించలేదని,అందువల్ల ఈ ఏడాది ఎవరూ తనికాకు సేకరణకు వెళ్లలేదన్నారు.ఆదివాసుల ఏకైక ఆదాయ వనరు తునికాకు అని,పేదల పొట్ట కొట్టకుండా వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక బిజెపి ఎమ్మెల్యేకు గిరిజనుల సమస్యల పట్ల కనీస అవగాహన కూడా లేదన్నారు.కేవలం చూసి పోవడం తప్ప,చేసేదేముందదని ఎద్దేవా చేశారు.అనంతరం కేతిని గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.విద్యార్థులతో కాసేపు సరదాగా ఆటలు ఆడి వారిని ఉత్సాహపరిచారు. బాగా చదివి ఉద్యోగాలు చేయాలని,రోజు వార్తా పత్రిక చదవాలన్నారు. మొబైల్,సారా,డ్రగ్స్ వంటివాటికి దూరంగా ఉండాలన్నారు. గిరిజన విద్యార్థులకు



ప్రభుత్వం మటన్ ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. రాష్ట్రమంతటా మెస్ చార్జీలు పెంచామని ప్రచారాలు చేసుకొని,గిరిజనులకు మాత్రం మటన్ పెట్టడం ఆపేశారన్నారు. విద్యాశాఖ మంత్రికి,గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి గిరిజన విద్యార్థులంటే ఎందుకింత కోపం,వారిపై సవితి తల్లి ప్రేమ ఎందుకు చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులకు మంచి పౌష్టికాహారం,మటన్ అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు రన్నింగ్ ట్రాక్ కావాలని అడగగా,తప్పకుండా సాయం చేస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు,మండల కన్వీనర్ గోమాసె లహెంచు,నక్క మనోహర్,శ్రీనివాస్,షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ జర్నలిస్ట్ చనిపోవడానికి కారణం కేటీఆర్..

**మైనంపల్లి సంచలన వ్యాఖ్యలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను మాజీమంత్రి కేటీఆర్ బద్నాం చేశారని కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హన్మంతరావు విమర్శించారు. పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని దెప్పిపొడిచారు. కేసీఆర్ హయాంలో కేటీఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హన్మంతరావు ప్రశ్నల వర్షం కురిపించారు. ఏం చేయడానికి భారత రాష్ట్ర సమితి పెట్టారు..? అని నిలదీశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కేటీఆర్ మైండ్ పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కేటీఆర్, హరీశ్రావు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు మైనంపల్లి హన్మంతరావు.బావ, బామ్మర్దుల బట్టలు విప్పుతానని వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ రెడ్బుక్ పెట్టుకొని ఏం చేస్తారు..? అని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం, జులై19) గాంధీభవన్లో మైనంపల్లి హన్మంతరావు మీడియాతో మాట్లాడారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటీఆర్ బద్నాం చేశారని విమర్శించారు. పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని దెప్పిపొడిచారు. కేటీఆర్ తన కంటే జూనియర్, బచ్చాగాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్ను సిరిసిల్లాలో చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. సెటిలర్లను కాపుడుకుంటానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు మైనంపల్లి హన్మంతరావు.గ్రేటర్లో బీఆర్ఎస్కి 24 సీట్లు ఇచ్చిన సెటిలర్లపై కేటీఆర్కి అంత కోపం ఎందుకని నిలదీశారు. లోకల్, నాన్ లోకల్ అనే ఫీలింగ్ ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. కేటీఆర్ తన జీవితంలో ముఖ్యమంత్రి కాలేరని విమర్శించారు. కేటీఆర్ బాసన్లు తోముకోవాలని ఎద్దేవా చేశారు. మా జోలికి వస్తే మీ బావపై ఎటాక్ చేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలో కేటీఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆరోపించారు. కేటీఆర్ ది నరం లేని నాలుక అని ఆక్షేపించారు మైనంపల్లి హన్మంతరావు. జర్నలిస్ట్ స్వేచ్ఛ చనిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన ప్రవర్తనలో మార్పు లేదు.. ఇప్పటికీ అలాగే మాట్లాడుతున్నాడు.

కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తాను. ఏపీలో వైసీపీ నేతలు బయపడి విదేశాలకు, వేరే రాష్ట్రాలకు పారిపోయారు. మూసీ చుట్టూ ఉన్న అక్రమ ఇళ్లు కూలగొడుతాం.. అడ్డు రావద్దని కేటీఆర్ చెప్పాడు. పైసలు తీసుకొని పదవులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారు. కేటీఆర్ జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయి. హరీశ్రావు, కేటీఆర్లను అరెస్ట్ చేయకుండా సీఎం రేవంతడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావట్లేదు. కేటీఆర్కి ఆయన భాషలో చెబితేనే అర్థం అవుతుంది. కాంగ్రెస్ హై కమాండ్ పిలుపునిస్తే లక్షలాది మంది శ్రేణులు రోడ్లపైకి వస్తారు అని మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు.



# కేటీఆర్కు జైలు తప్పదు..

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల స్ట్రాంగ్ వార్నింగ్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మాజీ మంత్రి కేటీఆర్కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు.

తమ ప్రభుత్వం చేసే అభివృఎద్ధి కేటీఆర్కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతానని ఎద్దేవా చేశారు నాయిని రాజేందర్ రెడ్డి (శనివారం) హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని ఆరోపించారు నాయిని రాజేందర్ రెడ్డి. తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంతడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంతడ్డికి సీఎం పదవి రాకముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్: ఎమ్మెల్యే నాగరాజు


మాజీమంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు.

శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. ఇవాళ(శనివారం) హన్మకొండలో మీడియాతో నాగరాజు మాట్లాడారు. సీఎం రేవంతడ్డి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపించారు.

మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రజల్లోకి రాకుండా ఫాంహౌస్లో ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు.

# హీటెక్కిన ఓల్డ్ సిటీ... మాధవీ లత వర్సెస్ రాజాసింగ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీజేపీ నుంచి గోషామహల్ ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలిచారు రాజాసింగ్. 2018 ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే ఆయనే. మొన్నటి ఎన్నికల్లో సైతం గ్రేటర్ పరిధిలో రాజాసింగ్ ఒక్కరే ఎమ్మెల్యేగా గెలిచారు. అలాంటి కరుడు గట్టిన హిందుత్వవాదిని బీజేపీ అధిష్టానం దూరం పెట్టింది. రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన బీజేపీ పెద్దలు ఆయన ఎపిసోడ్ పై మాట్లాడవద్దని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేసింది. అయినా తాజాగా రాజాసింగ్ పై అదే పార్టీ నేత మాధవీలతతీవ్ర విమర్శలు చేశారు. అదే ఇప్పుడు రాష్ట్ర నేతల ఆగ్రహానికి కారణమవుతోంది. అసలు మాధవీలత లెక్కలేంటి? ఇటీవల బీజేపీకి గుడ్ బై చెప్పిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై అదే పార్టీ బీజేపీకి చెందిన నేత మాధవీలత తీవ్ర విమర్శలు చేశారు. రాజాసింగ్ కి బీజేపీ మద్దతు లేకుండా ఎమ్మెల్యే ఛాన్స్ వచ్చిందా? అని ఆమె ఘాటుగా ప్రశ్నించారు. కార్పొరేటర్ స్థాయిలో ఉన్న రాజాను ఎమ్మెల్యేగా చేసింది బీజేపీనే అని స్పష్టం చేశారు. రాజాసింగ్ బీజేపీ గురించి విమర్శలు చేయడం సరికాదని మాధవీలత పేర్కొన్నారు. పార్టీలో ఎదిగిన నాయకుడిగా ఆయనకు నైతిక బాధ్యత ఉందన్నారు. ఇతర మతాల వారిపై వ్యాఖ్యలు చేయడమే హిందుత్వమా? అని రాజాసింగ్ పై ఆమె మండిపడ్డారు.తాను హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నప్పుడు రాజాసింగ్ తనకు సహకరించలేదని మాధవీలత ఆరోపించారు. తన గురించి మగాళ్లే దొరకలేదా? అంటూ హేళనగా మాట్లాడారన్నారు. ఇది రాజకీయ నైతికతకు విరుద్ధమని, మహిళలను చిన్నచూపు చూపు చూడంట సరైందికాదని ఫైర్ అయ్యారు. గోషామహల్ నియోజకవర్గంలో తాను ఎంపీగా పోటీ చేసినపుడు రాజాసింగ్ కంటే తానే ఎక్కువ ఓట్లు సాధించినట్లు మాధవీలత చెప్పుకొచ్చారు. దాని



ఆధారంగా తన ప్రజాదరణను నిరూపించుకున్నానని, పార్టీకి తాను బలమైన నేతనని, వెనకబడిన నాయకురాలు కాదని చెప్పుకొచ్చారు.గోషామహల్ నియోజకవర్గానికి తానే బెటర్ అభ్యర్థినని హైకమాండ్ భావిస్తోందని మాధవీలత ధీమా వ్యక్తం చేశారు. రాజాసింగ్ తన ఎమ్మెల్యే పదవిని వదులుకుంటే గోషామహల్ కు ఉపఎన్నిక అనివార్యమవుతోంది. అలాగే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**
GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, (KZ), GHMC, సెంట్రల్ జోన్, ఖైరతాబాద్, హైదరాబాద్_
ఇ' ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.26/SE(KZ)/GHMC/TA1/2025-26, తేదీ: 19-07-2025
**మొత్తం పనుల సంఖ్య:** పేయింటింగ్ పని - 1. **మొత్తం వ్యయం (రూ. లక్షలలో) : 160.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 22-07-2025 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం:** 29-07-2025 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** SE(KZ), GHMC ఫోన్ నెం.8790522144. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా https://www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. కమీషనర్
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, (KZ) GHMC
DIPR.RO.No.5299-PP/CL/Advt/1/2025-26 , Dt: 19-07-2025

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
Tender Notice No.12/2025-26/SE(W-3)/EE-VA/DB, Dt:16.07.2025(Items-1-2)
Number of Works : 2 No (Two), Value of Works (ECV) : Rs.2,23,99,164/-
Downloading Starting Date : 17.07.2025 @ 02.00 P.M.,
Downloading End Date : 31.07.2025 @ 02.00 P.M.,
Last Date of Submission of bid : 31.07.2025 @ 02.30 P.M.,
Date of Opening Tenders : 01.08.2025 @ 02.00 P.M.,
Further details at http://www.apeprocurement.gov.in O/o the Executive Engineer - VA, GVMC
For Commissioner. GVMC

# పాకిస్తాన్ తో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన వేళ!

పాక్స్తాన్ లో త్వరలో మునీర్ అధ్యక్షుడు అవ్వనున్నాడని వార్తలు ప్రపంచ రాజకీయ వేదికపై చర్చనీయాంశంగా మారుతున్నాయి. మునీర్ భారతదేశ పట్ల తీవ్ర వ్యతిరేక భావాలు కలిగి ఉన్న వ్యక్తిగా ప్రసిద్ధి చెందాడు. ఆయన రాజకీయ చరిత్ర, ప్రకటనలు, పూర్వ నడతలు చూస్తే, పాక్స్తాన్ లో ఆయన అధ్యక్షుడిగా మారడం భారత భద్రతా వర్గాలకు ఒక పెద్ద ముప్పు అని భావిస్తున్నారు. మునీర్ అధ్యక్షుడైతే పాక్స్తాన్ లో ఉగ్రవాద ఉద్ధరణ మరింత పెరిగే అవకాశం ఉందనే భయాలు ఉన్నప్పటికీ, ఇది సరిహద్దు భద్రతకు, భారతీయులకు గాంభీర్యమైన ముప్పును సృష్టించగలదు. పాక్స్తాన్లోని వివిధ ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడంలో ఆయన పాత్ర గమనార్హం కావడంతో, భారత దేశం ఈ పరిణామాలకు ఎదురు నడవడం తప్పదు. సరిహద్దు ప్రాంతాల్లో ఉగ్రచర్చలు, గోడల దాటి దాడులు, వాయుసేనాపై లక్ష్యంగా మిస్సైళ్ల దాడులు వంటి చర్యలు తీవ్రతరమవ్వచ్చని అనుమానాలు ఉన్నాయి. అంతేకాదు, మునీర్ నాయకత్వం వల్ల పాక్స్తాన్ అంతర్జాతీయ వేదికలపై భారత వ్యూహాలను నిరసిస్తూ ఒత్తిడి పెరుగుతుంది. ప్రత్యేకించి ఎస్ సి ఓ , ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సమాఖ్యల్లో పాక్స్తాన్ తన వ్యతిరేక వ్యూహాలను మరింత బలపరచే అవకాశం ఉంది. దీని కారణంగా, భారతదేశానికి అనుకూలమైన అంతర్జాతీయ మద్దతు పొందడం కష్టం కావచ్చు. తద్వారా భారత వ్యూహాలు అంతర్జాతీయంగా బలహీనపడే ప్రమాదం కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో, భారతదేశం రక్షణ వ్యూహాలు మరింత పటిష్టం చేసుకోవడం తప్పనిసరి. అంతర్జాతీయ మైత్రి, గూఢచర్యా సమాచారాలు సేకరణ, సరిహద్దు భద్రత పెంపు, సైనిక శక్తి మరింత బలోపేతం చేయడం, అంతర్జాతీయ వేదికల ద్వారా తగిన చర్యలు తీసుకోవడం అత్యవసరం. భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అడ్డుకోవడంలో మరింత సమన్వయాన్ని పెంచుకొని, ఆపదలో ఉన్న సరిహద్దు ప్రాంతాలను జాగ్రత్తగా పర్యవేక్షించాలి.

మునీర్ నేతృత్వంలో పాక్స్తాన్ లో జరుగుతున్న పరిణామాలు భారతదేశ భద్రతకు, ఆర్థిక అభివృద్ధికి, అంతర్జాతీయ సంబంధాలకు గట్టి సవాళ్లు కావడం ఖాయం. ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం, భద్రతా సంస్థలు క్షణక్షణం అప్రమత్తంగా ఉండి, వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లడం తప్పనిసరి. తద్వారా మాత్రమే ఈ ముప్పును సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని భావించవచ్చు. మునీర్ అధ్యక్షుడుగా పాక్స్తాన్ ప్రభుత్వాన్ని నడిపిస్తే , దేశీయ రాజకీయాల్లో కూడా గట్టి మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. అతను తన రాజకీయ ప్రవర్తనతో పాక్స్తాన్లో ఉన్న ఉగ్ర వర్గాల మద్దతును మరింత సుదృఢం చేసుకునే అవకాశం ఉన్నది. ఇది అంతర్గత అస్థిరతలను పెంచడం తో పాటు, భారత్ పట్ల ఆగ్రహాన్ని కూడా మరింత తీవ్రమవ్వజేసే అవకాశం కల్పిస్తుంది. పాక్స్తాన్లో ప్రజాస్వామ్యం చిటికిన స్థాయిలో ఉండగా, మునీర్ అధికారంలోకి రాగానే ప్రభుత్వ నిర్ణయాలు ఉగ్రవాద వ్యూహాలకు అనుకూలంగా ఉంటాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఇలాంటి పరిణామాలు భారత భద్రతా వ్యవస్థపై కొత్త మిగులు సవాళ్లు వేస్తాయి. సరిహద్దు ప్రాంతాల్లోని సైనిక దళాలు మరింత అప్రమత్తంగా ఉండాలి. జాతీయ భద్రతా ఏజెన్సీలు సరిహద్దు దాటి వచ్చే ఉగ్రవాద కృషులను ఎప్పటికప్పుడు ముందుగానే గుర్తించి, సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం పెరుగుతుంది. అలాగే, ఇంటెలిజెన్స్ నెట్వర్క్లు మరింత సమర్థవంతంగా పని చేయడం ద్వారా పాక్స్తాన్లోని ఉగ్రవాద దళాల చుట్టూ నెట్వర్కు దెబ్బతీసే ప్రయత్నాలు జోరుగా సాగాలి. అంతర్జాతీయ స్థాయిలో కూడా, భారతదేశం మునీర్ నాయకత్వంలోని పాక్స్తాన్ వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అంతర్జాతీయ స్నేహాలను మరింత బలోపేతం చేసుకోవాలి. ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్, రష్యా, చైనా వంటి అంతర్జాతీయ శక్తులతో లౌక్య దృష్టితో వ్యవహరించి, భారత్ పక్కన ఉన్న గట్టి సహాయదాతలను పెంచుకోవాలి . ఎస్ సి ఓ, బ్రిక్స్ వంటి బహుళపక్ష వేదికలలో భారత ప్రతినిధులు మరింత ప్రభావవంతమైన పాత్ర పోషించి, పాక్స్తాన్ ముద్రను తగ్గించే విధానాలను చేపట్టాలి.

పాక్స్తాన్ రాజకీయాల్లో మునీర్ నాయకత్వం కారణంగా వచ్చే ఈ భవిష్య పరిణామాలను భారతదేశం శాంతియుత మార్గాల్లో పరిష్కరించుకోవడం చాలా కష్టమవుతుంది. ఇది సాంకేతిక, వ్యూహాత్మక పరంగా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉత్పన్నం చేస్తుంది. అంతేకాక, దేశీయంగా ప్రజలకు భద్రతకు సంబంధించి బలమైన నమ్మకం కలిగించే విధంగా చర్యలు చేపట్టటం అత్యంత అవసరం.

మొత్తానికి, మునీర్ పాక్స్తాన్ అధ్యక్షుడిగా అధికారంలోకి వస్తే , భారత్ ఎదుర్కొనే సవాళ్లు విస్తరించనున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని, భారతదేశం కష్టాలను ఎదుర్కొనేందుకు సమగ్ర వ్యూహాలు సిద్ధం చేసుకోవాలి. భద్రత, ఆర్థిక, విదేశాంగ రంగాల్లో సరైన చర్యలతో భారతదేశం ఈ సవాళ్లను అధిగమించగలదు. యుద్ధ వ్యూహాల కంటే శాంతి, సహకారం ఆధారిత విధానాలను కూడా భారత ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఈ విధంగా భారతదేశం పక్కనున్న భద్రతా పరిస్థితులను సమర్థవంతంగా నడిపించగలదు.

మునీర్ పాక్స్తాన్ అధ్యక్షుడిగా అయ్యే అవకాశాలు భారతదేశానికి గణనీయమైన భద్రతా, రాజకీయ, ఆర్థిక సవాళ్లను తీసుకొస్తున్నాయని స్పష్టమే. అతని భారత పట్ల ఉన్న ద్వేష భావాలు, ఉగ్రవాద వర్గాలకై మద్దతు భారత-పాక్ సంబంధాలను మరింత ఉద్రిక్తంగా మార్చే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో, భారతదేశం తన రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవడం, అంతర్జాతీయ మైదానాల్లో మద్దతు గెలుచుకోవడం అత్యంత అవసరం.

భారత ప్రభుత్వం సమగ్ర వ్యూహాలతో ముందుకు వచ్చి, సరిహద్దుల్లో శాంతి మరియు భద్రతకు దృష్టిపెట్టాలి. అంతేకాక, శాంతి, సంభాషణ మార్గాలను కూడా పరిశీలిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయడం కూడా కీలకం. ప్రపంచ వేదికలపై బలమైన మద్దతు పొందడం ద్వారా మాత్రమే భారత్ ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని నమ్మవచ్చు. మొత్తానికి, మునీర్ నాయకత్వంలో పాక్స్తాన్ వచ్చే కష్టాలను ఎదుర్కోవడంలో భారత్ ధైర్యంగా, సమర్థంగా వ్యవహరించాలి. భవిష్యత్తులో దేశం స్థిరత్వం, శాంతి కోసం వివేకవంతమైన నిర్ణయాలు తీసుకోవడం అత్యవసరం. ఇదే సమయంలో దేశీయ ఐక్యతను పెంపొందించి, ప్రతి కోణంలో దృఢ సంకల్పంతో ముందుకు సాగితే భారత్ పాక్ ని ఎదుర్కోవడం ఖాయం.

# చైనాకి భారత్ చెక్ పెట్టగలదా?

- చైనా చర్యలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- ధునిక టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు, చిప్ తయారీ ఎడుమతులపై నిషేధం
- సైనిక పరికరాలు, శాటిలైట్ వ్యవస్థల పైనా నియంత్రణలు
- ప్రపంచ రేర్ ఎర్త్ మినరల్స్ ఉత్పత్తులలో సైతం ఆందోళనకర పరిణామం
- చైనా చర్యలు భారత్పై ఎంతవరకు ప్రభావం చూపుతుందన్నది ప్రశ్న



తేజస్వి
హైదరాబాద్

చైనా ఇటీవల తీసుకున్న ఎగుమతుల నియంత్రణ చర్యలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా రేర్ ఎర్త్ మినరల్స్, గ్రాఫైట్, గాలియం, జర్మేనియం వంటి కీలక మూల పదార్థాలను ఇతర దేశాలకు సరఫరా చేయడాన్ని తగ్గిస్తూ కఠిన ఆంక్షలు విధించడం ప్రారంభించింది. ఇవి ఆధునిక టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు, చిప్ తయారీ, సైనిక పరికరాలు, శాటిలైట్ వ్యవస్థలు వంటి రంగాలలో అత్యంత అవసరమైనవి కావడంతో ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నాయి. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఇప్పటికే ఈ ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయి. భారత్లో 'మేక్ ఇన్ ఇండియా', 'ఇలెక్ట్రిక్ మొబిలిటీ' వంటి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో ఈ సరఫరా ఆంక్షలు పెద్ద అవరోధంగా మారుతున్నాయి.

చైనా ప్రపంచ రేర్ ఎర్త్ మినరల్స్ ఉత్పత్తిలో దాదాపు 60-70% భాగాన్ని నియంత్రిస్తోంది. ఆ దేశం ఇప్పుడు ఈ ఖనిజాలను, ముఖ్యంగా సాంకేతికంగా ముందున్న దేశాలకు సరఫరా చేయడాన్ని తగ్గిస్తూ, అనుమతుల ఆధారంగా పంపిణీ చేయడం మొదలుపెట్టింది. ఇది యూరప్, అమెరికా, జపాన్ వంటి దేశాలతోపాటు భారత్పై కూడా తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు తయారీ, చిప్ డిజైన్, ఉపగ్రహాలు, మిసైల్ వ్యవస్థలు వంటి కీలక రంగాల్లో ఈ అంశాల అవసరం అత్యవసరంగా ఉంది.

ఇలాంటి సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2025 ఆగస్ట్ 31న జరగబోతున్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సి ఓ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశం కిర్గిజ్స్తాన్ రాజధాని బిష్కెక్లో జరగనుండగా, ఇందులో భాగస్వామి దేశాలు – చైనా, రష్యా, ఇండియా, పాకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, తజికిస్తాన్, కిరిజ్స్తాన్ వంటి దేశాల నాయకులు పాల్గొనబోతున్నారు. ఈ సమావేశం మద్దతుగా నిలుస్తుందని భావిస్తున్నారు, ముఖ్యంగా చైనా నియంత్రణలపై ప్రత్యామ్నాయ మార్గాలు చర్చించేందుకు, మరియు పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు ఇది గొప్ప వేదికగా మారనుంది.

ఇలాంటి సమయంలో ప్రపంచంలో పలు కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. చైనా తన ఖనిజ సంపదపై ప్రపంచాన్ని ఆధారపడేలా చేసుకోవడం ద్వారా, తన వ్యూహాత్మక శక్తిని మరింత పటిష్టం చేసుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా సాంకేతిక రంగంలో ఆధిపత్యం సాధించాలనే లక్ష్యంతో, ఇతర దేశాలను ఖనిజాల విషయంలో ఒత్తిడికి గురిచేస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారతదేశం ఒకవైపు స్వదేశంలో ఖనిజాల అన్వేషణ, శుద్ధి పథకాలను వేగవంతం చేయాలి. మరోవైపు ఎస్ సి ఓ వంటి అంతర్జాతీయ వేదికల్లో ఇతర సభ్య దేశాలతో కలసి వ్యూహాత్మక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలి.

భారతదేశానికి ఎస్ సి ఓ వేదిక ద్వారా పలు అవకాశాలు ఉన్నాయి. రష్యా, మధ్య ఆసియా దేశాల వద్ద విస్తృతంగా లభించే లిథియం, నికెల్, కోబాల్ట్ వంటి ఖనిజాలపై ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకోవచ్చు. వీటి ద్వారానే భారతదేశం తన ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమకు అవసరమైన మూలసాధనాలను భద్రపరచవచ్చు. అదే సమయంలో ఎస్ సి ఓ సభ్య దేశాలతో కలిసి ఒక ప్రాంతీయ రేర్ ఎర్త్ మినరల్స్ బ్యాంక్ వంటి వ్యవస్థ ఏర్పాటు చేస్తే, ఇది చైనా ఆధిపత్యాన్ని తగ్గించడంలో కీలకంగా మారుతుంది. ఇతర సభ్య దేశాలు కూడా చైనా చర్యల పట్ల శంకించటం ప్రారంభించాయి. సాంకేతిక పరికరాల ఉత్పత్తిలో కీలకంగా మారిన గ్రాఫైట్, గాలియం వంటి పదార్థాలపై నియంత్రణలు విధించడం అనేది చైనాకు వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఐక్యపరిచే అంశంగా మారింది. %బాజూ% వేదికలో ఈ అంశంపై విస్తృత చర్చ జరగడం ద్వారా, ఒక గణనీయమైన వ్యూహాత్మక మార్పు ప్రారంభమయ్యే అవకాశముంది. మోదీ కూడా ఈ వేదికను ప్రపంచానికి భారత్ యొక్క వాణిజ్య దృఢతను చాటేందుకు ఉపయోగించనున్నారు. అంతేకాకుండా, ఎస్ సి ఓ శిఖరాగ్ర సమావేశం ద్వారా భారత్ తన శాంతి, సహకారం, పరస్పర అభివృద్ధిపై ఉన్న దృక్కోణాన్ని మరోసారి ప్రదర్శించే అవకాశం ఉంది. చైనాతో వ్యాపార సంబంధాలు ఉన్నప్పటికీ, వ్యూహాత్మక విషయంలో భారత్ స్వతంత్రంగా వ్యవహరించాలనే నిర్ణయం తీసుకోవడంలో ఎస్సిఓ వేదిక ప్రాధాన్యతను సంతరించు కుంటుంది. ఎస్సిఓ సభ్య దేశాల మద్దతుతో, భారత్ తన సమర్థతను పెంచుకోగలదు. భారత్ ఇప్పటికే ఖనిజాల కోసం ఆస్ట్రేలియా, ఆఫ్రికన్ దేశాలతో ఒప్పందాలు చేస్తోంది. ఈ ఒప్పందాలను మరింత బలోపేతం చేయడం ద్వారా, భారతదేశం భవిష్యత్తులో ఎలాంటి సరఫరా సమస్యలు ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు. అదే సమయంలో ఎస్ సి ఓ వేదికలో చర్చలు జరిపి, సమిష్టిగా ఒక సుదీర్ఘ వ్యూహాన్ని రూపొందిస్తే, చైనా మాదిరిగా ఏ ఒక్క దేశం కూడా ప్రపంచ మార్కెట్లపై ఆధిపత్యం చెలాయించలేని స్థితి ఏర్పడుతుంది. ఈ పరిణామాలు చూస్తే, భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల భవిష్యత్తు భద్రత కోసం మౌలిక వనరుల స్వావలంబన అత్యంత కీలకం. ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ తయారీ, రిన్యూవబుల్ ఎనర్జీ రంగాలు వంటివన్నీ కూడా రేర్ ఎర్త్ మినరల్స్ పై ఆధారపడి ఉంటాయి. వాటిని పునర్వ్యవస్థీకరించడమే కాకుండా, వాటిపై పూర్తి నియంత్రణ సాధించడం కూడా అవసరం. మోదీ ఎస్ సి ఓ వేదికను ఉపయోగించి, ఈ అంశాలపై స్పష్టమైన దృక్కోణంతో ముందుకు వెళ్లాలి.

మొత్తానికి, చైనా తీసుకున్న చర్యలు తాత్కాలికంగా ప్రపంచాన్ని కుదిపేసినా, దీని ద్వారా దేశాలు తమ భద్రతపై మరింత శ్రద్ధ పెట్టడం ప్రారంభించాయి. ప్రపంచ దేశాలు ఇప్పుడు చైనాపై ఆధారపడకుండా ఉండేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన పరిస్థితి ఎదురైంది. అమెరికా, యూరోప్ ఇప్పటికే తమతమ భూభాగాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు పై దృష్టిసారిస్తున్నాయి. భారత్ సైతం ఆస్ట్రేలియా, వియత్నాం, ఆఫ్రికా దేశాలతో కలిసి ఈ ఖనిజాల కోసం ఒప్పందాలు చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఎస్సిఓ శిఖరాగ్ర సమావేశంలో ఈ అంశాలను ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. మోదీ ఈ వేదికను ఉపయోగించి చైనా చర్యలపై తన నిరసనను వ్యక్తపరచడమే కాక, ఇతర దేశాలతో కొత్త వ్యూహాత్మక ఒప్పందాలను చేయాలని భావిస్తున్నారు. భారతదేశం ఇప్పటికిప్పుడు గ్రాఫైట్ మరియు ఇతర కీలక ఖనిజాల కోసం 80% పైగా చైనాపైనే ఆధారపడుతోంది. ఈ పరిస్థితి మారా లంటే స్వదేశంలో ఉత్పత్తిని ప్రోత్సహించడం, విదేశాల్లోని సహజ వనరు లను భారత్కు సమీపంగా తీసుకురావడం అత్యవసరం. ఎస్ సి ఓ సమావేశం ద్వారా భారత్ ఈ దిశగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. భారత్%-%రష్యా భాగస్వామ్యం, మధ్య ఆసియా దేశాల సహకారం వంటి అంశాలు కూడా ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించబోతున్నాయి. ఈ పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకుని, రాబోయే రోజుల్లో భారత్ తగిన విధానపరమైన చర్యలు తీసుకోకపోతే తయారీ రంగం, ఎలక్ట్రిక్ వాహన రంగం, డిఫెన్స్ రంగాలు కుదేలయ్యే ప్రమాదం ఉంది. అదే సమయంలో భారత్ ఆధునిక టెక్నాలజీలో స్వయం సమృద్ధి చెందాలంటే విదేశీ ఆధారపడే అవసరం తగ్గించుకోవాలి. ఇది సాధించేందుకు ఎస్ సి ఓ సమావేశం నుండి మోదీ ఏ రకమైన వ్యూహాత్మ క ఒప్పందాలు తీసుకురావడం జరుగుతుందో అనే ఆసక్తి ఏర్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో చూస్తే, ఎస్ సి ఓ శిఖరాగ్ర సమావేశం భారతదేశానికి ఒక అభివృద్ధి దిశగా వెళ్లే గొప్ప వేదికగా మారింది. చైనా వంటి దేశాలు వ్యూహాత్మకంగా ఖనిజాలపై ఆంక్షలు విధిస్తూ ప్రపంచ దేశాలపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో, భారత్ తన స్వయం సమర్థతను పెంచుకునే అవసరం అత్యవసరంగా మారింది. రేర్ ఎర్త్ మినరల్స్ , లిథియం, కోబాల్ట్ వంటి మూలవనరులు భవిష్యత్తు ఆర్థిక రంగానికి ప్రాణాధారంగా మారనున్నాయి. వీటి సరఫరా విషయంలో ఇతర దేశాలపై ఆధారపడకుండా ఉండేందుకు భారత్ దేశీయంగా తగిన పరిశోధన, మైనింగ్, ప్రాసెసింగ్ అవకాశాలను అభివృద్ధి చేయాలి. ఎస్ సి ఓ వేదికపై మోదీ నాయకత్వంలో భారత్ నూతన వ్యూహాలను ప్రతిపాదించి, ఇతర దేశాల మద్దతుతో ఖనిజ సంపద విషయంలో ఒక సమిష్టి వ్యూహాన్ని రూపొందిస్తే, అది చైనా ఆధిపత్యాన్ని సవాలు చేయడంలో సహాయపడుతుంది. అంతేకాక, భారత్ యొక్క నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటే గొప్ప అవకాశంగా కూడా ఇది నిలుస్తుంది. స్వయం సమర్థత కలిగిన, వ్యూహాత్మకంగా చురుగ్గా వ్యవహరించే భారత్ మాత్రమే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తమ స్థానాన్ని బలపరచగలదు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తు కోసం భద్రత, ఆత్మనిర్భరత, అంతర్జాతీయ సహకారం అనే మూడు మూల సూత్రాలను కచ్చితంగా అనుసరించాలి. ఎస్ సి ఓ వంటి వేదికలలో చురుకైన పాత్ర పోషిస్తూ, దేశ వ్యూహాలకు అంతర్జాతీయ మద్దతు సంపాదించాలి. అప్పుడు మాత్రమే భారత్ నిజమైన అంతర్జాతీయ శక్తిగా ఎదగగలదు.

# ఒడిదుడుకుల నడుమ ఏపీలో చంద్రబాబు పాలన


డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.
9849328496

- అమరావతి నిర్మాణం లో నిధుల కొరత తీరేదెన్నటికి?
- పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యంతో నిర్మాణ వ్యయం పెరుగుదల
- రైతులకు మద్దతు: హామీలు నీరుగారుగారుతున్న వైనం.
- ఆర్థిక విధానాలు -అప్పుల భారంతో సతమతమవుతున్న రాష్ట్రం
- వ్యవస్థల దుర్వినియోగం - ప్రతిపక్షం పై నిందలతో కాలక్షేపం
- ప్రైవేటీకరణ భీతి కి లోనవుతున్న విశాఖ ఉక్కు పరిశ్రమ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, దాని సుసంపన్నమైన సంస్కృతి, సమృద్ధమైన వ్యవసాయం, అలాగే గొప్ప ఆర్థిక సామర్థ్యంతో ఎల్లప్పుడూ దేశ దృష్టిని ఆకర్షించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత, కొత్త రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం వంటి భారీ జలప్రాజెక్టులు, విశాఖ ఉక్కు పరిశ్రమ వంటి కీలక ఆస్తుల సంరక్షణ రాష్ట్ర ఆర్థిక, సామాజిక అభి వృద్ధికి పునాదులుగా నిలిచాయి. అయితే, చంద్రబాబు నాయుడు నాయ కత్వంలోని కూటమి ప్రభుత్వం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైనట్లు, పలు రంగాల్లో అవకతవకలు, అన్యాయాలు జరిగినట్లు ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యాసం, రాష్ట్ర ప్రభుత్వ పనితీరును విశ్లేషణాత్మకంగా, గణాంకాలతో సహా పరిశీలిస్తూ, కీలక అంశాలపై విమర్శనాత్మక దృక్పథాన్ని అందిస్తుంది.

విశాఖ ఉక్కు పరిశ్రమ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ - ఆర్ఐఎన్ఎల్ ) ఆంధ్రప్రదేశ్లో ఆర్థిక,సామాజిక ఔన్నత్యానికి చిహ్నంగా నిలుస్తుం ది. 1966లో ఈ పరిశ్రమ స్థాపన కోసం జరిగిన ఉద్యమంలో 32 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 20,000 ఎకరాల భూమి సేకరిం చబడింది. ఈ పరిశ్రమ 12,600 మంది శాశ్వత ఉద్యోగులతో పాటు 14, 0 00 మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి కల్పిస్తోంది. అలాగే 1,00, 000 మందికి పరోక్షంగా జీవనోపాధిని అందిస్తోంది. అయితే, 2021లో కేంద్ర ప్రభుత్వం 100 శాతం వ్యూహాత్మక డిస్-ఇన్వెస్ట్మెంట్ను ప్రకటించడం, ఈ పరిశ్రమను ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయం, రాష్ట్ర ప్రజలను విపరీతంగా కలవరపరిచింది. కూటమి ప్రభుత్వం, ఈ ప్రైవేటీ కరణను అడ్డుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ, 2025 జనవరిలో కేంద్రం రూ. 11,440 కోట్ల రివైవల్ ప్యాకేజీని ప్రకటించినప్పటికీ, ఈ పరిశ్రమకు సొంత గనులు కేటాయించడంలో సంపూర్ణంగా విఫలమైంది. ఇది పరిశ్ర మ ఉత్పత్తి ఖర్చులను విపరీతంగా పెంచి, నష్టాలను మరింత తీవ్రతరం చేస్తోంది. ప్రజలు ఈ వైఫల్యాన్ని ప్రభుత్వ నిర్లక్ష్యంగా భావిస్తున్నారు.

అమరావతిని రాష్ట్ర రాజధానిగా అభివృద్ధి చేయాలనే కల చంద్రబాబు నాయుడు ప్రభుత్వం యొక్క ప్రధాన హామీలలో ఒకటి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం రూ. 15,000 కోట్ల నిధులను కేటాయించినప్పటికీ, అమరావతి నిర్మాణానికి సుమారు రూ. 1 లక్ష కోట్లు అవసరమని అంచనా వేశారు. ఈ నిధులలో ఎక్కువ భాగం అప్పుల రూపంలోనే సమకూరుతున్నాయి, ఇది రాష్ట్ర ఆర్థిక భారాన్ని మరింత పెంచుతోంది. వరల్డ్ బ్యాంక్ నుండి రూ. 15,000 కోట్ల రుణ ఒప్పందం జరిగినప్పటికీ, ఈ నిధులు మొదటి దశ పనులకు మాత్రమే సరిపోతాయి. మొత్తం ప్రాజెక్ట్ పూర్తి చేయటానికి స్పష్టమైన రోడ్మ్యాప్ ఇంతవరకు తయారు చేయలేకపోవడం విమర్శలకు దారితీస్తోంది.



ఇప్పటి వరకు రైతుల నుండి సేకరించిన భూములే సద్వినియోగం కాలేదు. ఎక్కడ పనులు అక్కడనే మూలన పడి ఉన్నాయి. అదనంగా, గ్రామీణ రైతుల భూములను సేకరించే ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. ఈ విషయం లో అనేక వివాదాలు తలెత్తాయి. స్థానిక ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

పోలవరం బహుళార్థసాధక జలప్రాజెక్ట్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, జలసంరక్షణ , అలాగే విద్యుత్ అవసరాలకు జీవనాడిగా పరిగణించబడుతుంది. ఈ ప్రాజెక్టు 2014లో జాతీయ హోదా లభించినప్పటికీ, దాని పురోగతి అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం కేవలం రూ. 5,936 కోట్లు అలాగే అదనంగా మరో రూ. 12,157 కోట్ల గ్రాంట్ను కేటాయించింది. అయినప్పటికీ, మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ. 55,549 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ అరకొర నిధులలో కూడా ఎక్కువ భాగం రాష్ట్ర ప్రభుత్వం ముందుగా తన సొంత నిధుల నుండి ఖర్చు పెట్టాలి. ఆ తర్వాతే కేంద్ర ప్రభుత్వం నిధానంగా రీయింబర్స్ చేసే విధానం ఒప్పందం అమల్లో ఉంది. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై పెను భారంగా ఒత్తిడిని పెంచుతోంది. అదనంగా, దయాఫ్రమ్ గోడ నిర్మాణం వంటి కీలకమైన పనులు ఇటీవలే ప్రారంభమయ్యాయి. అంటే ఈ నత్తనడకన సాగే పనులను చూస్తే 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యం నెరవేర్చడం అసాధ్యంగా కనిపిస్తోంది. ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించబోమని స్పష్టమైన హామీని కూడా ఇవ్వలేకపోవడం రైతుల్లో, స్థానిక ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.

వ్యవసాయం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో ఒక మూలస్తంభం. పొగాకు, మిరప, మరియు మామిడి వంటి పంటలు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమైనవి. అయితే, కూటమి ప్రభుత్వం, ఈ రైతులకు కేంద్రం నుండి ప్రత్యేక ఆర్థిక సహాయం పొందడంలో విఫలమైందనే విమర్శలు ఉన్నాయి. 2025-26 బడ్జెట్లో జీరో బడ్జెట్ "నాచురల్ ఫార్మింగ్ " కోసం రూ. 186 కోట్లు కేటాయించబడినప్పటికీ, రైతులకు నేరుగా ఆర్థిక సహాయం లేదా ధరల స్థిరీకరణ వంటి చర్యలు స్పష్టంగా కనిపించడం లేదు. ఈ వైఫల్యం, వ్యవసాయ రంగంలో అసంతృప్తిని పెంచుతోంది, అలాగే రైతులు తమ ఉత్పత్తులకు సరైన ధర లభించక, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారు.

రాష్ట్ర సంపద సృష్టి హామీలు, కూటమి ప్రభుత్వ ప్రధాన ఎన్నికల వాగ్దానాలలో ఒకటి. అయితే, ప్రభుత్వం వేల కోట్ల రూపాయల అప్పులను తీసుకోవడం, లక్షల కోట్ల విలువైన గనులను తాకట్టు పెట్టడం వంటి చర్యలు, దీర్ఘకాల ఆర్థిక స్థిరత్వంపై ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. 2024-25లో కేంద్రం ₹50,475 కోట్లను కేటాయించినప్పటికీ, ఈ నిధులు రాష్ట్ర ఆర్థిక లోటును పూడ్చడానికి ఏమాత్రం సరిపోవడం లేదు. అదనంగా, "బనకచర్ల " వంటి వివాదాస్పద కొత్త ప్రాజెక్టులపై దృష్టి మళ్లించడంలో అర్థం లేదు. ఇది కేవలం పోలవరం వంటి కీలక ప్రాజెక్టుల నుండి ప్రజల దృష్టిని మళ్ళించే ప్రయత్నంగా కనిపిస్తోంది. పరిపాలన గాలికి వదిలేసి ప్రభుత్వ వ్యవస్థలను కేవలం రాజకీయ కక్షసాధింపు కోసం ఉపయోగించడం అర్థం లేని చర్యగా కూటమి ప్రభుత్వంపై మరో ప్రధాన విమర్శ. ప్రతిపక్ష నాయకులపై నిందలు వేస్తూ, తమ వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. ఈ విధానం, ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. అదనంగా, పరిశ్రమల స్థాపనలో పురోగతి లేకపోవడం, గ్రామీణ భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం వంటి చర్యలు, ప్రభుత్వం ప్రజల కంటే కార్పొరేట్ శక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందనే అభిప్రాయాన్ని కలిగిస్తోంది.

చివరిగా... చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో అధికారంలోకి వచ్చినప్పటికీ, అనేక కీలక రంగాలలో విఫలమైనట్లు కనిపిస్తోంది. విశాఖ ఉక్కు పరిశ్రమ సంరక్షణ, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ పురోగతి, మరియు రైతులకు మద్దతు వంటి అంశాలలో స్పష్టమైన ఫలితాలు లేకపోవడం, ప్రజలలో అసంతృప్తిని పెంచుతోంది. అప్పుల భారం, వ్యవస్థల దుర్వినియోగం, మరియు కార్పొరేట్ అనుకూల విధానాలు, రాష్ట్ర ఆర్థిక, సామాజిక సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి. రాష్ట్ర ప్రజలు, తమ హక్కుల కోసం, న్యాయమైన అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఈ విమర్శలను స్వీకరించి, హామీలను నెరవేర్చడానికి చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# ఆటపాటలకు వయోపరిమితులు ఉంటాయా !

మైదాన ఆటలు పిల్లలు, యువతకు మాత్రమే కాదని, పెద్దలు కూడా ఆడుతూ మన ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. "ఆరోగ్యకర దేహంలో చురుకైన మెదడు (సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ)" ఉంటుందని మనం తెలుసుకోవాలి. ఏ పని సజావుగా, విజయవంతంగా పూర్తి చేయాలన్నా మనకు సంపూర్ణ ఆరోగ్యం ఉండాలి. ఆరోగ్య పరిరక్షణకు అనునిత్యం కొంత సమయం కేటాయించాలి, ఆరోగ్యంగా ఉన్నపుడుదాని విలువ తెలియదు. అనారోగ్యం చుట్టుముట్టినపుడు ఆరోగ్యం విలువ అవగతం అవుతుంది. ఆరోగ్యానికి తప్పనిసరిగా అరగంట నుండి గంట సమయం కేటాయిస్తే ఆరోగ్య దేవత మన శరీరంలో కొలువు ఉంటుంది. ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వం పెరిగి మానసిక చురుకుదనం కలుగుతుంది.

**ఆటలతో బహుళ ప్రయోజనాలు:** ఆటలతో ఆనందం కలగడమే కాకుండా శారీరక, మానసిక వికాసం కలిగి శ్రేయస్సుకు దోహదపడుతుంది. నిత్య జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించాలన్నా, సమస్యలకు పరిష్కార నిర్ణయాలు తీసుకోవాలన్నా, జట్టు స్ఫూర్తి అనుభవంలోకి రావాలన్నా, సృజనాత్మక ఆలోచనలు అంకురించాలన్నా, జీవితం ఆనందమయం కావాలన్నా మైదాన ఆటలను ఆశ్రయించాలని నిపు ణులు పోర్కొంటున్నారు. మన శరీరంలో ఆటలకు సంబంధించిన జన్యువులు ఉంటాయని, ఆటలు ఆడినవారిలో ఇవి చురుకుగా ఉంటూ మెదడు చురుదనాన్ని పెంచుతాయని శాస్త్ర పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. నిత్యం ఆటలు ఆడే వ్యక్తులు స్మార్ట్గా, స్ట్రాంగ్గా, హాపీగా ఉంటారని వెల్లడైంది. ఆటలు ఆడే పిల్లలు, యువత, పెద్దల్లో సహితం చురుకైన మెదడు, ఆలోచనా శక్తి పెరగడం, మానసిక శారీరక ఒత్తిడి తగ్గడం, జట్టుగా సమన్వయంతో పని చేసే అలవాటు కావడం, ఆత్మ విశ్వాసం పెరగడం, ప్రాబ్లమ్-సాల్వింగ్ స్కిల్స్ పెరగడం, విలక్షణ ఆలోచనలకు బీజాలు పడడం, ఓపిక పెరగడం, అనుకోని మార్పులను ఆకళింపు చేసుకొని ముందుకు సాగడం, శారీరక దృఢత్వం పెరిగి అన్ని ప్రతికూల వాతావరణాలను తట్టుకునే శక్తి పెరగడం, సామాజిక మానవీయ సంబంధాలు పెరగడం, నూతన మిత్రులు పెరగడం, ఉపశమనం కలగడం, విశ్రాంతి కలగడం, రీచార్జ్ కావడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి.

పెద్దలు ఆటల్లో పాల్గొనడం వల్ల తమలోని బాల్యం నిద్ర లేస్తుంది, అమితానందాన్ని బహుకరిస్తుంది. సంతోషాల మూటలను బహుకరిస్తుంది క్రీడా మైదానం. వయస్సును మరిచి మనందరం ఆటలను మనం అలవాటు చేసుకోవాలి. మన ఆరోగ్య పరిరక్షణకు మనమే ఆటపాటల్లో పాల్గొనాలి. మైదాన ఆటలు, సైక్లింగ్, వ్యాయామాలు, యోగా లాంటి అంశాలకు తగిన సమయాన్ని కేటాయిస్తూ, రేపటి మన ఆరోగ్యానికి నేడు పెట్టుబడి పెడదాం, ఆయురారోగ్యాలు, ఆనందమయ క్షణాలను ఆస్వాదిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

గమనిక: నిన్న ఎడిట్ పేజీలో బీసీల 42% రిజర్వేషన్లో ఎంబీసీలకు రాజకీయ వాటా.. ఎంత...? వ్యాసం రచయిత మన్నారం నాగరాజు కాగా పొరపాటున వేరొక పేరు ప్రచురితమైంది. పాఠకులు గమనించగలరు

# బైజూస్ వర్సెస్ గ్లాస్ ట్రస్ట్: $2.5 బిలియన్ పరువు పోరు



బైజూస్ వ్యవస్థాపకులు బైజు రవీంద్రన్, దివ్య గోకులనాథ్ తమపై అమెరికా ట్రస్టీ గ్లాస్ ట్రస్ట్ కంపెనీ చేసిన ఆరోపణలు అసత్యమని ఖండించారు. గ్లాస్ ట్రస్ట్ వారు, బైజూస్ %వి%1.2 బిలియన్ అప్పు చెల్లించలేదని, రవీంద్రన్ సహా ఇతరులు %వి%533 మిలియన్‌ను అక్రమంగా దాచి మోసంచేసారని ఆరోపిస్తున్నారు. రవీంద్రన్‌పై అమెరికాలో నిందలు, అభ్యంతరకర వ్యాఖ్యలు వస్తుండగా, ఆయన సుప్రీం కోర్టు సహా వివిధ న్యాయస్థానాల్లో పోరాడుతున్నారు. దీనిపై ప్రతిస్పందనగా, బైజూస్ వ్యవస్థాపకులు గ్లాస్ ట్రస్ట్ మరియు ఇతరులపై ₹2.5 బిలియన్ పరువు నష్టం దావా దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అమెరికా కోర్టుల తీర్పులను తమపై తప్పుడు ప్రకటనలుగా అభివర్ణిస్తూ, ఈ ఆరోపణలన్నీ భారతదేశంలో జరుగుతున్న వాస్తవ పరిణామాల నుంచి దృష్టి మళ్లించేందుకు చేస్తున్న ప్రయత్నమని పేర్కొన్నారు.అయితే బైజూస్ తరఫు న్యాయవాది, గ్లాస్ ట్రస్ట్ ఆరోపణలను తప్పుడు, అసంపూర్ణమని, ఇప్పటికీ కోర్టుల్లో కేసులు ప్రారంభ దశలోనే ఉన్నాయని, బైజూస్ పై ఎటువంటి చట్టవిరుద్ధం నిరూపించబడలేదని వ్యతిరేకార్థం తెలిపారు. ప్రస్తుతం భారతదేశం లో కూడా కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ వ్యవహారం కొనసాగుతున్నదని, బైజూస్ తాత్కాలిక పరిష్కార నిపుణుడు ను తప్పు వేశారని, ఆయన ఈవై సంస్థ ద్వారా గ్లాస్ ట్రస్ట్ కు లింక్ ఉన్నందున తన తొలగింపును కోరుతూ వారు కేసు వేసారు.

## "బ్యాంక్ ఆఫ్ ఇండియా కిసాన్ ఉత్సవం"

జూలై నెలను "కిసాన్ మాసం"గా మరియు జూలై 19న "కిసాన్ దివస్"గా పాటిస్తూ, బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా భారీ అవగాహన కార్యక్రమాలు ప్రారంభించింది. మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బంగాళ్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో రైతులతో సమావేశాలు, రుణ లేఖల పంపిణీ, ప్రభుత్వ పథకాలపై అవగాహన, డిజిటల్ బ్యాంకింగ్, ఆత్మనిర్భర్ భారత్ వంటి పథకాలపై శిక్షణా శిబిరాలు నిర్వహించాయి. కిసాన్ క్రెడిట్ కార్డులు, డెయిరీ, పౌల్ట్రీ, ట్రాక్టర్లు, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లు వంటి వ్యవసాయ అనుబంధ రంగాలకు సహాయం అందించడం ద్వారా రైతుల శ్రేయస్సు, వ్యవసాయ అభివృద్ధికి బ్యాంక్ కట్టుబడి ఉందని తెలియజేసింది.

## యెస్ బ్యాంక్ లాభాల్లో జంప్: క్యూ1వెలుగు

యెస్ బ్యాంక్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి (క్యూ1 ఆర్థిక సంవత్సరం 26) 59.4% వృద్ధితో ₹801 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఇది ఏడవ వరుస త్రైమాసికం లాభ వృద్ధి కొనసాగుతోందని సూచిస్తుంది. ఆపరేటింగ్ లాభం ₹1,358 కోట్లు (సంవత్సరం 53.4%↑), నాన్-ఇంటరెస్ట్ ఆదాయం ₹1,752 కోట్లు (సంవత్సరం 46.1%↑), నెట్ అడ్వాన్స్‌లు ₹2.41 లక్షల కోట్లు (సంవత్సరం 5%↑), కాసా నిష్పత్తి 32.8%కి పెరిగింది. స్థిరమైన ఆస్తి నాణ్యతతో జిఎన్‌పిఎ 1.6%, ఎన్ ఎన్ పిఎ 0.3% స్థాయిలో నిలిచాయి. బ్యాంక్‌కు మూడీస్, ఐసీఆర్‌ఏ, కేర్ వంటి సంస్థల నుంచి క్రెడిట్ రేటింగ్ అప్‌గ్రేడ్‌లతోపాటు, ఎస్‌ఎంబిసి సంస్థ 20% వాటా కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుంది. బ్యాంక్ డైరెక్టరేట్‌కు కొత్తగా డి. శివకుమార్ చేరారు. ప్రభుత్వ పన్నుల చెల్లింపులకు డైరెక్ట్ టాక్స్, కస్టమ్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభించారు. బ్యాంక్, బ్యాంకింగ్ రంగంలో ఉత్తమ పనిచేసే సంస్థల జాబితాలో స్థానం దక్కించుకుంది.

## ఏడి డిజైన్ షో తొలిసారి హైదరాబాద్‌కి వస్తోంది!




భారతదేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన డిజైన్ వేడుకగా గుర్తింపు పొందిన ఏడి డిజైన్ షో 2025, నవంబర్ 21%-%23 మధ్య ముంబయిలో తిరిగి జరగనుండగా, తొలిసారిగా డిసెంబర్ 5 మరియు 6 తేదీలలో హైదరాబాద్‌లో జరగనుంది. పిడిలైట్, బాంబే సఫైర్, ఒబీటీ కార్పెట్స్, వేదికా వంటి ప్రముఖ బ్రాండ్‌లతో కలిసి, ఈ ప్రదర్శన 150ం బ్రాండ్‌లు, 30ం అంతర్జాతీయ ప్రదర్శనలు, మరియు డిజైన్, కళ, ఆవిష్కరణలపై గాఢమైన అనుభూతిని అందించనుంది. ప్రదర్శనలో బెస్పోక్ ఫర్నిచర్, హెరిటేజ్ టెక్స్‌టైల్స్, ప్రయోగాత్మక ఇన్‌స్టాలేషన్‌లు వంటి అనేక మల్టీ-సెన్సరీ ఎక్స్‌పీరియన్స్‌లు ఉండనున్నాయి. హైదరాబాద్ ఎడిషన్ నగర నిర్మాణ వారసత్వాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా రూపొందించబడింది. ప్రదర్శనలో పాల్గొననున్న కంపెనీల్లోఆద్యమ్ హ్యాండ్‌వోవెన్, గ్రోహే, జైపూర్ రగ్గులు, ఎడ్జ్ బై టైటాన్, క్లేవెంచర్స్, ఒబీటీ కార్పెట్స్ వంటి ప్రముఖ బ్రాండ్‌లు ఉన్నాయి. డిజైన్, ఆర్ట్, ఆర్కిటెక్చర్ అభిమానులు ఎదురు చూస్తున్న ఈ వేడుక భారతీయ డిజైన్ రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధించనుంది.

## 24న రానున్న ఐక్యూఓఓ జెడ్10 ఆర్




అధిక పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూఓఓ జెడ్ 10 ఆర్‌ను విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. విద్యార్థులు మరియు వర్ధమాన కంటెంట్ సృష్టికర్తల కోసం రూపొందించబడిన ఇది 'మేక్ ఇన్ ఇండియా' పట్ల ఐక్యూఓఓ నిబద్ధతను కొనసాగిస్తూ, ఐక్యూఓఓ జెడ్ 10 ఆర్ ను వివో యొక్క గ్రేటర్ నోయిడా సౌకర్యంలో తయారు చేస్తారు. అలాగే, దాని విలువైన కస్టమర్లకు ఇబ్బంది లేని అమ్మకాల తర్వాత సేవా అనుభవాన్ని అందించడానికి, ఐక్యూఓఓ కస్టమర్లు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 670ం కంపెనీ యాజమాన్యంలోని సేవా కేంద్రాలను సందర్శించవచ్చు.

## ఐసిఐసిఐ బ్యాంక్ క్యూ1 లాభాలు 15.5% పెంపు

ఐసిఐసిఐ బ్యాంక్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి (క్యూ1, ఆర్థిక సంవత్సరం26) అత్యుత్తమ ఆర్థిక ఫలితాలు నమోదు చేసింది. బ్యాంక్ నికర లాభం (పిఏటి) 15.5% వృద్ధితో ₹12,768 కోట్లకు చేరింది. కోర్ ఆపరేటింగ్ లాభం ₹17,505 కోట్లు, మరియు ట్రెజరీ మినహాయించి పన్ను ముందు లాభం ₹15,690 కోట్లు కాగా, మొత్తం నికర వడ్డీ ఆదాయం (ఎన్‌ఐఐ) ₹21,635 కోట్లు అయ్యింది. బ్యాంక్ నికర ఎన్‌పిఎ నిష్పత్తి 0.41% మాత్రమేగా నిలిచింది. మొత్తం నికర డిపాజిట్లు 12.8% వృద్ధి చెంది ₹16.08 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ లోన్ పోర్ట్‌ఫోలియో 12% పెరిగింది. రిటైల్ లోన్లు 6.9%, బిజినెస్ బ్యాంకింగ్ లోన్లు 29.7% వృద్ధిని సాధించాయి. బ్యాంక్ ఈ త్రైమాసికంలో 83 కొత్త బ్రాంచ్‌లను ప్రారంభించి, మొత్తం 7,066 బ్రాంచ్‌లు మరియు 13,376 ఎటిఎంలు కలిగి ఉంది. డిజిటల్ సేవలపై పెట్టుబడులు పెంచుతూ, ఐసిఐసిఐ బ్యాంక్ తన మార్కెట్ లీడర్ స్థానం మరింత బలోపేతం చేసింది.

## ఐబిఎం ఏజెంట్ ఏఐ కేంద్రం భారత్‌లో ప్రారంభం



ప్రపంచ ఏఐ రంగంలో కీలక స్థానంలో ఉన్న ఐబిఎం, బెంగళూరులో కొత్తగా ఏజెంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభించింది. ఈ కేంద్రం ద్వారా సంస్థలు, స్టార్టప్స్ తమ స్వంత ఏఐ ఏజెంట్లను అభివృద్ధి చేయడం, చిన్న భాషా మోడల్స్ తో ట్యూన్ చేయడం, మరియు తక్షణ ప్రయోగం చేయడం వంటి అనుభవాన్ని పొందగలుగుతాయి. ఐబిఎం వాట్సన్క్స్ ఆర్కెస్ట్రేట్ ద్వారా మల్టీ-ఏజెంట్ ఆర్కెస్ట్రేషన్ సామర్థ్యాలను ప్రదర్శిస్తూ, కంపెనీలకు తమ ఏఐ వ్యూహాన్ని ప్రతిస్పందనాత్మక దశ నుంచి ముందస్తు చర్యల దశకు తీసుకెళ్లడాన్ని ప్రోత్సహిస్తుంది. ఏఐని త్వరితంగా అవలంబించేందుకు సహకరించేందుకు ఈ కేంద్రం డెవలపర్లు, భాగస్వాములతో సహకారాన్ని బలోపేతం చేస్తుంది. తాజా సర్వే ప్రకారం, 78% భారతీయ వ్యాపార నాయకులు ఏజెంట్ %కూ×%ను మెరుగైన నిర్ణయాలు తీసుకునే సాధనంగా భావిస్తున్నారు, ఇది దేశంలో ఏఐ ఆవిష్కరణల పట్ల ఉన్న గాఢమైన ఆసక్తిని తెలియజేస్తోంది.ఐబిఎం భారతదేశం %ు% దక్షిణాసియా ఎండీ సందీప్ పటేల్ ప్రకారం, ఏజెంట్ ఏఐ భారతదేశంలోని వ్యాపార అవసరాలకు అనుగుణంగా తయారవుతోంది. ఇది వికసిత భారత్ దిశగా డిజిటల్ పరివర్తనలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. సర్వేలు సూచించు ప్రకారం, భారత కంపెనీల 78% నాయకులు ఏజెంట్ ఏఐ వలన నిర్ణయాలలో నాణ్యత పెరుగుతుందని నమ్ముతున్నారు.

## బెంట్లీ ఇన్నొవేషన్ డే: డిజిటల్ ట్విన్స్‌తో భారత్ పురోగతి



జూలై 17, 2025న హైదరాబాదులో జరిగిన బెంట్లీ సిస్టమ్స్ "ఇన్నొవేషన్ డే" కార్యక్రమం భారత్ లో మౌలిక సదుపాయాల డిజిటల్ రూపాంతరాన్ని ప్రదర్శించడానికి ప్రధాన వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ ట్విన్ టెక్నాలజీ, జియోస్పేషియల్ ఇంటెలిజెన్స్, ఏఐ, మరియు ఆటోమేషన్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాలు ద్వారా రవాణా, నీటి మౌలిక సదుపాయాలు, పట్టణ అభివృద్ధి రంగాలలో వేగవంతమైన, సమర్థవంతమైన అభివృద్ధికి ఎలా దోహదపడుతున్నాయో ప్రదర్శించబడింది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో జరుగుతున్న మౌలిక సదు-పాయాల ప్రగతిని ఉద్దేశించి, బెంట్లీ సంస్థ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సాంకేతికతలతో ప్రణాళిక, అమలు, నిర్వహణకు మద్దతుగా నిలుస్తోంది. ఈ కార్యాచరణలు "గతి శక్తి", "స్మార్ట్ సిటీలు", "జల్ జీవన్ మిషన్" వంటి జాతీయ కార్యక్రమాలకు అనుగుణంగా ఉన్నాయి. బెంట్లీ, భారతదేశాన్ని డిజిటల్ మౌలిక సదుపాయాలలో ప్రపంచ నేతగా తీర్చిదిద్దే దిశగా తన పాత్రను బలంగా కొనసాగిస్తోంది.

## రిలయన్స్ పవర్ క్యూ1లాభాల సంకేతాలు

రిలయన్స్ గ్రూప్‌కు చెందిన రిలయన్స్ పవర్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి తన ఫైనాన్షియల్ ఫలితాలను ప్రకటించింది. కంపెనీ ₹2,025 కోట్ల మొత్తం ఆదాయంతో ₹565 కోట్ల ఇబిఐటిడిఎ మరియు ₹45 కోట్ల నికర లాభాన్ని సాధించింది. %కు%1లో మొత్తం ₹584 కోట్ల అప్పు భరణం నిర్వహించబడింది. ఇండస్ట్రీలో అత్యల్ప డెబ్ట్ టు ఈక్విటీ నిష్పత్తిని కలిగి ఉంది. కంపెనీ నికర విలువ ₹16,431 కోట్లు. మధ్యప్రదేశ్‌లోని 3,960 మెగావాట్ల ససాన్ అల్ట్రా మేగా పవర్ ప్రాజెక్ట్ 91% పిఎల్ఎఫ్ తో దేశంలోని అత్యుత్తమ ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. యూపీలోని 1,200 మెగావాట్ల రోసా పవర్ ప్లాంట్ 97% ప్రాప్యతతో నడుస్తోంది. ఇందుకు తోడు, అనుబంధ సంస్థ రిలయన్స్ న్యూ ఎనర్జీస్ 350 మెగావాట్ల ఐఎస్టీఎస్-కనెక్టెడ్ సౌర ం బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్ట్‌ను సాధించింది. దీని ద్వారా 600 మెగావాట్ల సోలార్ %ఐజ% మరియు 175 మెగావాట్ల/700 మెగావాట్ల బెస్ సామర్థ్యం ఏర్పాటు చేయనున్నారు. ₹3.33/కిలోవాట్ గంట టారిఫ్‌తో పోటీ దరఖాస్తు ప్రక్రియలో ఇది లభించింది. మొత్తం 2.4 గిగావాట్ల సోలార్ మరియు 2.5 గిగావాట్ల బెస్ సామర్థ్యంతో, రిలయన్స్ పవర్ భారత్‌లో సౌర ం బెస్ రంగంలో అగ్రగామిగా నిలిచింది.

## ఏఐ-ఆధారిత లివింగ్‌ను సాటిలేని ఆఫర్‌లతో సామ్‌సంగ్ డేస్ సేల్




గురుగ్రామ్, %-%ప్రత్యేకంగా సామ్‌సంగ్.కామ్, సామ్‌సంగ్ షాప్ యాప్, సామ్‌సంగ్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌లలో జూలై 12న సామ్‌సంగ్ డేస్ సేల్‌ను ప్రారంభించినట్లు భారతదేశ అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ ప్రకటించింది. ఇది కస్టమర్లకు ఉత్తమ ఆఫర్‌లు, ప్రత్యేకమైన ఎక్స్ఛేంజ్ డీల్స్, నిజంగా అసమా నమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది.

ఈ సంవత్సరం సామ్‌సంగ్ డేస్ స్మార్ట్‌ఫోన్‌ల నుండి టీవీలు, టాబ్లెట్‌లు, రిఫ్రిజిరేటర్లు, ల్యాప్‌టాప్‌లు %ు% వాషింగ్ మెషీన్‌ల వరకు సామ్‌సంగ్ అత్యాధునిక ఏఐ-ఆధారిత ఉత్పత్తులపై దృష్టి పెడుతుంది. తాజా తెలివైన సాంకే తికతతో తమ జీవితాలను సులభతరం చేయడానికి కస్టమర్లను శక్తివంతం చేస్తుంది.

అంతే కాదు, సజావైన, బహుముఖంగా టాబ్లెట్ లాంటి అనుభవాన్ని కోరుకునే వినియోగదారులు ఎంపిక చేసిన గెలాక్సీ బుక్ 5 మరియు బుక్ 4 ల్యాప్‌టాప్‌లపై 35% వరకు తగ్గింపును పొందవచ్చు మరియు గెలాక్సీ ఏఐ తో వారి వర్క్‌ఫ్లోను పెంచుకోవచ్చు.

## నవంబర్ 6 నుండి అగరబత్తి ఎక్స్పో 2025




అఖిల భారత అగరబత్తి తయారీదారుల సంఘం , భారత అగరబత్తి పరిశ్రమను ప్రాతినిధ్యం వహించే ప్రముఖ సంస్థ, "ఏఐఏఎంఏ ఎక్స్పో 2025" అనే అంతర్జాతీయ అగరబత్తి ఎక్స్పో %ు% కాన్ఫరెన్స్‌ను ప్రకటించింది. ఈ కార్యక్రమం 2025 నవంబర్ 6 నుండి 8 వరకు బెంగళూరులో మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. " ట్రెడిటనల్లీ మోడర్న్ " అనే థీమ్ చుట్టూ ఈ ఎక్స్పోను రూపకల్పన చేశారు.

ఏఐఏఎంఏ చేసిన అధ్యయన ప్రకారం, గత ఐదేళ్లలో భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రార్థన ఉత్పత్తులకూ, ముఖ్యంగా అగరబత్తులకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ ఎక్స్పోలో పరిశ్రమకు చెందిన అత్యుత్తమ ఉత్పత్తులను ప్రదర్శించడంతో పాటు, బహుళమైన అభ్యాసం, నెట్‌వర్కింగ్ అవకాశాలు కలుగనున్నాయి. ఈ ఎక్స్పో %ు% కాన్ఫరెన్స్‌లో వివిధ శ్రేణి ఉత్పత్తుల ప్రదర్శన, విధానాలపై చర్చలు, ఉపాధి అవకాశాలు, ముడి పదార్థాల సేకరణ, వినియోగదారుల ప్రవర్తనపై ట్రెండ్లు, కొత్త ఉత్పత్తులు %ు% ప్యాకేజింగ్ ఆవిష్కరణలపై చర్చలు జరగనున్నాయి. ఈ విధంగా, భారతదేశాన్ని ప్రపంచ అగరబత్తి కేంద్రంగా మార్చే లక్ష్యంతో ఏఐఏఎంఏ ఈ గ్లోబల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

## జిఎన్‌జి ఎలక్ట్రానిక్స్ ఐపిఓ జూలై 23, 2025న తెరవబడుతుంది




జిఎన్‌జి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ జులై 23, 2025 నుండి ఐపిఓ ప్రారంభిస్తోంది. షేర్ల ధర బాండ్ రూ. 225 నుండి 237 వరకు ఉంది.ఐపిఓలో ₹400 కోట్ల తాజా ఇష్యూ మరియు 25.5 లక్షల షేర్ల ఆఫర్ ఫర్ సేల్ భాగం ఉంది. బిడ్లు కనీసం 63 షేర్లకు మరియు అంతకంటే గుణకంగా చేయాలి. కంపెనీ ఈ పెట్టుబడులను అప్పులు తీర్చడంలో మరియు సాధారణ కార్పొరేట్ అవసరాల్లో ఉపయోగించనున్నది.ఐపిఓలో క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ బైయర్లు, రిటైల్, నాన్-ఇన్స్టిట్యూషనల్ విభాగాలకు షేర్లు కేటాయిస్తారు. బిడ్లు ఎ ఎస్ బి ఎ ప్రక్రియ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి. మోటిలాల్ ఓస్వాల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్, జెఎం ఫైనాన్షియల్ లీడింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## వెల్త్ కంపెనీకి మ్యూచువల్ ఫండ్ ఆమోదం



పాంటోమాత్ గ్రూప్‌కు చెందిన ది వెల్త్ కంపెనీ అసెట్ మేనేజ్‌మెంట్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మ్యూచువల్ ఫండ్ కార్యకలాపాలకు సెబీ నుండి తుది అనుమతి లభించింది. ఈ అనుమతితో కంపెనీ ₹74.41 ట్రిలియన్ విలువైన భారతీయ మ్యూచువల్ ఫండ్ రంగంలో 'ది వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్'గా ప్రవేశించింది. ప్రైవేట్ ఈక్విటీలో సాధించిన డేటా ఆధారిత, కృషియుత పరిశోధనను మ్యూచువల్ ఫండ్లలోకి తీసుకురావడమే లక్ష్యంగా, సాధారణ పెట్టుబడిదారులకు వాస్తవ ఆదాయంపై దృష్టి పెట్టే ఉత్పత్తులను అందించనుంది. ప్రస్తుతం కంపెనీ ₹10,000 కోట్లకు పైగా క్లయింట్ అసెట్లు నిర్వహిస్తూ నాలుగు థీమ్ ఆధారిత ఎఐఎఫ్ల ద్వారా హెచ్చిన నికర విలువ కలిగిన పెట్టుబడిదారులకు సేవలందిస్తోంది. ఇది తృతీయ స్థాయి పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంపై దృష్టిసారిస్తూ, భారతదేశం యొక్క వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## జీ తెలుగు బోనాల సంబురం 'బ్లాక్బస్టర్ బోనాలు'




హైదరాబాద్ :వినోదభరితమైన కంటెంట్తో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు. ఆసక్తికరమైన మలుపులతో సాగుతున్న సీరియల్తో పాటు సరికొత్త కాన్సెప్ట్తో నాన్ ఫిక్షన్ షోలతోనూ ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తోంది. ప్రత్యేక సందర్భాలను మరింత ప్రత్యేకంగా మలిచేందుకు ఎప్పుడూ ముందుండే జీ తెలుగు బోనాల సందర్భంగా మరో ప్రత్యేక కార్యక్రమంతో మీ ముందుకు రానుంది. తెలంగాణ బోనాల సందర్భంగా జీ తెలుగు ప్రత్యేక కార్యక్రమం 'బ్లాక్బస్టర్ బోనాలు'జూలై20న ఆదివారం సాయంత్రం 6 గంటలకు,

జీ తెలుగు నటీనటుల ఆటపాటలు, అల్లరితో సందడిగా సాగిన ఈ కార్యక్రమానికి యాంకర్ రవి, వర్షిణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. సంప్రదాయం, సంస్కృతి మేళవింపుతో ఘనంగా జరిగే ఈ కార్యక్రమంలో కళాకారుల ప్రదర్శనలు, హాస్య సన్నివేశాలు, వినోదాత్మక స్కిట్‌లు, మధురమైన పాటలతోపాటు మరెన్నో వినోదం పంచే కార్యక్రమాలతో ఆకట్టుకోనున్నారు.

## ఐహెచ్‌సిఎల్ రికార్డు ఫలితాలు, 13వ వరుస త్రైమాసికం




భారతదేశపు అతిపెద్ద అతిథి సౌకర్యాల సంస్థ అయిన ఐహెచ్‌సిఎల్ (ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్) 2025%-%26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ₹2,102 కోట్లు ఆదాయం, ₹637 కోట్లు ఇబిఐటిడిఎ, ₹296 కోట్లు నికర లాభం నమోదు చేసింది. ఇది వరుసగా 13వ త్రైమాసికంలో రికార్డు ప్రదర్శనగా నిలిచింది. కంపెనీ తాజ్, జింజర్, సెలెక్షన్స్, గేట్‌వే, అమా స్టేస్ %ు% ట్రైల్స్, క్యూమిన్ వంటి బ్రాండ్లలో 12 హోటళ్ల ఒప్పందాలు చేసుకుని, 6 హోటళ్లను ప్రారంభించింది. తాజ్ బ్రాండ్ వరుసగా నాలుగోసారి ప్రపంచంలోని బలమైన హోటల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది. టాటా గ్రూప్‌కు చెందిన ఈ సంస్థ ప్రస్తుతం 390కు పైగా హోటళ్లతో ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. కంపెనీ బలమైన డొమెస్టిక్ డిమాండ్, కొత్త వ్యాపార విభాగాల్లో గణనీయ వృద్ధితో ఇ.ఎస్.జి దృష్టిలోపెట్టుకుని స్థిరమైన వృద్ధి దిశగా ముందుకు సాగుతోంది.

## సీడీకే ఇండియా టాప్ 100 వర్క్‌ప్లేస్ గుర్తింపు

సీడీకే ఇండియా 2025లో 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' సంస్థ ద్వారా భారతదేశంలోని టాప్ 100 మధ్యస్థాయి కార్యాలయాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ అవార్డు సంస్థ సంస్కృతి, ఉద్యోగుల అనుభవం, నాయకత్వ లక్షణాలు, మరియు విశ్వాసం వంటి అంశాల ఆధారంగా ఇవ్వబడింది. సీడీకే ఉద్యోగులకు స్పష్టత, స్వేచ్ఛ, మరియు సమగ్రతతో కూడిన మంచి వాతావరణాన్ని అందించడంపై దృష్టి పెట్టింది. 92% మంది ఉద్యోగులు అవసరమైనప్పుడు సెలవు తీసుకోవచ్చని భావిస్తుండగా, 93% మంది సహోద్యోగులు మరియు యాజమాన్యం నుంచి సాదర స్వాగతం పొందారని తెలిపారు. సీడీకే మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ జైన్ ప్రకారం, ఈ గుర్తింపు సంస్థ వ్యవస్థల బలం మరియు సమ్మిళిత సంస్కృతిని సూచిస్తుంది. సంస్థ 2020లో భారతదేశంలో, 2022లో అమెరికాలో 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' ధృవీకరణ పొందింది. ఈ పురస్కారం సీడీకే నిబద్ధతను మరింత దృఢం చేస్తూ, ఉద్యోగుల అభివృద్ధికి, సృజనాత్మకతకు ప్రేరణనిస్తుంది.

## తెలంగాణలో ప్రామోటర్ ఫర్మ్స్ 50% వృద్ధి అంచనా



తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో పరిశ్రమల మరియు వ్యాపార వృద్ధిలో ముందంజలో ఉంది. 16.12 లక్షల కోట్ల రూపాయల జిడిపితో 10.1% వృద్ధి రేటును సొంతం చేసుకున్న ఈ రాష్ట్రం, హైదరాబాదు యుఎస్ డాలర్లు100 బిలియన్ వ్యాపార కేంద్రంగా ఎదగనున్నది. ముఖ్యంగా ఎస్ ఎం ఈలు, మధ్యస్థాయి సంస్థలు ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ప్రగతి సాధిస్తున్నాయి. ప్రామోటర్ ఆధారిత సంస్థలు ఆపరేషన్ లోపాలు, కంప్లయిన్స్, డిజిటల్ మార్పు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో, అడ్వైజరీ సంస్థలు కీలక భాగస్వాములు అవుతున్నాయి. ఎవర్‌ఫ్లోరిష్ అడ్వైజర్స్ వంటి సంస్థలు 30-50% వృద్ధిని సాధించడంలో సహాయం చేస్తూ, ఐపిఓలు మరియు గ్లోబల్ విస్తరణకు సిద్ధం చేస్తున్నారు. ఎకోయు, కెఇపి ఇంజనీరింగ్, సి ప్రాంప్ట్ సొల్యూషన్స్ వంటి కంపెనీలు సుస్థిరత, వ్యయం తగ్గింపు వంటి రంగాల్లో ముందంజ వేస్తున్నాయి. ఈవై-ఫిక్కీ నివేదిక ప్రకారం, ఈ సంయుక్త కృషి లక్షల కొత్త ఉద్యోగాలు, విదేశీ పెట్టుబడులను ఆకర్షించనున్నది.

## రిలయన్స్ పవర్ బోర్డు ₹9,000 కోట్ల నిధులు తెలిపింది

రిలయన్స్ పవర్ బోర్డు జులై 16, 2025న జరిగిన సమావేశంలో ₹6,000 కోట్ల వరకు ఈక్విటీ షేర్లు లేదా ఇక్విటీ లింక్డ్ ఇన్‌స్ట్రుమెంట్స్ ద్వారా నిధుల సేకరణకు సభ్యుల అనుమతి కోరాలని నిర్ణయించింది. అదనంగా, ₹3,000 కోట్ల వరకు సెక్యూర్డ్/అన్‌సెక్యూర్డ్, రీడీమబుల్, నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లను ప్రైవేట్ ప్లేస్మెంట్ ద్వారా లేదా ఇతర మార్గాలలో జారీ చేయాలని ఆమోదించింది. ఈ అంశాలకు సంబంధించి పూర్తి వివరాలు, షరతులు, అవసరమైన అనుమతులు పొందిన తర్వాత నిర్ణయించబడతాయి.

## కోటక్ ప్రైమ్ టెస్లా ఇష్టపడే ఫైనాన్సర్ ఇండియాగా మారింది




టెస్లా ఎలక్ట్రిక్ వాహనాలు భారత మార్కెట్లో ప్రవేశిస్తున్న నేపథ్యంలో, కొటక్ మహీంద్రా ప్రైమ్ (కె.ఎం.పి.ఎల్.) దేశంలో తొలి ప్రిఫర్డ్ [illegible] నియమించబడింది. టెస్లా వాహనాల కొనుగోలుదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఫైనాన్స్ పథకాలను కె.ఎం.పి.ఎల్. అందించనుంది. కొనుగోలుదారులు టెస్లా ఇండియా పోర్టల్ లేదా మొబైల్ యాప్‌లోనే ఈ ఫైనాన్స్ ఎంపికలను పరిశీలించవచ్చు. టెస్లాతో భాగస్వామ్యం ద్వారా కస్టమర్లకు గ్రీన్ మొబిలిటీ సాధించేందుకు కె.ఎం.పి.ఎల్. తమ ప్రయత్నాలను మరింత బలోపేతం చేస్తుందని ఎండీ %ు% సిఇఒ షారుక్ తోడివాలా పేర్కొన్నారు.

## కైనెటిక్-ఇటలీకి చెందిన టోనినో లంబోర్గిని భాగస్వామ్యం




భారతదేశానికి చెందిన కైనెటిక్ గ్రీన్ మరియు ఇటలీకి చెందిన టోనినో లంబోర్గిని కలిసి అధునాతన గోల్ఫ్ %ు% లైఫ్‌స్టైల్ కార్ట్‌లను "లైఫ్‌స్టైల్ ఇన్ మోషన్" కాన్సెప్ట్‌తో ప్రపంచానికి పరిచయం చేశాయి. ఇటాలియన్ డిజైన్‌తో, భారతీయ తయారీతో రూపొందించిన ఈ ఈవీలు లగ్జరీ, పనితీరు, వినూత్న సాంకేతికతల సమ్మేళనంగా నిలుస్తాయి. పలు సీటింగ్ కాన్ఫిగరేషన్లలో లభ్యమయ్యే ఈ కార్ట్‌లు రిసార్ట్‌లు, విమానాశ్రయాలు, కార్పొరేట్ క్యాంపస్‌లు వంటి విభిన్న వినియోగాలకు అనువుగా ఉంటాయి. వీటిని ప్రపంచవ్యాప్తంగా టోనినో లంబోర్గినిబ్రాండ్ క్రింద విక్రయించనున్న ఈ భాగస్వామ్యం, లగ్జరీ మొబిలిటీని పునర్నిర్వచించడమే కాక, మేడ్ ఇన్ ఇండియా ఈవీలను అంతర్జాతీయంగా ప్రమోట్ చేయడంలో కీలకంగా మారనుంది.

## ముంబైలో శాంసంగ్ ఫ్యూచర్ బిజినెస్ స్టూడియో ప్రారంభం



శాంసంగ్ ముంబైలో తన రెండవ బిజినెస్ ఎక్స్‌పీరియన్స్ స్టూడియోను ప్రారంభించింది, ఇది గోరెగావ్ ఈస్ట్‌లోని ఓబెరాయ్ కామె-ర్స్-%××%లో 6,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నెలకొల్పబడింది. ఇది శాంసంగ్ అత్యాధునిక డివైసుల ఇంటెగ్రేటెడ్ బిజినెస్ సొల్యూషన్‌లను ప్రదర్శించే ప్రదేశంగా బి2బి భాగస్వాములకు డిజిటల్ మార్పు లక్ష్యంగా పనిచేస్తుంది. బిజినెస్, ఆరోగ్య సేవలు, విద్య, హోటల్స్, స్టార్టప్‌లు వంటి రంగాలకు అనువైన స్మార్ట్ సొల్యూషన్లను నాలుగు జోన్లుగా ప్రదర్శించడంతో పాటు, స్మార్ట్ హోమ్, ఇంటెలిజెంట్ క్లాస్‌రూమ్, ఆటోమేటెడ్ హోటల్ రూమ్, గేమింగ్, హోమ్ సినిమాల వాస్తవ అనుభవాన్ని అందిస్తుంది. ఇది ముంబై నగరాన్ని డిజిటల్ ఇండియా లక్ష్యానికి ముందుకు నడిపే కీలక ఘట్టంగా నిలుస్తోంది.

## టీవీఎస్ కొత్త అపాచీ ఆర్‌టీఆర్ 310



చెన్నై: ద్విచక్ర వాహన దిగ్గజం టీవీఎస్ మోటార్ కంపెనీ, ప్రముఖ మోడల్ అపాచీ ఆర్‌టీఆర్ 310 సీసీలో 2025 వెర్షన్‌ను విపణిలోకి విడుదల చేసింది. పనితీరును పెంచే అప్‌గ్రేడ్‌తో పాటు వినియోగదారులకు 'బిల్ట్ టూ ఆర్డర్' ఫీచర్‌ను కంపెనీ అందిస్తోంది. 2025 టీవీఎస్ అపాచీ ఆర్‌టీఆర్ 310 సీసీ బేస్ వేరియంట్ పరిచయ ధర రూ.2,39,990గా నిర్ణయించారు. టాప్ వేరియంట్ ధర రూ.2.57 లక్షలుగా ఉంది. బిల్ట్ టూ ఆర్డర్ మోటార్‌సైకిల్ ధర రూ.2.75 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఈ మోడల్ దిల్లీ, ముంబయి, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై సహా ప్రధాన మెట్రో నగరాల్లో లభిస్తుందని కంపెనీ తెలిపింది. కొత్త అపాచీ 310సీసీలో ఓబీడీ2బీ-నిబంధనలు, యూఎస్‌డీ 43 డయా ఫ్రంట్ సస్పెన్షన్, సీక్వెన్షియల్ టర్న్ సిగ్నల్ ల్యాంప్, హ్యాండ్ గార్డ్స్, ట్రాన్స్‌పరెంట్ క్లచ్ కవర్, డ్రాగ్ టార్క్ కంట్రోల్ వంటి ఫీచర్లను చేర్చారు. ఈ బైకు మూడు కొత్త రంగుల్లో లభించనుంది. 'స్పోర్ట్స్ బైకుల విభాగంలో టీవీఎస్ అపాచీ 310సీసీ సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. మరిన్ని కొత్త హంగులతో వస్తున్న 2025 మోడల్, ఈ ఒరవడిని కొనసాగిస్తుంది' అని టీవీఎస్ మోటార్ హెడ్ (ప్రీమియం బిజినెస్) విమల్ సంబ్లీ పేర్కొన్నారు.

## రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దివాలా తీర్పుపై ఎన్‌సిఎల్‌ఏటి స్టే విధించింది

రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీపై కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియపై జూన్ 4, 2025 నాటి ఆదేశాన్ని కొనసాగిస్తూ, జూన్ 6, 2025 నాటి లేఖలకు అనుసరించి, నేషనల్ కంపెనీ లా అప్పీల్ ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌ఏటి) మంగళవారం మే 30, 2025 నాటి ఆదేశాన్ని నిలిపివేసి, కంపెనీపై జరుగుతున్న ఇన్సాల్వెన్సీ ప్రక్రియకు స్టే విధించింది. తదుపరి విచారణ ఆగస్టు 27, 2025 న జరగనుంది.

# పాక్ పై ఉదాసీనత ఎందుకని అప్పుడే ప్రశ్నించా: శశిథరూర్

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి కారణమైన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ( ను అమెరికా ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. అమెరికా చర్యను స్వాగతిస్తున్నట్లు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.
భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత అఖిలపక్ష పర్యటనలో భాగంగా థరూర్ అమెరికా వెళ్లిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అక్కడి అధికారులతో జరిగిన పరోక్ష సంభాషణలను గురించి ఆయన తాజాగా పంచుకున్నారు. ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తున్న పాకిస్థాన్ పై అమెరికా ఎందుకంత ఉదాసీనత చూపిస్తుందని తాను అధికారులను ప్రశ్నించానని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అమెరికాతో కలిసి పనిచేస్తున్నామని పాక్ చెప్పిన మాటలను కూడా ప్రస్తావించినట్లు వెల్లడించారు. కాబూల్ విమానాశ్రయంలో 23 మందిని బలిగొన్న అబ్బేగేట్ బాంబు దాడికి కారణమైన నిందితుడు ఇటీవల లొంగిపోవడంపైనా మాట్లాడానన్నారు.

**టీఆర్ఎఫ్పై ఉగ్ర ముద్ర**

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాక్ ఎంత చిత్తశుద్ధితో ఉందనేది భారత్కు తెలుసని, ఎందుకంటే తమకు ఎదురైన అనుభవాలు అలాంటివని అక్కడి అధికారులకు వెల్లడించానన్నారు. ఇక, అమెరికా చర్య మన ఇరుదేశాల మధ్య ఉన్న పలు అభిప్రాయభేదాల తొలగింపునకు మొదటి అడుగుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో టీఆర్ఎఫ్ను ఉగ్రసంస్థగా ప్రకటించేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలకు ఇది సాయపడుతుందన్నారు. పహల్గాంలో మారణహోమానికి పాల్పడిన టీఆర్ఎఫ్ను అమెరికా ఉగ్రసంస్థగా ప్రకటించింది. టీఆర్ఎఫ్ను పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తొయ్యిబా ముసుగు సంస్థగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. ఈ చర్యను భారత్ స్వాగతించింది. ఉగ్రవాదంపై పోరులో దిల్లీ, వాషింగ్టన్ల మధ్య బలమైన సహకారానికి ఇది మరో నిదర్శనమని విదేశాంగశాఖ పేర్కొంది. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.



# ప్రధాని మోడీ విదేశీ పర్యటన ఖరారు

- 23, 24 తేదీల్లో యూకే వెళ్లనున్న ప్రధాని
- ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం పై చర్చలు
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసే అవకాశం
- 25, 26 తేదీల్లో మాల్దీవులను సందర్శన
- మాల్దీవుల స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు

న్యూఢిల్లీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వచ్చే వారం రెండు దేశాల పర్యటనకు వెళ్లనున్నారు. జులై 23 నుంచి 26 వరకు యునైటెడ్ కింగ్డమ్, మాల్దీవులులలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వ్యాపార ఒప్పందాలు, భద్రతా సహకారం వంటి అంశాలపై దృష్టి పెట్టనున్నారు. మోడీ ముందుగా జులై 23, 24 తేదీల్లో యూకేలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో ప్రధానంగా భారత్%-%యూకే మధ్య జరగనున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్న అవకాశం ఉంది. ఈ ఒప్పందం ద్వారా భారత ఉత్పత్తులకు యూకే మార్కెట్లో మరింత ప్రవేశం లభించనుంది. వాణిజ్యం, పెట్టుబడులు, ఐటీ, ఔషధ ఉత్పత్తుల పరంగా రెండు దేశాలకు పెద్ద ప్రయోజనం కలుగనుంది. అలాగేభద్రత, రక్షణ రంగాలలోనూ ఇరుదేశాల మధ్య సహకారాన్ని బలపర్చేలా చర్చలు జరగనున్నాయి. అనంతరం ప్రధాని మోడీ జులై 25, 26 తేదీల్లో మాల్దీవులను సందర్శించనున్నారు. జులై 26న మాల్దీవుల స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మోడీ ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నారు. ఇది 2019 తర్వాత మోడీ మాల్దీవులకు వెళ్లే మొదటి పర్యటన కావడం విశేషం. ఇటీవల భారత్-మాల్దీవుల మధ్య ఉత్కంఠత పెరిగిన నేపథ్యంలో ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణకు కీలకంగా మారనుంది. మాల్దీవులలో అభివృద్ధి ప్రాజెక్టులు, మత్స్యవైద్య, టూరిజం, రక్షణ పరంగా భారత్ మద్దతు అందించే దిశగా చర్చలు జరుగుతాయని అంచనా.
కాగా భారత్, మాల్దీవుల మధ్య సంబంధాలు మళ్లీ గాడిన పడుతున్నాయి. భారత్ సాయంతో చేపట్టిన మౌలిక వసతుల ప్రాజెక్టు నిర్మాణ పనులు పరుగులు పెడుతుండటమే ఇందుకు నిదర్శనం. వాటిని ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించేందుకు మాల్దీవుల ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మాల్దీవులు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక మహమ్మద్ ముయిజ్జు తొలుత భారత్కు వ్యతిరేకంగా వ్యవహరించారు. గత ప్రభుత్వాలు భారత్తో కుదుర్చుకున్న ఒప్పందాలను సమీక్షించారు. అయితే కొన్ని నెలల తర్వాత భారత్ పర్యటనకు వచ్చిన ముయిజ్జు, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపి ఉద్రిక్తతలను నివారించే ప్రయత్నం చేశారు.
**వ్యూహాత్మకం!** హిందూ మహాసముద్రంలో మాల్దీవులు వ్యూహాత్మక ప్రాంతం. దీంతో భారత్ ఆ దేశంతో ఎప్పటినుంచో సత్సంబంధాలను కొనసాగిస్తోంది. అయితే 2023లో మాల్దీవుల అధ్యక్షుడిగా మహమ్మద్ ముయిజ్జు బాధ్యతలు చేపట్టాక ఆయన భారత్కు వ్యతిరేకంగా, చైనాకు అనుకూలంగా వ్యవహరించడం మ్మెదలుపెట్టారు. ఫలితంగా ఇరు దేశాల మధ్య కొన్నాళ్లు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మోదీ లక్షద్వీప్ పర్యటనపై కూడా అప్పట్లో మాల్దీవుల మంత్రులు నోరుపారేసుకున్నారు. అయితే 2024లో విదేశాంగ మంత్రి జైశంకర్ మాల్దీవుల పర్యటన తర్వాత ఇరు దేశాల మధ్య సాధారణ పరిస్థితులు నెలకొనడానికి దోహదం చేసింది. ఆ ఏడాది అక్టోబరులో మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు భారత పర్యటనకు వచ్చి ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఆ తర్వాత నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ పూర్వస్థితికి చేర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే భారత్ సాయంతో చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టులను మాల్దీవుల ప్రభుత్వం వేగంగా పూర్తి చేసేందుకు యత్నిస్తోంది.
**అభివృద్ధి ప్రాజెక్టులు వేగవంతం :** భారత్ ఆర్థిక సాయంతో ప్రస్తుతం మాల్దీవుల్లో హనీమాదో అంతర్జాతీయ విమానాశ్రయం, తిలామేల్ వంతెన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. హనీమాదో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం వేగంగా సాగుతోందని మాల్దీవుల గృహనిర్మాణ, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి అబ్దుల్లా ఎక్స్లో పోస్టు చేశారు. ఇండియా ఎగ్జిమ్ బ్యాంక్ రుణ సదుపాయంతో నిర్మితమవుతున్న ఈ విమానాశ్రయం ఈ ఏడాది సెప్టెంబరు నాటికి పూర్తవుతుందని తెలిపారు. రన్వే నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు. ప్రయాణికుల టెర్మినల్ 83 శాతం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, కార్గో భవన నిర్మాణం 96 శాతం పూర్తయ్యాయని రాసుకొచ్చారు. ఈ విమానాశ్రయ నిర్మాణం కోసం ఇండియా ఎగ్జిమ్ బ్యాంక్ 136 మిలియన్ డాలర్ల రుణం అందించింది. మాల్దీవుల్లో వెనుకబడిన ప్రాంతంగా ఉన్న హా దాలు అతోల్లో ఈ విమానాశ్రయం నిర్మితమవుతోంది. ప్రస్తుతం మాల్దీవుల రాజధాని మాలీలోనే పర్యాటకం కేంద్రీకృతం అయ్యింది. ఈ విమానాశ్రయ కారణంగా పర్యాటక వికేంద్రీకరణ జరిగి హా దాలు అతోల్ కూడా అభివృద్ధి జరుగుతుందని మాల్దీవుల ప్రభుత్వం అంచనా వేస్తోంది.



దక్షిణాసియా, ఆగ్నేయాసియా మధ్య లాజిస్టిక్స్ హబ్గా కూడా ఉపయోగపడగలదని నిపుణులు అ : ంన్నారు.
**భారత ఆర్థిక సాయంతో**మాల్దీవుల రాజధాని మాలిని ఇతర ద్వీపాలతో అనుసంధానించే తిలామేల్ వంతెన కూడా భారత ఆర్థిక సాయంతో నిర్మితమవుతోంది. ఈ వంతెన నిర్మాణం 60 శాతం పూర్తయిందని మాల్దీవుల గృహనిర్మాణ, మౌలికసదుపాయాల శాఖ మంత్రి అబ్దుల్లా ఎక్స్లో పోస్టు చేశారు. వంతెన పైలింగ్ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. వంతెన నిర్మాణంలో పైలింగ్ పనులే సవాల్తో కూడుకున్నవని వెల్లడించారు. మొత్తం 263 పైల్స్ను నిర్మించగా 68 సముద్రంపై నిర్మించామని రాసుకొచ్చారు. ఈ వంతెన నిర్మాణానికి భారత ప్రభుత్వం 100 మిలియన్ డాలర్లు గ్రాంట్గా ఇవ్వగా, ఇండియా ఎగ్జిమ్ బ్యాంక్ 400 మిలియన్ డాలర్లను రుణంగా అందిస్తోందిఈ వంతెనను భారత్కు చెందిన అఫ్కాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనే సంస్థ చేపడుతోంది. అటు ప్రధాని నరేంద్ర మోదీని స్వాతంత్య్ర వేడుకలకు ఆహ్వానించాలని మాల్దీవుల ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. ఏటా జులై 26న మాల్దీవులు స్వాతంత్య్ర దినోత్సవం జరుపుకుంటుంది. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి ప్రాజెక్టులను మోదీ చేతులుగా ప్రారంభించేందుకు ముయిజ్జు సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

# భారత్లో ఇజ్రాయెల్ మంత్రి కోవర్ట్ ఆపరేషన్

**మారువేషంలోతిరిగారంటూ పుస్తకంలో ఆసక్తికర విషయాలు**



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్కు విదేశాంగమంత్రిగా పనిచేసిన మోషే దయాన్ మారువేషంలో భారత్లో పర్యటించారట. అత్యంత రహస్యంగా మారుపేరుతో అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్, విదేశాంగమంత్రి అటల్ బిహారీ వాజ్పేయితో భేటీ అయ్యారట. రెండు దేశాల మధ్య దౌత్యసంబంధాలు నెలకొల్పేందుకు ఆయన వచ్చారని, కానీ ఆ ప్రయత్నం విఫలమైందంటూ ఆనాటి సంఘటనను 'బిలీవర్స్ డైలెమా: వాజపేయి అండ్ హిందూ రైట్స్ పాత్ టు పవర్' పుస్తకం వెల్లడించింది. గతంలో బెస్ట్ సెల్లర్గా నిలిచిన అభిషేక్ చౌధరీ రాసిన పుస్తకం 'వాజ్పేయి: ది అసెంట్ ఆఫ్ హిందూ రైట్స్'కు సీక్వెల్గా దీనిని తీసుకువచ్చారు. ఇందులో కొన్ని ముఖ్య ఘట్టాలను మీడియా కథనాలు వెల్లడించాయి.
1950లో ఇజ్రాయెల్ను ఒకదేశంగా భారత్ గుర్తించింది. అయితే పూర్తిస్థాయి దౌత్య సంబంధాలు మాత్రం 1992లోనే ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో 1977లో భారత్తో సంబంధాలను ఏర్పరచుకునేందుకు మోషే దయాన్ రహస్యంగా భారత్లో పర్యటించారు. " ఆగస్టు 14 మధ్యాహ్నం ఆయన దిల్లీకి వచ్చారు. మారువేషంలో, మారు పేరుతో తన పర్యటనను కొనసాగించారు. సఫ్దార్గంజ్ ప్రాంతంలో ఒక ప్రైవేటు ఇంట్లో ఆయనకు ఆతిథ్యం కల్పించారు. అలీనోద్యమ వ్యవస్థాపక దేశమైన భారత్కు అందులో భాగంకాని ఇతర దేశాల్లోనూ పలుకుబడి ఉంది. అందుకే ఈజిప్టుతో శాంతి ప్రణాళికలకు మన దేశం మద్దతును ఇజ్రాయెల్ ఆశించింది. అలాగే సుదీర్ఘకాలంగా అరబ్బులకు ఇస్తోన్న మద్దతు విషయంలోనూ మార్పు రావాలని కోరుకుంది" అని ఆ పుస్తకంలో రచయిత పేర్కొన్నారు.
భారత్ అభ్యర్థన మేరకు ఈ రహస్య సమావేశం జరిగింది. దేశాయ్, వాజ్పేయికు మినహా దీని గురించి ఎవరికీ తెలియదు. దయాన్ పర్యటన విషయం బయటకు తెలిస్తే.. తమ సంకీర్ణ ప్రభుత్వం పడిపోతుందని మొరార్జీ దేశాయ్ భావించారట. ఇజ్రాయెల్తో సంబంధాలు ఏర్పరచుకోవడానికి అనుకూలంగా ఉండే వాజ్పేయి కూడా ఆ సమావేశంలో ఇబ్బందిగా కనిపించారట. ఈ విషయాన్ని ఒక నెల తర్వాత అప్పటి దౌత్యవేత్త ఐ.కె.గుజ్రాల్తో దేశాయ్ వెల్లడించారని రచయిత పేర్కొన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి నెలకొన్న తర్వాతే ఇజ్రాయెల్తో దౌత్యసంబంధాలు పరిగణనలోకి తీసుకుంటామని దయాన్తో అప్పటి ప్రధాని తేల్చిచెప్పారు. పాలస్తీనాకు మనదేశం పూర్తి మద్దతుదారుకావడంతో.. కనీసం దిల్లీలో ఇజ్రాయెల్ దౌత్యకార్యాలయాన్ని తెరవడానికి అంగీకరించలేదు.
తాను అనుకున్న లక్ష్యం నెరవేరకపోవడంతో దయాన్ తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. వెళ్లిపోయేప్పుడు అతిథులు ఇచ్చిన గిఫ్ట్ను తీసుకోవడానికి కూడా నిరాకరించారు. పైగా భారత్ పేదరికాన్ని, మన నాయకులను తీరును అపహాస్యం చేస్తూ అక్కసు వెళ్లగక్కారు. ఎమర్జెన్సీ పిరియడ్ అనంతరం కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలు కావడంతో ఇతర పక్షాలతో కలిసి జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. 1979 వరకు 856 రోజులు అధికారంలో ఉంది. ఆ సంకీర్ణ ప్రభుత్వం అప్పటి విదేశాంగ విధానాన్ని మార్చాలనే భావించకపోవడమూ దయాన్ ప్రయత్నం విఫలం కావడానికి కారణమై ఉండొచ్చని రచయిత అభిప్రాయపడ్డారు.



పెషావర్ : ఉగ్రమూకలను పెంచి పోషిస్తోన్న పాకిస్థాన్ ఇప్పుడు మరో దుస్సాహసానికి ఒడిగట్టింది. ఉగ్రవాదులకు, హైజాకర్లకు ఆశ్రయం కల్పించిన వారికి మరణశిక్షను రద్దు చేసింది. ఈ మేరకు ఏకంగా చట్టంలో సవరణలు చేసింది. దీనికి సంబంధించిన బిల్లుకు పాక్ సెనెట్ తాజాగా ఆమోదముద్ర వేయడం గమనార్హం.
పాక్ పీనల్ కోడ్ చట్టాల ప్రకారం.. హైజాకింగ్కు పాల్పడిన వ్యక్తికి ఉద్దేశపూర్వకంగా ఆశ్రయం కల్పిస్తే గరిష్ఠంగా మరణశిక్ష ఎదుర్కొంటారు. ఇక, బహిరంగంగా మహిళపై బలప్రయోగం చేసి ఆమెను వివస్త్రను చేస్తే

# హైజాకర్లను రక్షించేలా పాక్ చట్టసవరణ

**సదరు బిల్లుకు తాజాగా పాక్ సెనెట్ ఆమోదముద్ర - దోషులుగా తేలిన వారికి శిక్షలను తగ్గిస్తూ ప్రతిపాదనలు**
**జైషే చీఫ్ మసూద్ అజార్కు ప్రభుత్వ పటిష్ట భద్రత**

గతంలో ఏడేళ్ల జైలు శిక్ష ఉండేది. 1983లో జనరల్ జియా ఉల్హక్ పాలనలో దాన్ని మరణశిక్షగా మార్చారు. అయితే, ఈతరహా నేరాల్లో శిక్షను తగ్గించాలని పాకిస్థాన్లో కొంతకాలంగా డిమండ్లు మొదలయ్యాయి.
ఈక్రమంలోనే తాజాగా క్రిమినల్ చట్ట సవరణ బిల్లు 2025ను తీసుకొచ్చారు. అందులో హైజాకర్లకు ఆశ్రయం కల్పించడం, మహిళలను బహిరంగంగా వివస్త్రను చేయడం వంటి నేరాల్లో దోషులుగా తేలిన వారికి శిక్షలను తగ్గిస్తూ ప్రతిపాదనలు చేశారు. ఇందుకు పాక్ సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ నేరాలకు మరణశిక్షలను తొలగించి.. దాని స్థానంలో దోషులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించేలా చట్టంలో మార్పులు చేసింది. అత్యంత తీవ్రమైన నేరాల్లో మాత్రమే మరణశిక్ష విధించేలా సవరణ బిల్లును రూపొందించింది. త్వరలోనే ఈ బిల్లు చట్టరూపం దాల్చనుంది. అయితే, దీనిపై విపక్షాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైనా పాక్ ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకోలేదు.
పాకిస్థాన్ ఉగ్రవాదులకు స్వర్గధామంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. ఇటీవల పహల్గాం ఉగ్రదాడితో ఇది మరోసారి బహిర్గతమైంది. భారత్లో పలు మారణహోమాలకు కారణమైన లష్కరే తొయ్యిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్ర ముఠాలు పాక్ గడ్డ నుంచే తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. లష్కరే అధినేతను జైల్లో పెట్టామని దాయాది చెబుతున్నప్పటికీ.. అతడికి అక్కడ రాచమర్యాదలు అందుతున్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఇక, జైషే చీఫ్ మసూద్ అజార్కు స్వయంగా పాక్ ప్రభుత్వమే పటిష్ట భద్రతను కల్పిస్తున్నట్లు ఇటీవల పలు కథనాలు వెలువడ్డాయి.

# తమిళనాడు సీఎం స్టాలిన్ సోదరుడు మృతి



**చెన్నై:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి పెద్ద కుమారుడు ఎంకే ముత్తు (77) కన్నుమూశారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సోదరుడు ఎంకే ముత్తు కరుణానిధి మొదటి భార్య పద్మావతికి జన్మించారు. తన సోదరుడి మరణం తనను పిడుగుపాటేలా బాధించిందని ఎంకే స్టాలిన్ ఎక్స్ లో రాశారు. 'ముత్తమిళ్ అరిగ్నార్ కలైంజ్ఞర్ కుటుంబానికి చెందిన పెద్దకుమారుడు ఎంకే ముత్తు మరణవార్త శనివారం ఉదయం నన్ను పిడుగులా తాకింది. తల్లి, తండ్రితో సమానమైన ఆప్యాయత చూపిన నా ప్రియమైన సోదరుడిని కోల్పోయిన బాధ నన్ను వేధిస్తోంది' అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఎక్స్ లో రాశారు. 'మా తండ్రి ముత్తువేలార్ జ్ఞాపకార్థం ఆయనకు ఎంకే ముత్తు అని పేరు పెట్టారు. "నాయకుడు కలైంజ్ఞర్ లాగే సోదరుడు ముత్తు కూడా చిన్నప్పటి నుంచే నాటకాల ద్వారా ద్రవిడ ఉద్యమానికి సేవ చేయడం ప్రారంభించారు" అని స్టాలిన్ గుర్తు చేసుకున్నారు.


**1970లో చిత్ర పరిశ్రమలోకి**

నటన, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ లో ముత్తుది ప్రత్యేక శైలి అని ఎంకే స్టాలిన్ అన్నారు. అలాంటి ప్రతిభ, ఉత్సాహంతో 1970లో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. తన మొదటి సినిమాలోనే ద్విపాత్రాభినయం చేశారని గుర్తు చేశారు. 'పిళ్లైయో పిళ్లై, పూక్కరి, సమయల్కరన్, అనైయా విలక్కు వంటి చిత్రాల ద్వారా ఎంకే ముత్తు తమిళనాడు ప్రేక్షకుల హృదయాల్లో శాశ్వతంగా స్థిరపడ్డారు' అని స్టాలిన్ తన పోస్ట్ లో పేర్కొన్నారు. చాలా మంది నటులకు లేని అరుదైన ఘనత ఎంకే ముత్తుకు ఉందని, నటనతో పాటు పాటలు పాడగల సత్తా ఆయనకు ఉందని స్టాలిన్ అన్నారు. "ఆయన ఎప్పుడూ నాపై అభిమానం చూపించేవారు. నా ఎదుగుదలను తనదిగా భావించి నిరంతరం ప్రోత్సహించేవారు. నేను ఆయన్ని చూడటానికి వెళ్లినప్పుడల్లా పాత జ్ఞాపకాలను ఆప్యాయతతో పంచుకోవడం అలవాటుగా మార్చుకున్నారు. వృద్ధాప్యంతో కన్నుమూసినప్పటికీ ఎంకే ముత్తు తన ప్రేమతో, తన కళ, పాటల ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. నా ప్రియమైన సోదరుడికి హృదయపూర్వక ప్రేమతో నివాళులర్పిస్తున్నాను" అని స్టాలిన్ పేర్కొన్నారు.

# వాల్స్ట్రీట్ జర్నల్పై ట్రంప్ రూ.86వేల కోట్ల దావా

**ఎప్ స్టెన్ కు న్యూడ్ ఫొటో అంటూ కథనం..**

వాషింగ్టన్: సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్స్టెన్ తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్నకు సంబంధాలు ఉన్నాయంటూ ఇటీవల పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీనిపై వాల్స్ట్రీట్ జర్నల్ ఓ కథనాన్ని ప్రచురించింది. అందులో 2003లో జెఫ్రీ ఎప్స్టెన్ పుట్టిన రోజు సందర్భంగా శృంగారాత్మక చిత్రాన్ని ట్రంప్ పంపించారని ఆరోపించింది. దీనిపై అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మీడియా సంస్థపై 10 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.86వేల కోట్ల)కు దావా వేశారు. అమెరికా మీడియా టైకూన్ రూపర్ట్ మర్డోక్ పైనా ట్రంప్ దావా వేశారు.
ఎప్స్టెన్ పుట్టిన రోజు సందర్భంగా ట్రంప్ ఆయనకో కానుక పంపించినట్లు వాల్స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. ఆ బహుమతి ఓ లేఖ అని.. అందులో చేతితో గీసిన మహిళ నగ్న చిత్రం ఉందని తెలిపింది. దానిపై ట్రంప్ సంతకంతో పాటు "హ్యాపీ బర్త్డే.. నీ ప్రతి రోజు ఓ అందమైన రహస్యంగా మారాలని ఆకాంక్షిస్తున్నా" అని రాశారని వాల్స్ట్రీట్ జర్నల్ తమ కథనంలో వెల్లడించింది.
దీనిపై ట్రంప్ తీవ్రంగా మండిపడ్డారు. తాను ఏ లేఖనూ పంపించలేదని, అదంతా అవాస్తవమని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వాల్స్ట్రీట్ జర్నల్ యజమాని రూపర్ట్ మర్డోక్, న్యూస్ కార్పొరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాబర్ట్ థామ్సన్, ఇద్దరు మీడియా సంస్థ రిపోర్టులపై ట్రంప్ దావా వేశారు. తప్పుడు కథనంతో తన పరువుకు భంగం కలిగించారని, ఆర్థికంగా ఇబ్బంది కలిగించారని అధ్యక్షుడు ఆరోపించారు. ఈమేరకు మియామీ ఫెడరల్ కోర్టులో దావా దాఖలు చేశారు.
ట్రంప్-ఎప్స్టెన్ మధ్య సన్నిహిత సంబంధాలున్నాయంటూ ఇటీవల టెస్లా అధినేత మస్క్ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. 1990-



2000 మధ్య ఫ్లోరిడాలో వీరిద్దరూ పక్క పక్క నివాసాల్లో ఉండేవారు. దీనిపై గతంలో ట్రంప్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నాకు 15 ఏళ్ల నుంచి ఎప్స్టెన్ తెలుసు. అద్భుతమైన వ్యక్తి. అతడు కూడా నాలానే అందమైన యువతులు, బాలికలను ఇష్టపడతాడు" అంటూ వ్యాఖ్యానించారు. కొంతకాలం తర్వాత ఎప్స్టెన్, ట్రంప్ల మధ్య ఆర్థిక విషయాల్లో విభేదాలు తలెత్తాయి. 2006 నుంచి తనతో సంబంధాలు తెంచుకున్నానని ట్రంప్ ఇటీవల వెల్లడించారు. అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణంలో నిందితుడైన ఎప్స్టెన్ను 2019లో అరెస్టు చేశారు. అదే ఏడాది ఆగస్టులో అతడు జైల్లో అనుమానాస్పద స్థితిలో మరణించాడు.

# లాస్ ఏంజిల్స్లో ఘోర ప్రమాదం

కాలిఫోర్నియా : అమెరికా కాలిఫోర్నియా స్టేట్ లాస్ ఏంజిల్స్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ వాహనం జనం మీదకు దూసుకెళ్లిన ఘటనలో 20 మందికి గాయాలయ్యాయి. వీళ్లలో ఐదుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.
స్థానిక కాలమానం ప్రకారం.. శనివారం ఉదయం లాస్ ఏంజిల్స్ ఈస్ట్ హాలీవుడ్లోని శాంటా మోనికా బులివర్డ్ వద్ద ఓ వాహనం గుంపులోకి దూసుకెళ్లింది, ఈ ఘటనలో 20 మందికి పైగా గాయాలు అయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్సులు, ఫైర్ సిబ్బంది క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు తరలించాయి.గాయపడ్డవాళ్లలో ఐదుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. మరో 8%-%10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మిగతా వాళ్లకు స్వల్ప గాయాలయ్యాయి.
టాకోలను విక్రయించే ఓ బండిని ఢీకొట్టి, ఆపై క్లబ్ బయట ఉన్న గుంపులోకి వాహనం దూసుకెళ్లినట్లు తెలుస్తోంది. వాహన డ్రైవర్ స్పృహ కోల్పోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అయితే తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించాయని కొందరు చెప్పినప్పటికీ.. పోలీసులు ఎలాంటి ఎలాంటి ధృవీకరణ చేయలేదు.

# రష్యాపై ఈయూ ఆంక్షలు

**యురోపియన్ ద్వంద్వ ప్రమాణాలపై భారత్ ఫైర్ - ఈయూ ఆంక్షలతో నయారా ఎనర్జీపై ఎఫెక్టు**
**జరాత్లోని ఈ రిఫైనరీ ఎగుమతులు తగ్గిపోయే ఛాన్స్ - ఉద్యోగుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారే ముప్పు**



న్యూఢిల్లీ : ఉక్రెయిన్తో యుద్ధంలో ఉన్న రష్యా ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈక్రమంలోనే రష్యా చమురు ఎగుమతులపై తాజాగా మరిన్ని ఆంక్షలను ప్రకటించింది. వీటి ప్రభావం తొలిసారిగా భారత్పైనా పడింది. ఈయూ ఆంక్షలతో గుజరాత్లోని వాదినార్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న నయారా ఎనర్జీ కంపెనీ రిఫైనరీ (చమురు శుద్ధి కర్మాగారం) ప్రతికూలంగా ప్రభావితం కానుంది.
రష్యాకు, నయారా ఎనర్జీకి సంబంధం ఏమిటంటే, ఈ రిఫైనరీలో రష్యా ప్రభుత్వానికి చెందిన రోస్నెఫ్ట్ కంపెనీకి 49.1 శాతం వాటా ఉంది. అందుకే నయారా ఎనర్జీపై ఆంక్షలను విధించామని ఈయూ విదేశాంగ విధానాల విభాగం అధిపతి కాజా కలస్ ఇటీవలే వెల్లడించారు. దీనిపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందించింది. యూరోపియన్ యూనియన్ ఏకపక్షంగా విధించిన ఆంక్షలను అంగీకరించేది లేదని తేల్చి చెప్పింది. చట్టపరమైన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగానే విదేశాల నుంచి భారత్ బాధ్యతాయుతంగా చమురును దిగుమతి చేసుకుంటోందని స్పష్టం చేసింది.

**ఇంధన భద్రతలో ద్వంద్వ ప్రమాణాలను అంగీకరించం**

"ఇంధన భద్రత విషయంలో ఈయూ దేశాల ద్వంద్వ ప్రమాణాలను భారత్ అంగీకరించదు. భారత ప్రజల కనీస అవసరాలను తీర్చేందుకు ఇంధన భద్రతకు భారత ప్రభుత్వం అత్యుత్తమ ప్రాధాన్యం ఇచ్చి తీరుతుంది. ఇంధన వాణిజ్యం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అస్సలు తావు ఉండకూడదని మేం పునరుద్ఘాటిస్తున్నాం" అని పేర్కొంటూ భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఓ ప్రకటన విడుదల చేశారు.
**ఈయూ కొత్త ఆంక్షలు ఏమిటి ?** సంపన్న దేశాల కూటమి జీ7లో లేని దేశాలు రష్యా నుంచి దిగుమతి చేసుకునే ముడి చమురుకు చెల్లించాల్సిన రేటును యూరోపియన్ యూనియన్ (ఈయూ) మరింతగా తగ్గించింది. ఒక బ్యారెల్ రష్యన్ ముడి చమురుకు ప్రస్తుతం 60 డాలర్ల రేటు మాత్రమే ఉంది. దీని కంటే తక్కువ రేటును ఈయూ తాజా ఆంక్షల్లో భాగంగా నిర్దేశించింది. ప్రస్తుతం ఇతర దేశాలు ఒక బ్యారెల్ ముడి చమురును సగటున 69.35 డాలర్లకు విక్రయిస్తున్నాయి. చమురు ఎగుమతులతో రష్యాకు లభించే ఆదాయాన్ని వీలైనంత మేరకు తగ్గించేందుకు ఈవిధమైన ఆంక్షలను ఈయూ అమలు చేస్తోంది.
తాము నిర్దేశించిన తక్కువ రేటుకు రష్యా నుంచి ముడి చమురును కొనే దేశాలకే ఐరోపా దేశాల చమురు రవాణా నౌకలు, బీమా సేవలను వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఈయూ ఇటీవలే స్పష్టం చేసింది. రాడార్కు చిక్కకుండా రష్యా ముడి చమురును రవాణా చేస్తున్న మరో 105 ఆయిల్ ట్యాంకర్ నౌకలను తమ ఆంక్షల జాబితాలో చేర్చామని యూరోపియన్ యూనియన్ వెల్లడించింది. ఇప్పటివరకు ఈవిధమైన మొత్తం 223 రాడార్కు చిక్కని నౌకలపై ఆంక్షలను విధించామని తెలిపింది. దాదాపు 400కుపైగా ఆయిల్ ట్యాంకర్ నౌకలతో విదేశాలకు రష్యా క్రూడ్ ఆయిల్ను ఎగుమతి చేస్తుంటుంది. దాదాపు 223 నౌకలను ఆంక్షల పరిధిలోకి చేర్చడం ద్వారా రష్యా చమురు ఎగుమతులను అడ్డుకునేందుకు ఈయూ యత్నిస్తోంది.
**నయారా ఎనర్జీ రిఫైనరీ నేపథ్యం** వాస్తవానికి గుజరాత్లోని వాదినార్ రిఫైనరీని ఎస్సార్ ఆయిల్ కంపెనీ ఏర్పాటు చేసింది. దీన్ని 2017లో ఎస్సార్ ఆయిల్ కంపెనీ నుంచి రోస్నెఫ్ట్ , ట్రాఫిగురా, యునైటెడ్ క్యాపిటల్ పార్ట్నర్స్ సంయుక్తంగా కొనుగోలు చేశాయి. ఈ డీల్ విలువ 12.9 బిలియన్ డాలర్లు. అనంతరం వాదినార్ రిఫైనరీకి నయారా ఎనర్జీ అనే పేరు పెట్టారు. ఇందులో 49.1 శాతం వాటా రష్యా ప్రభుత్వ కంపెనీ రోస్నెఫ్ట్. ట్రాఫిగురా కంపెనీ స్విట్జర్లాండ్ కేంద్రంగా పనిచేస్తుంటుంది. యునైటెడ్ క్యాపిటల్ పార్ట్నర్స్ అనేది రష్యాకు చెందిన ప్రైవేటు కంపెనీ. నయారా ఎనర్జీ రిఫైనరీ ఏటా 20 మిలియన్ టన్నుల చమురును శుద్ధి చేయగలదు. భారత్లో ఈ రిఫైనరీకి దాదాపు 6,750 పెట్రోల్ పంపులు ఉన్నాయి.
**ఈయూ ఆంక్షలతో పడే ప్రభావమిదీ** నయారా ఎనర్జీ రిఫైనరీలో శుద్ధి చేసే చమురులో ఎక్కువ భాగాన్ని ఐరోపా, ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. ఈ రిఫైనరీ ఆదాయంలో ఎక్కువ భాగం విదేశీ ఎగుమతుల నుంచే లభిస్తుంటుంది. ఈయూ ఆంక్షల కారణంగా నయారా ఎనర్జీ ఎగుమతుల వ్యాపారం దెబ్బతినే అవకాశం ఉంది. దీనివల్ల రిఫైనరీ కార్యకలాపాలు, అందులోని ఉద్యోగుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారొచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రిఫైనరీ నుంచి లాభాలను తీసుకొని రష్యా ప్రభుత్వ కంపెనీ రోస్నెఫ్ట్ వైదొలిగే అవకాశం కూడా లేదు. ఎందుకంటే విదేశాల నుంచి లాభాలను రష్యాకు బదిలీ చేసుకునే ఛాన్స్ లేకుండా ఆర్థిక ఆంక్షలను ఈయూ అమలు చేస్తోంది.

# బెట్టింగ్ యాప్ కేసు..

**గూగుల్, మెటాకు ఈడీ సమన్లు**

న్యూఢిల్లీ : ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు ఎంతో మందిని ఆర్థికంగా కుంగదీసి, చివరికి ప్రాణాలనే బలితీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆన్లైన్ బెట్టింగ్పై చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈ కేసులో తన దర్యాప్తును మరింత వేగంగా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ఈ యాప్ల ప్రమోషన్ ఆరోపణలపై ఈడీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో పెద్ద మలుపు తిరిగింది. టెక్ దిగ్గజాలు గూగుల్ , మెటా కంపెనీలు కూడా ఈడీ సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు ఇతర ఆర్థిక నేరాలకు సంబంధించి దర్యాప్తులో ఉన్న బెట్టింగ్ యాప్ల ప్రచారానికి ఈ రెండు టెక్ సంస్థలు తమ ప్లాట్ఫామ్లలో వేదిక కల్పించాయని ఈడీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 21న విచారణకు హాజరు కావాలని ఈడీ అధికారికంగా నోటీసులిచ్చింది. దీనిపై ఈ రెండు సంస్థలు ఏ విధంగా స్పందిస్తాయన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.





# తెలంగాణకు కరువు నివారణ శుభవార్త - 150 కోట్లతో శాశ్వత పథకం

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో వర్షాధార ప్రాంతాలకు కరువు ఉపశమనం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత చర్యలు చేపడుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించిన వివరాల ప్రకారం, కేంద్ర మార్గదర్శకాలను అనుసరించి 150 కోట్ల రూపాయలతో శాశ్వత ప్రాతిపదికన కరువు నివారణ సహాయ చర్యలు చేపట్టనున్నారు. ఈ పథకం ద్వారా ప్రధానంగా మహబూబ్ నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు చెప్పారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, భూసారాన్ని మెరుగ్గా నిర్వహించడం, నీటి వనరుల సమర్థ వినియోగం, వ్యవసాయానికి తగిన మౌలిక వసతుల కల్పన కోసం అమలు విధానాలపై సమీక్ష జరుగుతున్నట్టు వెల్లడించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రంలో పునరావృత కరువును నివారించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు జిల్లాల వారీగా అవసరాలను గుర్తించి, ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలపై దృష్టి ప్రతీ ఒక్క రైతుకు ప్రయోజనం చేకూరేలా త్వరలో పూర్తి స్థాయి కార్యాచరణను ప్రకటించనున్నట్టు మంత్రి తుమ్మల చెప్పారు.

# ప్రజాస్వామ్యం అంటే దాడులు చేయడమేనా

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రజాస్వామ్యం అంటే దాడులు చేయడమేనా అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతిలో దాడికి గురైన మల్కాజిగిరి కి చెందిన %దీజ% నాయకులను శనివారం మల్కాజిగిరి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముందుగా తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శాసనమండలి లో ప్రతిపక్ష నాయకులు మధుసూదనాచారి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితర బిసి నాయకులు బాధితులు చిన్నా యాదవ్, జగదీష్ గౌడ్, రాధాకృష్ణ యాదవ్, వెంకయ్య, రాములు యాదవ్ ల నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా ? అని ప్రశ్నించారు. ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ పండుగలు జరుపుకోవాలా అని నిలదీశారు. అల్వాల్ లో జరిగిన బోనాల చెక్కుల పంపిణీ అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జరిపిన దాడులతో ప్రజలకు ఏం చెప్పదల్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. తమ వారిపై దాడి చేసి తిరిగి బాధితులపైనే కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. మల్కాజిగిరి బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై ఏం జరిగిందో రాష్ట్రం మొత్తం చూసిందని పేర్కొన్నారు. 40, 50 వాహనాలలో వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే పట్టించుకోలేదన్నారు. పోలీసు వ్యవస్థ, రాష్ట్ర డిజిపి ఎందుకు పట్టించుకోరని ప్రశ్నించారు. రాము యాదవ్ ను చంపేందుకు కుట్ర చేశారని, వందలాది మంది కాంగ్రెస్ నాయకులు పోలీసు స్టేషన్ కు వస్తే అడ్డుకున్న వారు లేరా అన్నారు. రౌడీయిజం, గూండాయిజం ఈ రాష్ట్రానికి అవసరమా అన్నారు. రాష్ట్రంలో బిసి లపై ఎక్కడా దాడులు జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రాజకీయాలలో గెలుపు, ఓటములు సహజమని అన్నారు. ఎంతో ప్రశాంతంగా ఉన్న మల్కాజిగిరి లో ఇలాంటి ఘటనలు దురదృష్టకరం అన్నారు. ఇక ముందు ఇలాంటి ఘటనలను సహించబోమని హెచ్చరించారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. బోనాల పండుగకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం ప్రారంభించింది కెసిఆర్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. దుర్భాషలాడటం, దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో సరైన విధానం కాదన్నారు. ముఖ్యమంత్రి వేదికలపై మాట్లాడుతున్న భాష సరిగా లేదని, అదే భాష ను మీ పార్టీ నాయకులు వాడుతున్నారని ధ్వజమెత్తారు. అధికారం శాశ్వతం అని, మేము ఇలాగే ఉంటామంటే వ్యవస్థలు ఎందుకు అని ప్రశ్నించారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఇలాంటివి ఎప్పుడైనా జరిగాయా, కొత్త సాంప్రదాయాలకు కాంగ్రెస్ పార్టీ తెరతీసిందని అన్నారు. తాము అధికారంలో ఉండగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల ఇండ్లపై ఏ రోజైనా దాడి చేసిన సందర్భాలు ఉన్నాయా అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అరాచకాలు మితిమీరిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. తమ విధానాలను మార్చుకోకుంటే దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదం ఉందనే విషయాన్ని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలని చెప్పారు. ప్రభుత్వం, పోలీసులు ఇప్పటికైనా దాడులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రమోటర్ ఆధారిత సంస్థల

## వృద్ధికి ఎవర్ఫ్లరిష్ అడ్వైజర్స్ మద్దతు



హైదరాబాద్ – తెలంగాణ ఇప్పటికే పారిశ్రామిక, వ్యవస్థాపక వృద్ధికి జాతీయ శక్తి కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. తెలంగాణ స్థూల జాతీయోత్పత్తి రూ.16.12 లక్షల కోట్లకు చేరుకోగా, ఇది జాతీయ సగటును మించి 10.1 రేటుతో పెరుగుతుందని ఐటి మరియు పరిశ్రమల మంత్రి డి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

హైదరాబాద్ ఒక్కటే 2030 నాటికి 100 బిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారాన్ని సృష్టించేలా అభివృద్ధి వృద్ధి చెందనుంది. ఇది తెలంగాణ ప్రభుత్వ లైఫ్ సైన్సెస్ నివేదికలో పేర్కొన్న అంచనాల ప్రకారం 13 బిలియన్ల అమెరికన్ డాలర్ల (2020) నుంచి వృద్ధి చెందోతంది. రాష్ట్ర తలసరి ఆదాయం జాతీయ సగటు కన్నా దాదాపు 1.8 రెట్లు ఎక్కువతో రూ.3.79 లక్షలుగా ఉంది. గత 18 నెలల్లోనే, రాష్ట్రం రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించింది. ఈ వేగవంతమైన మార్పుకు ప్రమోటర్ ఆధారిత సంస్థలు– ముఖ్యంగా చిన్న, మధ్యతరహా సంస్థలు , మధ్య తరహా వ్యాపారాలు– ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, గ్రీన్ ఎనర్జీ, ఐటీ హార్డ్వేర్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు అధునాతన తయారీ వంటి రంగాలలో విస్తరించి ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వ వ్యాపార అనుకూల విధానాలు, అధునాతన మౌలిక సదుపాయాలు, శ్రామిక శక్తి సామర్థ్యాలు భారతదేశ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్స్లో వరుసగా ఆరేళ్లు అగ్రస్థానాలను దక్కించుకున్నాయి.

సచిన్ జైన్, రామ్నిష్ గైక్వాడ్, అరవింద్ రాణా కలిసి నెలకొల్పిన ఎవర్ఫ్లరిష్ అడ్వైజర్స్, ప్రమోటర్ నేతృత్వంలోని వ్యాపారాలకు వ్యూహాత్మక పరివర్తన భాగస్వామిగా తనను తాను నిలబెట్టుకుంది. "తెలంగాణ పారిశ్రామిక విప్లవం నిజమైనది, కానీ ఈ ఊపును కొనసాగించేందుకు ప్రమోటర్ నేతృత్వంలోని వ్యాపారాలు ఎంత బాగా అభివృద్ధి చెందుతాయో దానిపై ఆధారపడి ఉంటుంది" అని ఎవర్ఫ్లరిష్ అడ్వైజర్స్ సహ వ్యవస్థాపకుడు సచిన్ జైన్ తెలిపారు. "కంపెనీల ఆదాయాలను 30–50% పెంచడం, వర్కింగ్ క్యాపిటల్ సైకిల్స్ తగ్గించడం, ఐపీఓ లు, ప్రపంచ విస్తరణకు వాటిని సిద్ధం చేసే సమ్మతి, పాలనా వ్యవస్థలను పొందుపరచడం మేము చూశాము" అని పేర్కొన్నారు."సుస్థిర తయారీ పర్యావరణానికి మంచిది మాత్రమే కాదు – ఇది గొప్ప వ్యాపారం" అని డైరెక్టర్ ప్రవీణ్ గొట్టుముక్కల తెలిపారు. "మా కార్బన్ డయాక్సైడ్–క్యాప్చర్, వ్యవసాయ–వ్యర్థాల మార్పిడి నమూనా రైతులకు 80 మిలియన్ డాలర్లకు పైగా విలువను ఉత్పత్తి చేస్తూ, ప్రపంచ భాగస్వామ్యాలకు తలుపులు తెరిచింది" అని వెల్లడించారు.

# బీటెక్ సీట్లు ఫస్ట్ ఫేజ్‌లోనే 93 శాతం భర్తీ..!!

- రాష్ట్రవ్యాప్తంగా 77,561 మందికి అలాట్మెంట్
- అత్యధికంగా సీఎస్ఈలో 57,042 సీట్లు పూర్తి
- 82 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ
- విద్యార్థులు కాలేజీల్లో రిపోర్ట్ చేసేందుకు ఈ నెల 22 వరకు చాన్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో బీటెక్ ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్మెంట్ ప్రక్రియ పూర్తయింది. టీజీ ఎప్ సెట్ తొలి విడత సీట్ల కేటాయింపులోనే 93.3 శాతం భర్తీ అయ్యాయి. ఈ వివరాలను శుక్రవారం టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 172 ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా, వాటిలో 83,054 కన్వీనర్ కోటా సీట్లు ఉన్నాయి. 95,256 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్కు హాజరుకాగా, వారిలో 94,354 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వాళ్లంతా 59,31,279 వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకు శుక్రవారం సీట్ల కేటాయింపు పూర్తి చేశారు. మొత్తం 83,054 సీట్లకు గాను 77,561 మందికి సీట్లు అలాట్ చేశారు. వీరిలో 6,083 మందికి ఈడబ్ల్యూఎస్ కోటాలో సీట్లు కేటాయించారు. మరో 5,493 సీట్లు ఖాళీగా ఉన్నాయి. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన 16,793 మందికి సీట్లు కేటాయించలేదు. మొత్తం 82 కాలేజీల్లో వందశాతం సీట్లు నిండగా.. వాటిల్లో ఆరు గవర్నమెంట్ కాలేజీలు ఉన్నాయి.

సీట్లు వచ్చిన విద్యార్థులు ఈ నెల 22లోగా వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని అధికారులు సూచించారు. కాగా, ఎన్సీసీ, స్పోర్ట్స్ కోటా సీట్లను తర్వాత కేటాయించనున్నారు.

సీఎస్ఈకి ఫుల్ డిమాండ్

సీఎస్ఈ, దాని అనుబంధ బ్రాంచ్లకు ఫుల్ డిమాండ్ నెలకొన్నది. ఆయా కోర్సుల్లో 58,742 సీట్లు ఉండగా.. 57,042 సీట్లు అలాట్ అయ్యాయి. కేవలం 1,700 సీట్లు మాత్రమే మిగిలాయి. మొత్తం 17 బ్రాంచులకు గాను ఆరు బ్రాంచుల్లో వందశాతం సీట్లు నిండాయి. రెండు, మూడు బ్రాంచులు మినహా మిగిలిన అన్నీ కూడా 90 శాతానికి పైగా సీట్లు నిండాయి. ట్రిపుల్ ఈ, దాని అనుబంధ బ్రాంచుల్లో 16,112 సీట్లు ఉంటే 14,054 (87.23%) సీట్లు నిండాయి. సివిల్, మెకానికల్ తదితర బ్రాంచుల్లో 7,100 సీట్లు ఉంటే 5,632 (79.32%) నిండాయి. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1,100 సీట్లుంటే 833 విద్యార్థులకు కేటాయించారు.

మాక్ అలాట్మెంట్ సక్సెస్

రాష్ట్రంలో తొలిసారిగా మాక్ సీట్ల అలాట్మెంట్ విధానం తీసుకొచ్చారు. ఈ నెల 12న 77,154 మందికి సీట్లు కేటాయించారు. ఆ తర్వాత రెండ్రోజుల పాటు వెబ్ ఆప్షన్ల మార్పునకు చాన్స్ ఇవ్వగా.. 44,553 మంది ఆప్షన్లు మార్చుకున్నారు. దీంతో 36,544 మందికి మాక్ అలకేషన్లో వచ్చిన కాలేజీలు, బ్రాంచులు మారాయి. ఇది విద్యార్థులకు ఉపయోగకరంగా మారింది.



ఇంజనీరింగ్ సీట్ల వివరాలివీ

| సంస్థ | కాలేజీలు | సీట్లు | భర్తీ | ఖాళీ | భర్తీ శాతం |
|---|---|---|---|---|---|
| గవర్నమెంట్ కాలేజీలు | 01 (కోస్గి) | 195 | 94 | 101 | 48.2 |
| ప్రభుత్వ వర్సిటీలు | 20 | 6,108 | 5,151 | 957 | 84.3 |
| ప్రైవేటు వర్సిటీలు | 2 | 1,367 | 1,357 | 10 | 99.2 |
| ప్రైవేటు కాలేజీలు | 149 | 75,384 | 70,959 | 4,425 | 94.1 |

# అప్రమత్తంగా ఉండండి

## అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యల కోసం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్లో కురుస్తున్న వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాలు, ఇతర ప్రాంతాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు, ఇతర విభాగాలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వర్షం కారణంగా సమస్యలు తలెత్తే ప్రాంతాల నుంచి ఫిర్యాదు వచ్చినప్పుడు వెంటనే స్పందించి తగిన సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# జులై 19న కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి మరో కొత్త రైలు సర్వీస్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రజలకు.. ముఖ్యంగా రైలు ప్రయాణికులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనుల కారణంగా చాలా రైళ్లు ప్రస్తుతం కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమవుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కాచిగూడ నుంచి రాజస్థాన్లోని జోధ్పూర్కు ఒక సరికొత్త రైలు సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కొత్త రైలును అత్యాధునిక ఎల్హెచ్బీ (బోగీలతో నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఎల్హెచ్బీ బోగీలు సాధారణ బోగీల కంటే సురక్షితమైనవి, సౌకర్యవంతమైనవిగా ఉంటాయి. అంతే కాకుండా.. ఇవి అత్యంత వేగంగా ప్రయాణించగలవు. సాధారణ రైల్లో గమ్యస్థానానికి 2 గంటలు పట్టే సమయం ఇక్కడ ఈ ట్రైన్లో మాత్రం గంటన్నరలో వెళ్లిపోవచ్చు. ఈ రైలులో 7 స్లీపర్ కోచ్లు, 7 థర్డ్ ఏసీ బోగీలు, 2 సెకండ్ ఏసీ బోగీలు, 4 జనరల్ బోగీలు, ఒకటి చొప్పున లగేజీ, దివ్యాంగుల కంపార్ట్మెంట్లు సహా మొత్తం 22 బోగీలు ఉంటాయి. ఇది ప్రయాణికులకు అన్ని వర్గాల వారికి అనుకూలమైన ప్రయాణాన్ని అందిస్తుంది. ఈ కొత్త సర్వీస్ను జూలై 19, 2025న కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రారంభం రోజున ఈ రైలు ప్రత్యేక సర్వీస్గా నడిచి.. ఆ తర్వాత జూలై 20, 2025 నుంచి రెగ్యులర్గా సేవలు అందించనుంది. ఈ ఎక్స్ప్రెస్ రైలు వారం మొత్తం నడుస్తుంది. ప్రతిరోజూ రాత్రి 11:50 గంటలకు కాచిగూడ రైల్వే స్టేషన్ (రైలు నంబర్ 17605) నుంచి బయలుదేరి, నిజామాబాద్–ముద్కేడ్–నాందేడ్–పూర్ణ–అకోలా–ఇటార్సీ–ఉజ్జయిని–అజ్మేర్ మీదుగా జోధ్పూర్లోని భగత్ కీ కోఠీ స్టేషన్కు చేరుకుంటుంది. ఈ కొత్త రైలు మార్గం తెలంగాణ.. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల గుండా వెళుతుంది. ఈ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రాజస్థాన్లోని పర్యాటక ప్రాంతాలకు, ఇతర నగరాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుంది. సికింద్రాబాద్ స్టేషన్లోని ప్లాట్ఫారాలు, ఇతర మౌలిక సదుపాయాల విస్తరణ పనులు జరుగుతున్నందున.. ప్రస్తుతం కాచిగూడ స్టేషన్కు ప్రాముఖ్యత పెరుగుతోంది.

# బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణ రాష్టానికి తీవ్ర అన్యాయం

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిశోర్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్టానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిశోర్ గౌడ్ అన్నారు. అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడం కోసం తెలంగాణ విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఈరోజు కాచిగూడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నారాయణగూడ లోని వివిధ కళాశాలల్లో విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేసి వారికి బనకచెర్ల ప్రాజెక్టు వల్ల జరిగే అన్యాయం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో కాలేశ్వరం లాంటి అద్భుతమైన ప్రాజెక్టును కట్టి బీడు పడిపోయిన భూములను పచ్చటి పైరులుగా తీర్చిదిద్దడం జరిగిందని దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అధికంగా ధాన్యాన్ని పండించి చరిత్రలో నిలిచిపోయిందని.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో రేవంత్ రెడ్డి గారు తన గురువు చంద్రబాబు నాయుడుకు వత్తాసు పలుకుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టానికి మేలు చేస్తూ తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేసే విధంగా అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు అడ్డు చెప్పకుండా గురు భక్తి ప్రదర్శిస్తున్నారని అన్నారు .

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బనకచర్ల ప్రాజెక్టుకు అడ్డుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రాజెక్టును అడ్డుకోవాలని లేనిపక్షంలో తెలంగాణ రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాహుల్ ,యాద క్రాంతి, విశాల్, అద్వైత్ ,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన రైలు ప్రారంభించిన కేంద్ర మంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రైల్వే, సమాచార అండ్ ప్రసార, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి న హైదరాబాద్ (కాచిగూడ) నుండి జోధ్పూర్ (భగత్ కీ కోఠి) వరకు నూతన ఎక్స్ప్రెస్ రైలు ను కాచిగూడ రైల్వే స్టేషన్ నుండి శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు , ఇతర ప్రముఖులు మరియు ప్రజా ప్రతినిధుల సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవబీ హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, హైదరాబాద్ నుండి జోధ్పూర్కు రోజువారీ రైలు నడపడం హైదరాబాద్లో నివసిస్తున్న రాజస్థానీ సమాజం యొక్క చిరకాల స్వప్నమని అన్నారు. గతంలో, పరిమితుల కారణంగా రైలును ప్రారంభించలేకపోయామని, అయితే, గౌరవ ప్రధానమంత్రి నాయకత్వంలో, దేశవ్యాప్తంగా రైలు మౌలిక సదుపాయాలు గణనీయంగా పెరిగాయని, కొత్త ట్రాక్ల నిర్మాణం, కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణం మరియు సామర్థ్యం పెరగడం వల్ల హైదరాబాద్ నుండి జోధ్పూర్కు ఈ ప్రత్యక్ష రోజువారీ సేవ నడపడానికి వీలు కలిగిందని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు గౌరవ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ల దిశానిర్దేశం మార్గదర్శకత్వంలో, హైదరాబాద్ నుండి జోధ్పూర్కు రోజువారీ రైలు కోసం రాజస్థానీ సమాజం యొక్క చిరకాల కల నెరవేరిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి దార్శనిక నాయకత్వంలో, తెలంగాణ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి అపూర్వమైన వృద్ధిని సాధించిందని ఆయన పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నామని, వీటిలో బేగంపేట, వరంగల్, కరీంనగర్ అమృత్ స్టేషన్లను ఇటీవల ప్రధానమంత్రి ప్రారంభించారని తెలిపారు. అంతేకాకుండా, తెలంగాణ రైలు నెట్వర్క్లో 100శాతం విద్యుదీకరణ జరిగిందని ఆయన పేర్కొన్నారు. కొత్త చర్లపల్లి స్టేషన్ను అత్యాధునిక ప్రయాణ సౌకర్యాలతో అభివృద్ధి చేసి, ఇటీవలే ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, హైదరాబాద్ నుండి జోధ్పూర్కు రోజువారీ రైలు నడపడం హైదరాబాద్లో నివసిస్తున్న రాజస్థానీ సమాజం యొక్క చిరకాల స్వప్నమని అన్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు గౌరవ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ల దిశానిర్దేశం మార్గదర్శకత్వంలో, హైదరాబాద్ నుండి జోధ్పూర్కు రోజువారీ రైలు కోసం రాజస్థానీ సమాజం యొక్క చిరకాల కల నెరవేరిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి దార్శనిక నాయకత్వంలో, తెలంగాణ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి అపూర్వమైన వృద్ధిని సాధించిందని ఆయన పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నామని, వీటిలో బేగంపేట, వరంగల్, కరీంనగర్ అమృత్ స్టేషన్లను ఇటీవల ప్రధానమంత్రి ప్రారంభించారని తెలిపారు. అంతేకాకుండా, తెలంగాణ రైలు నెట్వర్క్లో 100శాతం విద్యుదీకరణ జరిగిందని ఆయన పేర్కొన్నారు. కొత్త చర్లపల్లి స్టేషన్ను అత్యాధునిక ప్రయాణ సౌకర్యాలతో అభివృద్ధి చేసి, ఇటీవలే ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. సికింద్రాబాద్ పునరాభివృద్ధికై రూ.720 కోట్లతో చేపట్టిన ప్రాజెక్ట్ పని వచ్చే ఏడాది పూర్తవుతుందని ఆయన తెలిపారు. ముందుగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగతోపన్యాసం చేశారు.


# ముంపు ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పర్యటన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరోవైపు, హైడ్రా కమిషనర్ రంగనాథ్ నీట మునిగిన ప్రాంతాల్లో పర్యటించారు. ప్యాట్నీ నాలా వద్ద నీట మునిగిన ప్రాంతంలో డీఆర్ఎఫ్ పడవ సాయంతో స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రంగనాథ్ స్వయంగా పడవలో వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. హైదరాబాద్లో కురుస్తున్న వర్షానికి హుస్సేన్ సాగర్కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 514 అడుగులు కాగా, ప్రస్తుతం 513 అడుగులకు చేరింది. భారీ వర్షానికి భాగ్యనగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. డీఆర్ఎఫ్, హైడ్రా, అగ్నిమాపక, ట్రాఫిక్ సిబ్బంది బోట్ల సాయంతో స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ కావడంతో ట్రాఫిక్ పోలీసులు వాటిని క్లియర్ చేస్తున్నారు. నగరంలో ఈరోజు కురిసిన వర్షానికి పలు ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మారేడ్పల్లి పికెట్ ప్రాంతంలో 11.28 సెంటీమీటర్ల వర్షం, మారేడ్పల్లి, బాలానగర్, బండ్లగూడ, ముషీరాబాద్లో 11 సెంటీమీటర్లు, బోయినపల్లిలో 11.10, నాచారంలో 10.05, ఉప్పల్, మల్కాజ్గిరిలలో 10, ఓయూలో 8.95, జవహర్ నగర్లో 8, కూకట్పల్లిలో 7.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

# రేవంత్ రెడ్డి హిడెన్ ఎజెండాతో పని చేస్తున్నారు

## మండలి విపక్ష నేత మధుసూదనాచారి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పాలన చేస్తున్నారా లేక ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారా అనేది అర్థం కావడం లేదని శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసుదనాచారి అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళితే బొంకులు, హైదరాబాద్లో ఉంటే రంకులు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

శుక్రవారం తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి శ్వేతపత్రాల సామ్రాట్ అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి అయ్యాక శ్వేతపత్రాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను బలి చేయడానికే ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సమావేశంలో బనకచర్ల అంశం రాలేదని అబద్ధాలు చెప్పారని, అయినా అడ్డంగా దొరకడం ముఖ్యమంత్రికి కొత్తేమీ కాదని ఎద్దేవా చేశారు.

రేవంత్ రెడ్డి రహస్య ఎజెండాతో పని చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని నిరుద్యోగులు ఓటు వేస్తే, వారిని కూడా మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారిపోయాయని తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని అన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడిని ఖండించిన

## రిటైర్డ్ డిజి పూర్ణచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై జాగృతి కార్యకర్తలు దాడి చేసి విధ్వంసం సృష్టించడం అరాచకమని మాజీ డీజీ పూర్ణచంద్ర రావు అన్నారు. శనివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసి సంఘీబావం తెలిపారు. అనంతరం మల్లన్న తాను రాసిన రెండు పుస్తకాలను పూర్ణచందర్ రావు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ సమన్వయ కర్త వట్టె జానయ్య యాదవ్, తెలంగాణ బిసి పొలిటికల్ జె.ఏ సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, బిసి సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణలో బోనాల జాతర



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం బోనాల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు. ఈ సంప్రదాయ పండుగ సందర్భంగా ఈ నెల 21న (సోమవారం) రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సెలవు ప్రకటించారు. స్కూళు ్ల, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడనున్నాయి. ఈ సెలవు రాష్ట్ర ప్రజలకు ఉత్సవాల్లో పాల్గొనేందుకు, సంప్రదాయ ఆచారాలను ఆనందంగా జరుపుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో బోనాల పండుగ వేడుకలు మరింత ఘనంగా జరుగుతాయి. ఈ సందర్భంగా సోమవారం మద్యం షాపులు కూడా మూతపడనున్నాయి, దీంతో ఉత్సవ శోభ మరింత పెరుగనుంది. ఆదివారం సెలవుతో కలిపి వరుసగా రెండు రోజులు సెలవులు రావడం వల్ల ప్రజలు కుటుంబంతో కలిసి ఈ పండుగను ఆనందంగా జరుపుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బోనాల జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే ఉత్సవం. ఈ పండుగలో భక్తులు దేవతలకు బోనం సమర్పించి, ఊరేగింపులతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ సెలవు రోజు రాష్ట్రంలో ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉరకలేస్తుంది. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని సంప్రదాయ ఆచారాలను పాటిస్తూ, కుటుంబ సమేతంగా ఆనందోత్సవాల్లో మునిగిపోనున్నారు.



## బీసీ బిల్లుకు కేంద్రం ఆమోదం

# లభించేనా?

### రిజర్వేషన్ల అమలుకు న్యాయస్థానాల మద్దతు సాధ్యమేనా?

### రాజ్యాంగ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత

**తెలంగాణ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్ల రాజకీయం కొనసాగుతోంది. ఈ పార్టీ ఆ పార్టీ అన్నా తేడా లేకుండా ఏ పార్టీని పలకరించినా బీసీ రిజర్వేషన్ల అంశంపైనే మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం శాసనసభ, శాసనమండలిలో బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయన్న ఆశ అందరిలో కనిపిస్తోంది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి అయినట్లు కాలేదు. గవర్నర్ ఆమోదించిన తర్వాత రాష్ట్రపతికి ఆ బిల్లులు పంపబడ్డాయని సమాచారం. ఇది సామాజిక న్యాయ దిశగా ఒక చారిత్రక ముందడుగు. అయితే చట్టం చేయడమే కాదు దాన్ని సమర్ధవంతంగా, న్యాయపరంగా, పారదర్శకంగా అమలుఅయ్యేలా చూడటం ఒక పెను సవాలని చెప్పక తప్పదు.**



కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహూల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రెస్కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేన్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.

**బీసీ ఉచ్చులో బీజేపీ ఇరుక్కుంటుందా..?**

తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనె తుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్లయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ రిజర్వేషన్ల బిల్లు ఎందాక ముందుకు సాగి ఆచరణలోకి వస్తుందో మాత్రం వేచి చూడాలి.

**ప్రస్తుతం ప్రజల్లో ముఖ్యమైన సందేహాలు:**

1. 42% రిజర్వేషన్లు ఎప్పటి నుంచి అమలవుతాయి?
2. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవే వర్తిస్తాయా? లేక పాత 21% కోటా కొనసాగుతుందా?
3. ప్రభుత్వం నిర్ణయించిన శాతానికి గణాంక ఆధారాలేమిటి?

ఈ ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పష్టమైన, అధికారిక సమాధానాలు లేవు. దీనివల్ల ప్రజల్లో అనిశ్చితి పెరిగింది. ఎన్నికల హామీగానే ఈ చట్టం మిగలకూడదు. అమలులోకి తెచ్చే విధానాలు చక్కగా రూపొందించాలి.

**రిజర్వేషన్లకు రాజ్యాంగ మద్దతు – స్పష్టమైన నిబంధనలు**

42% బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కేవలం రాజకీయ నిర్ణయం ద్వారా కాదు %–% రాజ్యాంగం ద్వారా గట్టి పునాది ఉంది. భారత రాజ్యాంగంలోని ఈ నిబంధనలు రిజర్వేషన్లకు బలమైన మద్దతునిస్తాయి:

**—ఆర్టికల్ 15(4):** సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. విద్యారంగంలో బీసీలకు ఇది చట్టబద్ధమైన స్థానం కల్పిస్తుంది.

**—ఆర్టికల్ 16(4):** ప్రాతినిధ్యంలో లేమి మరియు రాజకీయ వెనుకబాటుతనం ఉన్న వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించవచ్చని చెబుతుంది. ఇది ఉద్యోగ రంగంలో సామాజిక న్యాయం నిలబెట్టే సాధనం.

**—ఆర్టికల్ 243డీ(6):** గ్రామస్థాయి స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తుంది.

**—ఆర్టికల్ 243టి(6):** మున్సిపల్ సంస్థలలో (పట్టణ పాలక వ్యవస్థ) బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు మార్గం చూపుతుంది.

ఈ నాలుగు నిబంధనలు కలిపి చూస్తే %–% విద్య, ఉద్యోగం, గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి పాలన వరకు బీసీలకు రాజ్యాంగ పరిరక్షణ కల్పిస్తున్నాయని స్పష్టంగా తెలుస్తుంది.

**సుప్రీంకోర్టు తీర్పులు – మూడో పరీక్ష లు తప్పనిసరి**

డా. కె. కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2010) కేసులో సుప్రీంకోర్టు స్థానిక సంస్థల రిజర్వేషన్ల కోసం మూడు ప్రమాణాలు నిర్దేశించింది.

1. సమకాలీన గణాంకాల ఆధారంగా అధ్యయనం
2. ప్రాతినిధ్యంలో లేమి రాజకీయ వెనుకబాటుతనం ఉన్న వర్గాల గుర్తింపు
3. రిజర్వేషన్ల మొత్తం 50% లోపే పరిమితం ఈ మూడు లేకుండా ఇచ్చే రిజర్వేషన్లు కోర్టుల్లో నిలబడవు. ఇది న్యాయ పరిరక్షణకు పునాది లాంటిది.

**వికాస్ కిషన్‌రావు వర్సెస్ గవాలి** : డేటా లేకుంటే రిజర్వేషన్లు నిలవవు. మహారాష్ట్ర ప్రభుత్వం 27% బీసీ రిజర్వేషన్ కల్పించగా %–% సుప్రీంకోర్టు గ్రిపుల్ టెస్ట్ పాటించలేదని పేర్కొంటూ రద్దు చేసింది. కమిషన్ నివేదికల లేకపోవడం, గణాంకాల లోటు ప్రధాన కారణాలు

,

**ఇక్కడ కోర్టు స్పష్టంగా గుర్తు చేసిన అంశం:** ప్రాతినిధ్యంలో లేమి, రాజకీయ వెనుకబాటుతనం నిరూపించకపోతే ు రిజర్వేషన్ నిలవదు.తెలంగాణకు ఇది హెచ్చరికలా మారాలి. కోయెలో వర్సెస్ తమిళనాడు 9వ షెడ్యూల్ కి న్యాయ పరిమితులు ఈ చారిత్రక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పింది.



“9వ షెడ్యూల్లో చేర్చిన చట్టాలూ న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయి. అవి ప్రాథమిక హక్కులు లేదా రాజ్యాంగ నిర్మాణ మూల సూత్రాలను ఉల్లంఘిస్తే కోర్టు తిరస్కరించగలదు.

అంటే తెలంగాణ ప్రభుత్వం 42% బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలనుకున్నా %–%దానికి డేటా ఆధారంగా, న్యాయసామర్థ్యంతో, ప్రజల మద్దతుతో ఉండాల్సిందే. ఈ తీర్పుతో 42% రిజర్వేషన్ల అమలు సాధ్యం కాదు అనడం కాదు ుసరైన పద్ధతులు ఉంటే, సాధ్యమే అని చట్టపరంగా అవకాశాన్ని చూపుతోంది.

**కౌన్సెల్ ఫర్ సివిల్ లిబర్టీస్ వర్సెస్ బీహార** : గణాంక ఆధారాలపై స్పష్టత ఇచ్చింది. ఈ తీర్పు ప్రకారం: సమకాలీన సమాచారం తప్పనిసరి. లేకుంటే రిజర్వేషన్ చట్టబద్ధత కోల్పోతుంది. ఇది మరొకసారి గుర్తు చేస్తుంది %–% ఒక్క మాటలో చెప్పాలంటే, డేటా లేకుండా రిజర్వేషన్ నిలవదు.


**కుల గణన – పారదర్శకత అవసరం**

ప్రస్తుతం ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విశ్లేషణ జరుగుతోందని సమాచారం. కానీ ు ప్రభుత్వం ఇప్పటివరకు:, కమిటీ సభ్యుల వివరాలు, విశ్లేషణా పద్ధతులు, కమిటీ అధికారిక స్థితి ఏదీ బహిరంగంగా ప్రకటించలేదు. ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. ప్రజల సమాచారం రాజ్యాంగ హక్కు. ప్రభుత్వం ఈ విషయాన్ని గౌరవించాలి.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181.**

---

## న్యాయ సలహా కోరిన గవర్నర్



బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ పై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ న్యాయ సలహా కోరినట్టు సమాచారం. స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్ ను ప్రస్తుతం ఉన్న 29% నుండి 42%కి పెంచే లక్ష్యంతో బిసి రిజర్వేషన్ బిల్లును రూపొందించగా మార్చి 17న అసెంబ్లీలో ఆమోదం పొందింది. అనంతరం ఈ బిల్లును చట్టం చేసేందుకు పార్లమెంటుకు పంపగా అక్కడ మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన క్రమంలో ఈ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చేందుకు సిద్ధం అయింది. బీసీ రిజర్వేషన్ బిల్లును ఇప్పటికే గవర్నర్ కు పంపినప్పటికీ, ఆయన ఇంకా ఆమోదం తెలపలేదు. దీనిపై గవర్నర్ న్యాయ సలహా కోరారు. ఈ క్రమంలో ఈ ఆర్డినెన్స్ ఆమోదానికి మరింత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

---

### స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు

## అమలు చేయకపోతే యుద్ధమే



స్థానిక సంస్థలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం గా ఉండాలని ఆర్ కృష్ణయ్య బీసీ లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టింది కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రంలోని ప్రతి సభలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారు. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది 73 74 వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 డి 6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది కావున అసెంబ్లి చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు అయితే న్యాయ నిపుణులతో చర్చించి ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు ఈ డబ్ల్యూ కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే గెలిచే అవకాశం ఉంది చట్ట ప్రకారమైన న్యాయప్రకారములను రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది వెంటనే జియో తీసి ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఒకవేళ యేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు బీసీ సంఘాలు చూసుకుంటారు ప్రజా ఉద్యమాల ద్వారా తాడోపేడో తేలుస్తాం కావున తమరు వెంటనే జీవో తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

---

## ప్రభుత్వానికిమార్గాలు

1. బీసీ కమిషన్, డెడికేటెడ్ కమిషన్, నిపుణుల నివేదికలు %–% రాజ్యాంగ ప్రక్రియకు, న్యాయ సమీక్షకు సిద్ధంగా ఉండేలా సమన్వయంగా రూపొందించాలి
2. కుల గణనలో ఏఐ తో పాటు సామాజిక శాస్త్రవేత్తలు, గణాంక నిపుణుల సహకారం తీసుకోవాలి
3. న్యాయ నిపుణులతో ముందస్తు చర్చలు జరిపి వ్యాజ్యాలకు వ్యూహం సిద్ధం చేయాలి
4. 42% అమలుకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాలు లు జారీ చేసి, అమలుశకం స్పష్టంగా ప్రకటించాలి
5. నివేదికలు, గణాంకాలు పారదర్శకంగా ప్రజలతో పంచుకోవాలి
నిజమైన ప్రజాస్వామ్యం అంటే ు గోప్యత కాకుండా, ప్రజలతో స్పష్టంగా వ్యవహరించడం
6. రాష్ట్రపతి ఆమోదం తర్వాత వెంటనే అమలుకు కార్యాచరణ రూపొందించి స్థానిక సంస్థల ఎన్నికల ముందే అమలు ప్రారంభించాలిఇది చరిత్రలో నిలిచిపోయే సామాజిక న్యాయ విజయంగా మారుతుంది.

# నాలుగో టెస్ట్ శుభ్‌మన్ గిల్‌కు పరీక్షే: చాపెల్



ఇంటర్నెట్ డెస్క్: ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా జులై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ మధ్య నాలుగో మ్యాచ్ మొదలుకానుంది. ఈ మ్యాచ్‌కు అత్యంత కీలకం. ఇందులో ఓడినా లేదా మ్యాచ్ డ్రా అయినా ఇంగ్లాండ్ గడ్డపై సిరీస్ గెలిచే అవకాశాన్ని టీమ్‌ఇండియా చేజార్చుకుంటుంది. ప్రస్తుతం సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకబడి ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆసీస్ మాజీ క్రికెటర్, భారత మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్ నాలుగో మ్యాచ్ గురించి ఓ క్రీడావార్త సంస్థకు కాలమ్ రాశాడు. శుభ్‌మన్ గిల్ కు మాంచెస్టర్ టెస్టు రూపంలో అతిపెద్ద పరీక్షను ఎదుర్కొనబోతున్నాడని చాపెల్ అన్నాడు. ఈ మ్యాచ్ శుభ్‌మన్‌కు బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గానూ కఠిన సవాలు అని పేర్కొన్నాడు.'గిల్ కెప్టెన్‌గా ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నాడు. అతను భావోద్వేగాలను ప్రదర్శిస్తున్నాడు. కానీ, టైమ్‌లైన్ ఉదారంగా లేదు. నిజానికి, లార్డ్స్‌లో మైదానంలో గిల్ వ్యవహరించిన తీరు చూడటానికి బాగుంది. సమయం వృథా చేయడం గురించి జాక్ క్రాలీపై స్లెడ్జింగ్ చేశారు. కానీ, మ్యాచ్‌ల్లో విజయం సాధించినప్పుడు మాత్రమే ఇలాంటివి అర్థవంతంగా ఉంటాయి. బాగా మాట్లాడేవారు గొప్ప కెప్టెన్లుగా మారతారు. గిల్ కూడా చాలా త్వరగా వారిలో ఒకరిగా మారాలి. సాధన చేస్తున్నప్పుడు, ఆట మధ్యలో, విరామ సమయంలో డ్రెస్సింగ్ రూమ్‌లో స్పష్టంగా, ప్రశాంతంగా మాట్లాడాలి. గిల్ ప్రతి మ్యాచ్‌లో పరుగులు చేయలేడు. అతను జట్టు వాతావరణాన్ని ఉల్లాసంగా ఉంచుతూ ఆటగాళ్లను ప్రోత్సహించే విధంగా వారికి నమ్మకాన్ని కలిగించే విధంగా మాట్లాడటం నేర్చుకోవాలి' అని చాపెల్ వివరించాడు.రవీంద్ర జడేజా పోరాటంతో లార్డ్స్ టెస్టులో భారత్ చివరి వరకు పోరాడి ఓడింది. అయితే, ఈ మ్యాచ్‌లో జడేజా రిస్క్ తీసుకోవాల్సిందని చాపెల్ అభిప్రాయపడ్డాడు. 'బంతులను వదిలేస్తూ సింగిల్స్ తీస్తే ఎలా.. గెలవాల్సిన మ్యాచ్‌లో ఇలా ఎవరైనా ఆడతారా? 'టెయిలెండర్లు నీకు మద్దతుగా మాత్రమే నిలవగలరు. నువ్వే ఈ మ్యాచ్ గెలిపించాలి' అని డ్రెస్సింగ్ రూమ్ నుంచి జడేజాకు సందేశం పంపాల్సింది' అని వ్యాఖ్యానించాడు.

# అప్పుడే పాక్‌తో మ్యాచులా?..




జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి ( ఘటన తర్వాత ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌తో పలు ద్వైపాక్షిక, ఇతర సంబంధాలను భారత్ తెంచుకున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీకి బీసీసీఐ అనుమతించడాన్ని శివసేన యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది తప్పుబట్టారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో ఎలాంటి సంబంధాలు ఉండవని కేంద్ర ప్రభుత్వం చెప్పిన విషయాన్ని ఆమె భారత క్రికెట్ బోర్డుకు గుర్తు చేశారు. పహల్గాంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకోక ముందే పాక్‌తో మ్యాచ్‌లు ఆడటం సరికాదని వ్యాఖ్యానించారు.పాకిస్థాన్‌తో ఎలాంటి సంబంధాలు లేవని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, బీసీసీఐ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుంటే మోదీ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రియాంక చతుర్వేది ప్రశ్నించారు. తమ వారిని కోల్పోయిన కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయి ఉంటే బీసీసీఐ, ఐసీసీలు తమ డబ్బు గురించి ఆలోచించడం వారి నైతికతను ప్రశ్నిస్తోందన్నారు. మ్యాచ్‌లో పాల్గొనే ఆటగాళ్లకు సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దేశమంతా ఆందోళన వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఉగ్రవాదులను పోషిస్తున్న పాక్‌తో సంబంధాలను తెంచుకోవడానికి సిద్ధమైన భారత్.. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. పహల్గాం ఎఫెక్ట్ ఇరుదేశాల క్రీడా సంబంధాలపైనా పడే అవకాశం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఆసియా కప్ (ఆసియా 2025)లోనూ భారత్ పాల్గొనడంపై క్రికెట్ వర్గాలు అనుమానం వ్యక్తం చేశాయి. మరోవైపు క్రికెట్ సహా ఇతర క్రీడల్లో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడకూడదని ఇప్పటికే భారత్ నిర్ణయం తీసుకుంది. క్రికెట్‌లోనూ ఇరు జట్ల మధ్య సిరీస్‌లు జరగడం లేదు. ఇరు దేశాల జట్లు ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి.

కాగా.. వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో భాగంగా ఆదివారం భారత్ ఛాంపియన్స్- పాకిస్థాన్ ఛాంపియన్స్ మధ్య బర్మింగ్‌హామ్ వేదికగా మ్యాచ్ జరగనుంది. యువరాజ్ సింగ్ నాయకత్వంలో భారత్ తలపడనుంది. శిఖర్ ధావన్, సురేశ్ రైనా, అంబటి రాయుడు, గుర్కీరత్ సింగ్, యూసఫ్ పఠాన్, స్టువర్ట్ బిన్నీ, ఇర్ఫాన్ పఠాన్, రాబిన్ ఉతప్ప, హర్భజన్ సింగ్, పీయూశ్ చావ్లా, వినయ్ కుమార్, వరుణ్ ఆరోన్, అభిమన్యు మిథున్, సిద్ధార్థ్ కౌల్ భారత స్క్వాడ్‌లో ఉన్నారు.

# ఆసియా కప్ నుంచి భారత్ ఔట్!

● ఆసియా కప్ 2025 నుంచి వైదొలగాలని బీసీసీఐ షాకింగ్ నిర్ణయం




మరికొద్ది నెలల్లో జరగబోయే ఆసియా కప్పై ఉత్కంఠ నెలకొంది. జులై 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యతిరేకంగా బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బంగ్లాలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి పరిస్థితులు, ఆ దేశంతో భారత్ సంబంధాలు అంతత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఏసీసీ సమావేశం వేదికను మార్చాలని బీసీసీఐ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఏసీసీ సమావేశ వేదికను ఢాకా నుంచి మార్చకపోతే ఆ మీటింగ్లో ఆమోదించిన ఏ తీర్మానాన్ని అయినా బహిష్కరిస్తామని భారత క్రికెట్ బోర్డు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆసియా కప్ జరగడంపై సందిగ్ధం నెలకొంది.ఇప్పటికే పలు సిరీస్లు వాయిదా బంగ్లాదేశ్లోని ఢాకాలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశం జులై 24 న జరగనుంది. అక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ హాజరుకామని ఇదివరకే భారత్ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బంగ్లాదేశ్తో భారత్ వన్డే, టీ20 సిరీస్లను బీసీసీఐ వాయిదా వేసింది. 2026 సెప్టెంబర్ నాటికి పోస్ట్పోన్ చేసింది. అంతర్జాతీయ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కానీ బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.భారత్ పై ఒత్తిడికి యత్నం కాగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్కి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, ఆ దేశ మంత్రి మొహ్సిన్ నఖ్వీ నేతృత్వం వహిస్తున్నారు. ఆ ఏసీసీ సమావేశం విషయంలో భారత్ పై ఒత్తిడి తీసుకురావడానికి మొహ్సిన్ నఖ్వీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఏసీసీ వేదికను మార్చమని బీసీసీఐ కోరిందని, ఇంకా ఆయన స్పందన రాలేదని సమాచారం.అలా అయితేనే ఆసియా కప్ జరుగుతుంది ఏసీసీ సమావేశ వేదిక ఢాకా నుంచి మారితేనే ఆసియా కప్ జరుగుతుంది. ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సమావేశం కోసం భారత్పై అనవసరమైన ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. వేదికను మార్చమని ఇప్పటికే కోరాం. కానీ ఎటువంటి స్పందన రాలేదు. మొహ్సిన్ నఖ్వీ ఢాకాలో సమావేశాన్ని కొనసాగిస్తే అందులో తీసుకున్న ఏ నిర్ణయాన్నైనా బీసీసీఐ బహిష్కరిస్తుంది" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్కు దక్కాయి. ఏసీసీ ఇంకా టోర్నమెంట్ షెడ్యూల్ లేదా వేదికను ప్రకటించలేదు. 2023లో పాక్లో ఆసియా కప్ ఆడేందుకు భారత్ వెళ్లలేదు. అప్పుడు భారత్ ఆడే మ్యాచ్లు తటస్థ వేదికైన శ్రీలంకలో జరిగాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ కూడా తటస్థ వేదికైన దుబాయ్లో జరిగింది.పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు స్పష్టం చేశాయి. ఇక, మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వచ్చాయి.ఈ క్రమంలో ఈ వార్తలపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వివరణ ఇచ్చారు. ఈ ఊహాగానాలను ఖండించారు. ఆసియా కప్, ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్లో పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయించినట్లు కొన్ని వార్తా నివేదికలు తమ దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు. ఏసీసీ ఈవెంట్లకు సంబంధించి బీసీసీఐ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ వార్తా కథనాలను ఊహాజనితమైనవిగా కొట్టిపారేశారు.

# ఫ్రీస్టయిల్ గ్రాండ్స్లామ్ చెస్ టోర్నీ సెమీస్‌కి అర్జున్



లాస్ వేగస్: ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా పకడ్బంది ఎత్తులతో అలరించిన భారత స్టార్, తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్... ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్ చెస్ టోర్నీలో సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు. ఉజ్బెకిస్తాన్ గ్రాండ్‌మాస్టర్ నొదిర్‌బెక్ అబ్దుసత్తారోవ్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో అర్జున్ 1.5-0.5తో గెలుపొందాడు. నల్ల పావులతో ఆడిన తొలి గేమ్‌ను అర్జున్ 64 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. అనంతరం తెల్ల పావులతో ఆడిన రెండో గేమ్‌లో అర్జున్ 69 ఎత్తుల్లో గెలుపొంది సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. సెమీఫైనల్లో లెవాన్ అరోనియన్ (అమెరికా)తో అర్జున్ తలపడతాడు. 'వైట్ గ్రూప్' లీగ్ దశలో నార్వే దిగ్గజం, ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి 'టాపర్'గా నిలిచిన ప్రజ్ఞానందకు క్వార్టర్ ఫైనల్లోనే ఓటమి ఎదురైంది. ఫాబియానో కరువానా (అమెరికా)తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో ప్రజ్ఞానంద 3-4 పాయింట్ల తేడాతో పోరాడి ఓడిపోయాడు. తొలి గేమ్‌లో ప్రజ్ఞానంద 29 ఎత్తుల్లో నెగ్గగా... రెండో గేమ్‌లో కరువానా 60 ఎత్తుల్లో గెలిచి స్కోరును 1½-½1తో సమం చేశాడు. ఆ తర్వాత మూడో గేమ్‌లో ప్రజ్ఞానంద 58 ఎత్తుల్లో... నాలుగో గేమ్‌లో కరువానా 34 ఎత్తుల్లో నెగ్గారు. దాంతో స్కోరు 2-2తో సమమైంది. ఐదో గేమ్‌లో కరువానా 64 ఎత్తుల్లో నెగ్గి 3-2తో ఆధిక్యంలోకి వెళ్లగా... ఆరో గేమ్‌లో ప్రజ్ఞానంద 48 ఎత్తుల్లో గెలిచి స్కోరును 3-3తో సమం చేశాడు. నిర్ణాయక ఏడో గేమ్‌లో కరువానా 72 ఎత్తుల్లో గెలిచి సెమీఫైనల్లోకి అడుగు పెట్టాడు. సెమీఫైనల్లో అమెరికాకే చెందిన హాన్స్ నీమన్‌తో కరువానా తలపడతాడు.

# 'ఐ-లీగ్' లో ఇంటర్ కాశీ ఫుట్‌బాల్ చాంపియన్




న్యూఢిల్లీ: దేశవాళీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ 'లీగ్'లో ఇంటర్ కాశీ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) జట్టు చాంపియన్‌గా అవతరించింది. అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) నిర్ణయాన్ని స్విట్జర్లాండ్‌లోని కోర్ట్ ఆఫ్ అర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (కాస్) తిరస్కరించడంతో ఐ-లీగ్ 2024-25 సీజన్‌లో ఇంటర్ కాశీ జట్టుకు టైటిల్ దక్కింది. ఈ ఏడాది ఏప్రిల్ 6తో ఐ-లీగ్ మ్యాచ్‌లు ముగియగా... సీజన్‌లో 22 మ్యాచ్‌లాడిన చర్చిల్ బ్రదర్స్ 11 విజయాలు, 4 పరాజయాలు, 7 'డ్రా'లతో 40 పాయింట్లు ఖాతాలో వేసుకొని అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు ఇంటర్ కాశీ జట్టు 22 మ్యాచ్‌ల్లో 11 విజయాలు, 5 పరాజాయలు, 6 'డ్రా'లతో 39 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. అయితే లీగ్ దశలో భాగంగా నామ్‌ధారి జట్టుతో జరిగిన ఓ మ్యాచ్‌లో ఇంటర్ కాశీ జట్టు పరాజయం పాలైంది. అయితే ఆ మ్యాచ్‌లో నామ్‌ధారి జట్టు అర్హత లేని ఆటగాడిని ఆడించిందని ఇంటర్ కాశీ జట్టు ఆరోపించింది. దాన్ని ఏఐఎఫ్‌ఎఫ్ పట్టించుకోకపోవడంతో... వారణాసికి చెందిన ఫుట్‌బాల్ క్లబ్ స్విట్జర్లాండ్‌లోని 'కాస్'లో ఫిర్యాదు చేసింది. దీంతో జోక్యం చేసుకున్న 'కాస్'... ఏఐఎఫ్‌ఎఫ్ నిర్ణయాన్ని తప్పుపడుతూ... ఇంటర్ కాశీ జట్టుకు మూడు పాయింట్లు కేటాయించాల్సిందిగా ఆదేశించింది. దీంతో ఇంటర్ కాశీ జట్టు 42 పాయింట్లతో పట్టిక అగ్రస్థానం దక్కించుకొని 2024-25 సీజన్ చాంపియన్‌గా అవతరించింది. 'అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య ఈ ఏడాది మే 31న జారీ చేసిన నిర్ణయంపై ఇంటర్ కాశీ దాఖలు చేసిన అప్పీలును పరిశీలించాం. భారత సమాఖ్య ఇంటర్ కాశీ జట్టును ఐ%-%లీగ్ సీజన్ చాంపియన్‌గా ప్రకటించాలని ఆదేశిస్తున్నాం' అని 'కాస్' ప్రకటించింది. 2023-24 సీజన్‌లో లీగ్‌లో అడుగు పెట్టిన ఇంటర్ కాశీ జట్టు తొలి ప్రయత్నంలో నాలుగో స్థానంలో నిలవగా... ఇప్పుడు రెండో ఏడాది టైటిల్ కైవసం చేసుకోనుంది. దేశంలో ఐ%-%లీగ్ ద్వితీయ శ్రేణి ఫుట్‌బాల్ టోర్నమెంట్ కాగా... ప్రతి ఏటా ఇందులో మెరుగైన ప్రదర్శన కనబరిచిన జట్టు అగ్రశ్రేణి ఫుట్‌బాల్ లీగ్ ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్-ఎల్)కు అర్హత సాధిస్తుంది. 2025-26 ఐఎస్ఎల్ సీజన్‌లో ఐ లీగ్ చాంపియన్ హోదాలో ఇంటర్ కాశీ జట్టు బరిలోకి దిగనుంది. అయితే మాస్టర్ రైట్స్ అగ్రిమెంట్ (ఎమ్‌ఆర్‌ఏ) గడువు ముగిసిన నేపథ్యంలో ఐఎస్-ఎల్ తాజా సీజన్ ప్రారంభంపై స్పష్టత లోపించింది. 2022-23, 2023-24 సీజన్‌లో ఐ-లీగ్ చాంపియన్‌గా నిలిచిన పంజాబ్ ఫుట్‌బాల్ క్లబ్, మొహమ్మదాన్ స్పోర్టింగ్ క్లబ్ జట్లు... ఐఎస్ఎల్‌లో బరిలోకి దిగాయి. తాజా తీర్పుతో ఐ-లీగ్ పాయింట్ల పట్టికను మార్చాల్సిందిగా ఏఐఎఫ్ఎఫ్‌ను 'కాస్'ఆదేశించింది. ఇంటర్ కాశీ జట్టుకు 42 పాయింట్లు కేటాయించి పట్టికలో అగ్రస్థానం ఇవ్వాలని వెల్లడించింది. ఆర్బిట్రేషన్ ఖర్చుల్లో 55 శాతం భరించాల్సిందిగా ఏఐఎఫ్ఎఫ్‌ను ఆదేశించిన కాస్... చర్చిల్ బ్రదర్స్, నామ్‌ధారి ఎఫ్‌సీ, రియల్ కశ్మీర్ ఫుట్‌బాల్ క్లబ్‌లు 15 శాతం చొప్పున ఖర్చులు భరించాలని ఆదేశించింది. దీంతో ఏఐఎఫ్ఎఫ్ 3000 స్విస్ ఫ్రాంక్స్ (దాదాపు రూ. 3,22,275)లు, మిగిలిన మూడు క్లబ్‌లు 1000 స్విస్ ఫ్రాంక్ (దాదాపు రూ. 1,07,413)లు ఇంటర్ కాశీ జట్టుకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఏడాది జనవరి 13న ఇంటర్ కాశీ, నామ్‌ధారి జట్ల మధ్య జరిగిన లీగ్ మ్యాచ్‌లో నామ్‌ధారి జట్టు 2-0 గోల్స్ తేడాతో నెగ్గింది. అయితే ఆ మ్యాచ్‌లో నామ్‌ధారి క్లబ్ అర్హత లేని ఆటగాడిని బరిలోకి దింపిందని ఇంటర్ కాశీ ఆరోపించింది. లీగ్‌లో ఆరుగురు విదేశీ ప్లేయర్లను మాత్రమే ఆడించే నిబంధన ఉండగా... నామ్‌ధారి జట్టు ఏడుగురు ఆటగాళ్లతో ఆడిందని నిరూపించడంలో ఇంటర్ కాశీ జట్టు విజయవంతమైంది. దీంతో గత నెల 17న జరిగిన తొలి అప్పీలుతో పాటు... శుక్రవారం జరిగిన మరో విచారణలో సైతం ఇంటర్ కాశీ జట్టు విజయం సాధించింది. ఫలితంగా ఈ సీజన్ చాంపియన్‌గా అవతరించింది. ఇంటర్ కాశీ జట్టు ఈ అంశాన్ని 'కాస్' దృష్టికి తీసుకెళ్లినా... భారత ఫుట్‌బాల్ సమాఖ్య మాత్రం అవేవి పట్టించుకోకుండా సీజన్ ముగియగానే పాయింట్ల పట్టిక 'టాప్'లో ఉన్న చర్చిల్ బ్రదర్స్ జట్టుకు ట్రోఫీ బహుకరించింది. అయితే తాజా 'కాస్' నిర్ణయంతో చర్చిల్ బ్రదర్స్ నుంచి ట్రోఫీ వెనక్కి తీసుకొని ఇంటర్ కాశీకి అందివ్వనున్నారు.

# మహిళల ఫుట్‌బాల్ చరిత్రలో ఒలీవియా రికార్డ్




లండన్: మహిళల ఫుట్‌బాల్‌లో ఒలీవియా స్మిత్ కొత్త చరిత్ర సృష్టించింది. కెనడాకు చెందిన ఈ స్టార్ ప్లేయర్ కోసం... ఇంగ్లండ్‌కు చెందిన అర్సెనల్ ఫుట్‌బాల్ క్లబ్ రికార్డు ధర చెల్లించింది. గత సీజన్‌లో లివర్‌పూల్ క్లబ్ కోసం ఆడిన ఒలీవియా వచ్చే నాలుగేళ్లపాటు అర్సెనల్ క్లబ్ తరఫున బరిలోకి దిగుతుంది. ట్రాన్స్‌ఫర్ ఫీజు కింద అర్సెనల్ క్లబ్ 10 లక్షల పౌండ్లను (రూ. 11 కోట్ల 55 లక్షలు) లివర్‌పూల్‌కు చెల్లించింది. మహిళల ఫుట్‌బాల్ చరిత్రలో ఇదే అత్యధిక బదిలీ మొత్తం కాగా... ఈ ఏడాది జనవరిలో అమెరికా ప్లేయర్ నవోమీ గిర్మా కోసం చెల్సీ క్లబ్... సాన్ డియెగో వేవ్ జట్టుకు చెల్లించిన 9 లక్షల పౌండ్ల (రూ. 9 కోట్ల 47 లక్షలు) ధర రెండో స్థానానికి చేరింది. 'ఒలీవియ స్మిత్ ప్రతిభావంతురాలు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించగల సత్తా ఆమెలో ఉంది. క్లబ్ అభివృద్ధికి అది దోహదపడుతుంది' అని అర్సెనల్ మహిళల ఫుట్‌బాల్ క్లబ్ డైరెక్టర్ క్లేర్ వీట్లీ తెలిపారు. 15 ఏళ్ల వయసులోనే కెనడా తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేసి ఆకట్టుకున్న ఒలీవియా... 2023 సీజన్‌లో స్పోర్టింగ్ లిస్బన్ క్లబ్ తరఫున 28 మ్యాచ్‌ల్లో 16 గోల్స్‌తో మెరిసింది. ఇక గతేడాది లివర్‌పూల్‌కు ప్రాతినిధ్యం వహించిన 20 ఏళ్ల ఒలీవియా 25 మ్యాచ్‌ల్లో 9 గోల్స్ చేసింది. 'ఒలీవియాలో అపార నైపుణ్యం ఉంది. అర్సెనల్ తరఫున ఆమె అద్భుతాలు చేయగలదనే నమ్మకముంది. చిన్న వయసులోనే గత రెండు యూరోపియన్ లీగ్‌ల్లో తన నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకుంది' అని అర్సెనల్ హెడ్ కోచ్ రెనీ స్లెగెర్స్ అన్నాడు. 15 సార్లు ఇంగ్లిష్ చాంపియన్‌గా నిలిచిన అర్సెనల్ క్లబ్... గత సీజన్‌లో రెండోసారి చాంపియన్స్ లీగ్ టైటిల్ గెలుచుకుంది. 'ఇది నా కల. అత్యున్నత స్థాయిలో ఇంగ్లండ్, యూరప్ లీగ్‌ల్లో రాణించాలనుకుంటున్నా. అర్సెనల్ జట్టు తరఫున ఆడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. క్లబ్ విజయం కోసం నా వంతు కృషి చేస్తా'అని ఒలీవియా పేర్కొంది. గతంలో మహిళా ఫుట్‌బాల్ ప్లేయర్లకు పెద్దగా డిమాండ్ లేకపోగా... ఇటీవలి కాలంలో వారి కోసం వెచ్చిస్తున్న మొత్తం భారీగా పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది ఆరంభంలో గిర్మాకు కేటాయించిన ధరే అత్యధికం అనుకుంటే... ఆరు నెలలు తిరిగేసరికి ఒలీవియా ఆ రికార్డును బద్దలు కొట్టింది. పురుషుల విభాగంతో పోల్చుకుంటే ఇది తక్కువే అయినా... మహిళల ఆటకు దక్కుతున్న ఆదరణకు ఈ గణాంకాలు తాజా ఉదాహరణ. పురుషుల ఫుట్‌బాల్‌లో బ్రెజిల్‌కు చెందిన నెమార్ కోసం పారిస్ సెయింట్ జెర్మయిన్ (పీఎస్‌జీ) వెచ్చించింది.

suryachitramagazine@gmail.com



# "రాజు గాని సవాల్"

## ట్రైలర్ లాంచ్

తెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న సినిమా "రాజు గాని సవాల్". ఈ చిత్రాన్ని లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న



శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. శుక్రవారం "రాజు గాని సవాల్" సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హీరోయిన్స్ డింపుల్ హయతి, రాశీ సింగ్, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు భారత్ భూషణ్, ప్రొడ్యూసర్స్ దామోదర ప్రసాద్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్, గీత రచయిత గోరటి వెంకన్న, నటుడు డా.భద్రం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ డింపుల్ హయతి మాట్లాడుతూ – "రాజు గాని సవాల్" మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ కు గెస్ట్ గా రావడం హ్యాపీగా ఉంది. ఈ మూవీ ట్రైలర్, సాంగ్స్ చాలా బాగున్నాయి. నేను కెరీర్ ప్రారంభించిన కొత్తలో కలిసిన సినిమా మీద ప్రేమ ఉన్న ముగ్గురు వ్యక్తులు బాపిరాజు గారు, సునీల్ కుమార్ రెడ్డి గారు, రవీందర్ రెడ్డి గారు. ఈ అమ్మాయి బాగుంటుందని నాకు మొదటి సినిమా అవకాశం ఇచ్చారు ఈ ముగ్గురు. "రాజు గాని సవాల్" మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ కు మీరు వస్తారా అని బాపిరాజు గారు అడిగినప్పుడు తప్పకుండా వస్తా సార్ అని చెప్పాను. బాపిరాజు గారు సినిమాను సినిమాను రూపొందించడమే కాదు ప్రేక్షకుల దగ్గరకు రీచ్ అయ్యేలా చేస్తారు. "రాజు గాని సవాల్" సినిమా సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఈ మూవీ రిలీజ్ కోసం నేనూ ఎదురుచూస్తున్నా అన్నారు. అతిథిగా వచ్చిన ప్రముఖ నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ – ఈ మధ్యే "రాజు గాని సవాల్" సినిమా టీజర్ చూశాం చాలా బాగుంది. ఇప్పుడు ట్రైలర్ కూడా ఆకట్టుకుంది. ఈ సినిమా బాగుంటుందని మేము నమ్మకంగా ఉన్నాం ఎందుకంటే బాపిరాజు సెలక్షన్ అలా ఉంటుంది. ఆయన బాగుంటే గానీ మూవీ రిలీజ్ చేయరు. బాపిరాజుకి ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అలాగే ఈ సినిమాతో హీరో హీరోయిన్స్ తో పాటు మొత్తం టీమ్ అందరికీ మంచి గుర్తింపు విజయం దక్కాలని కోరుకుంటున్నా అన్నారు.

# మర్చిపోలేని సాయం చేసిన స్టార్ హీరో

చిత్ర పరిశ్రమలో ఇటీవల జరిగిన ఓ విషాద సంఘటన అందరినీ కలచివేసింది. పా.రంజిత్ దర్శకత్వంలో ఆర్య నటిస్తున్న 'వేట్టువం' సినిమా షూటింగ్‌లో ప్రముఖ స్టంట్ మాస్టర్ మోహన్ రాజు ప్రమాదవశాత్తూ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు. కారుతో స్టంట్ చేస్తుండగా ఈ ఘటన జరగగా.. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే ఆయన మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై డైరెక్టర్ పా.రంజిత్ పై పోలీసులు కేసు కూడా నమోదు చేశారు. కాగా ఈ ఘటన విషయం తెలిసిన బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ఇండస్ట్రీలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే స్టంట్ మాస్టర్స్ కోసం తన సొంత డబ్బులతో హెల్త్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చేయించారు. దేశవ్యాప్తంగా 650–700 మంది స్టంట్ మాస్టర్లకు



ఇన్సూరెన్స్ చేయించినట్టు సమాచారం. ఈ పాలసీలో గాయపడిన వారికి రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు కవరయ్యేలా.. మరణించిన వారి కుటుంబానికి రూ.20–25 లక్షల వరకు పరిహారం వచ్చేలా రూపొందించినట్టు తెలుస్తోంది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యధిక యాక్షన్ సీన్లు స్వయంగా చేసిన హీరోగా గుర్తింపు పొందారు అక్షయ్. అందుకే స్టంట్ ఆర్టిస్టుల కష్టాన్ని అర్థం చేసుకొని ఈ ఘటన జరగగానే తక్షణమే స్పందించి.. ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయించారని భావిస్తున్నారు. ఈ విషయంపై యాక్షన్ డైరెక్టర్ విక్రమ్ సింగ్ దహియా సంతోషం వ్యక్తం చేస్తూ వ్యాఖ్యానించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అక్షయ్ కుమార్ చేసిన ఈ గొప్ప పని పట్ల నెటిజన్లు, సినీ ప్రముఖులు ఆయనను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. అక్షయ్ కుమార్ కెరీర్‌ని పరిశీలిస్తే.. అక్షయ్ కుమార్ గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఆయన గత సినిమాలు అన్నీ వరుసగా ఫ్లాపులవుతున్నాయి. సామ్రాట్ ప్రతాప, రక్షాబంధన్, సెల్ఫీ, మిషన్ రాణిగంజ్, హౌస్ ఫుల్ 5 లాంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలయ్యాయి. 'కేసరి చాప్టర్ 2' తో హిట్ అందుకోగా.. తెలుగులో కన్నప్ప సినిమాలో శివుడి పాత్రలో మెప్పించారు. ప్రస్తుతం పలు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు.

# ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే గొప్ప చిత్రం

# 'హరి హర వీరమల్లు'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీర మల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ.దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది చిత్ర బృందం. జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**హరి హర వీరమల్లు సినిమా ఎలా ఉండబోతుంది?**

17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము.

**హరి హర వీరమల్లు ప్రయాణం గురించి చెప్పండి?**

నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్ తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. బాగా ఆలస్యమవడంతో సినిమా ఎలా ఉంటుందోననే అనుమానాలు కొందరు వ్యక్తం చేశారు. అయితే ట్రైలర్ తో అందరి అనుమానాలు పటాపంచలు అయ్యాయి. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది.

**సినిమాని రెండు భాగాలుగా తెరకెక్కించాలని ముందే అనుకున్నారా?**

మొదట రెండు భాగాలని అనుకోలేదు. సినిమా అనేది వినోదంతో పాటు, సందేశాన్ని అందించాలనేది నా భావన. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. వీరమల్లు అనేది చారిత్రక నేపథ్యమున్న కథ. ఇలాంటి గొప్ప కథలో సందేశం ఉంటే.. ఎక్కువమందికి చేరువ అవుతుందని భావించాము. అలా చర్చల్లో కథ స్పాన్ పెరిగింది.

తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ వేస్తున్నారా?

జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము.

**పవన్ కళ్యాణ్ తో మీ అనుబంధం గురించి?**

ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్‌తో చేసిన మూడో చిత్రమిది. పేరుకి మూడు సినిమాలే కానీ.. మా మధ్య 25 సంవత్సరాల అనుబంధం ఉంది. పవన్ కళ్యాణ్ గారిని దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా.. ఓ నటుడిగా కంటే కూడా మంచి ఆశయాలున్న మనిషిగా ఆయన నాకు ఎక్కువ ఇష్టం. సమాజం గురించి ఎక్కువగా ఆలోచిస్తుంటారు. ఖుషి సమయంలో ఆయన ఆలోచన విధానం చూసి ఆశ్చర్యపోయాను. అది ప్రేమ కథా చిత్రం అయినప్పటికీ.. ఓ సన్నివేశంలో రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, లాలా లజపత్ రాయ్ వంటి గొప్ప వ్యక్తుల పేర్లు చెప్పారు. అలాగే ఒక పాటలో దేశభక్తిని చాటుకున్నారు. సినిమాల్లో చూపించే ఇలాంటి విషయాలు ఎందరికో స్ఫూర్తిని కలిగిస్తాయి. హరి హర వీరమల్లు కూడా విజయవంతమైన చిత్రంగా నిలవడమే కాకుండా, ప్రేక్షకుల్లో ఆలోచన కలిగిస్తుంది.

**పవన్ కళ్యాణ్ జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. ఆ ఒత్తిడి ఏమైనా మీపై ఉందా?**



ఒత్తిడి ఖచ్చితంగా ఉంటుంది. అయితే ఆ ఒత్తిడిని మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.


**సినిమా ఆలస్యమైంది కదా.. పవన్ కళ్యాణ్ సహకారం ఎలా ఉంది?**

పవన్ కళ్యాణ్ సహకారం లేకుండా ఇంత భారీ చిత్రాన్ని రూపొందించడం సాధ్యం కాదు. పవన్‌గారంటే నాకెంత ఇష్టమో.. అలాగే నేనంటే కూడా ఆయనకి ఇష్టం. మేకర్‌గా నన్ను గౌరవిస్తారు. పవన్ గారు పూర్తి సహకారం అందించారు కాబట్టే.. ఈ సినిమా ఇంత గొప్పగా తీయగలిగాము.

# బాలీవుడ్‌లో హంగామా...?

ఇండియన్ బాక్సాఫీస్ గత కొన్ని నెలలుగా సైలెంట్ గా ఉంది. పెద్ద సినిమాలు లేక వెలవెలబోయింది. ఈ కరువంతా వచ్చే నెలలో తీరనుంది. రెండు భారీ బడ్జెట్ సినిమాలు బాక్సాఫీస్ ముందుకు రానున్నాయి. రెండు సినిమ్నా సై అంటే సై అంటూ ఢీ కొట్టనున్నాయి. అవేవో కాదు ఒకటి రజినీకాంత్ కూలీ మరొకటి హృతిక్ రోషన్, ఎన్టీఆర్ వార్–2. ఈ రెండు సినిమాలు ఆగస్టు 14 నే రిలీజ్ కానున్నాయి. ఇటు కూలీ, అటు వార్ రెండింటిపైనా భారీ అంచనాలు ఏర్పడ్డాయి.





విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో ప్రేక్షకుల్లోనూ ఆత్రుత ఎక్కువుతోంది. అయితే తొలి నుంచీ నార్త్ లో వార్ 2 సినిమాదే హవా ఉంటుందని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. నార్త్ బెల్ట్ లోనూ కూలీ స్క్రీన్ షేర్ పెరుగుతోంది. 8 వారాల తర్వాతే ఓటీటీలో వచ్చేలా కూలీ మేకర్స్ డీల్ కుదుర్చుకోవడంతో ఈ సినిమాకు నార్త్ లో భారీగానే స్క్రీన్లు దక్కనున్నాయి. ఆ అగ్రిమెంట్ తో నేషనల్ చైన్లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు కూలీ వైపు మొగ్గు చూపిస్తున్నాయి. దీంతో నార్త్ లో వార్ 2కు కూలీ సినిమా గట్టి పోటీ ఇవ్వడం పక్కా. అలాగే ఓపెనింగ్ డే టాక్ పాజిటివ్ గా ఉంటే బాలీవుడ్ లోనూ దీనికి ఆదరణ పెరుగుతుంది. ఇది వర్కౌట్ అయితే నార్త్ మార్కెట్ లోనూ కూలీ– వార్ 2 మధ్య బాక్సాఫీస్ ఫైట్ తీవ్రంగా ఉండనుంది. మరోవైపు సౌత్ లో చూసుకుంటే ఇక్కడా ఈ రెండు సినిమాల మధ్య పోటీ బాగానే ఉంది. రజినీకాంత్ మార్క్ ఓ వైపు ఉంటే వార్ 2లో ఎన్టీఆర్ ఉండడం బాక్సీఫీస్ ఫైట్ ను హీటెక్కిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మాస్ ఫాలోయింగ్ కు ఎన్టీఆర్ కు సాటిలేదు. అయితే అటు రజినీకాంత్ కు సైతం ఇక్కడ మంచి ఫ్యాన్ బేస్ ఉంది. దానికి తోడు కూలీలో అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషించడం ప్లస్ పాయింట్ కానుంది. ఈ లెక్కల ప్రకారం నార్త్ అండ్ సౌత్ ఓవరాల్ గా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద కూలీ వర్సెస్ వార్ 2 ఫైట్ నడవడం పక్కాగా కనిపిస్తుంది. ఒకవేళ ఓపెనింగ్ టాక్ బాగుంటే మాత్రం ఈ సినిమాలు కాసుల వర్షం కురిపించడం పక్కా. మరి ఈ పోటీ ఎవరికి కలిసొస్తుంది? ఎవరు బాక్సాఫీస్ కింగ్ కానున్నారో తెలియాలంటే వచ్చే నెల 14దాకా ఆగాల్సిందే!

# 'బాహుబలి: ది ఎపిక్'లో 80 శాతం కొత్త సీన్లు..?

బాహుబలి మూవీ వచ్చి 10 ఏళ్లు దాటినా ఇప్పటికీ ఆ పాత్రలు, మ్యూజిక్, దర్శక ధీరుడు రాజమౌళి విజన్ మాత్రం చాలా మందికి ఇంకా గుర్తే ఉంది. అంతలా ఆ మూవీ అద్భుతం క్రియేట్ చేసింది. అటు బాక్సాఫీస్ పరంగా.. ఇటు ప్రేక్షకుడి అనుభూతి పరంగా ఇలాంటి మూవీ న భూతో న భవిష్యత్ అన్నట్లే. ఈ మూవీ తెలుగు సినిమా స్థాయిని ప్రపంచానికి పరిచయం చేసింది. రిలీజైన అన్ని ప్రాంతాల్లో ఆల్ టైమ్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా మూవీ నిలిచింది. అయితే ఈ హిస్టారికల్ ఎపిక్ రీ రిలీజ్ కాకుండా రెండు పార్టులను ఒకే పార్టుగా విడుదల చేస్తామని దర్శక ధీరుడు రాజమౌళి ఇటీవల ప్రకటించారు. దీంతో అందరికీ మరోసారి ఈ మూవీని బిగ్ స్క్రీన్ పై ఎంజాయ్ చేయాలని ఆసక్తి నెలకొంది. అయితే ఈ మూవీ రన్ టైమ్ టైమ్ పై సామాజిక మాధ్యమాల్లో పెద్ద చర్చే నడుస్తోంది. 4 గంటలు అని కొంత మంది లేదు.. 5 గంటలు అని మరికొంత మంది కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల ఇదే విషయంపై భల్లాల దేవుడు రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. ఈ మూవీ రన్ టైమ్ ఎంత ఉన్నా నాకు చాలా ఆనందమే అన్నారు. ఎందుకంటే ఈ ఏడాదిలో నేను ఏ మూవీలోనూ యాక్ట్ చేయకుండానే నాకు బ్లాక్ బస్టర్ రానుందని తెలిపారు. మరోవైపు బుక్ మై షో ప్రకారం ఈ సినిమా రన్ టైమ్ 5 గంటల 27 నిమిషాలుగా ఉంది. మరోవైపు ఈ మూవీలో దాదాపు 80 శాతం కొత్త సీన్లు ఉంటాయని మరో రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. బాహుబలి 1 , 2 రిలీజ్ సమయంలోనూ రాజమౌళి చాలా ఇంటర్వ్యూల్లో చెప్పారు. రన్ టైమ్ సమస్య కారణంగా చాలా సీన్లు తొలగించామని అన్నారు. వీటన్నింటినీ ఇప్పుడు బాహుబలి ఎపిక్ లో జోడించనున్నట్లు సమాచారం. అందుకే రన్ టైమ్ 4 గంటలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది నిజమా కాదా అని తెలియాలంటే మూవీ రిలీజ్ అయ్యేంత వరకూ ఆగాల్సిందే. బాహుబలి మూవీ రెండు భాగాలుగా తెరకెక్కింది. చిత్రం తొలి భాగం లిభాగం 2015 జులై 10న విడుదలై భారతీయ సినీ చరిత్రలోనే అనేక రికార్డులు సాధించింది. ఆ తర్వాత పార్ట్–2 2017లో రిలీజై తెలుగు సినిమా ఖ్యాతిని మరోస్థాయికి తీసుకెళ్లింది. బాహుబలిగా ప్రభాస్, భళ్లాలదేవగా రానా, దేవసేనగా అనుష్క, శివగామిగా రమ్యకృష్ణ, అవంతికగా తమన్నా, కట్టప్పగా సత్యరాజ్ పాత్రల్లో ఒదిగిపోయారు.





# ఎర్ర గులాబీ

అందం ఉంది .. వేడి ఉంది.. క్రీగంటి చూపులతో కల్లోలం సృష్టించగలదు.. వలపు బాణాలు విసిరి కుర్రకారును స్పెల్ బౌండ్ చేయగలదు. అందుకే జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రగ్య జైశ్వాల్ తెలుగు చిత్రసీమలో వరుసగా అవకాశాల్ని అందుకుంటోంది. అఖండ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించిన ప్రగ్య, ఇప్పుడు ఎన్బీకే సరసన అఖండ 2లోను అవకాశం అందుకుంది. మరోవైపు టైసన్ నాయుడు అనే చిత్రంలోను కథానాయికగా నటిస్తోంది. ఒకేసారి టాలీవుడ్‌లో క్రేజీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అదే సమయంలో ప్రగ్య తన అభిమానులకు సోషల్ మీడియాల్లో నిరంతరం టచ్ లో ఉంది. ఈ వేదికపై వరుస ఫోటోషూట్లతో వేడి పెంచుతోంది. తాజాగా ఈ ముంబై బ్యూటీ రెడ్ హాట్ లుక్ లో ప్రత్యక్షమైంది. హాఫ్ షోల్డర్ ఫ్రాక్ లో స్టన్నింగ్ ఫోజులతో గుబులు రేపింది. ప్రగ్య టోన్డ్ బాడీ .. థై థండర్ సొగసులు యూత్ కి స్పెషల్ ట్రీట్. స్టూడియో సెటప్ లో ఫోటోషూట్ ప్రగ్యను మరో స్థాయిలో ఎలివేట్ చేసింది. ముఖ్యంగా ఈ భామ టోన్డ్ బాడీ మెరుపులు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ప్రగ్య ఇటీవల ముంబైలో తన బెస్ట్ ఫ్రెండ్స్ లక్ష్మి మంచు, రకుల్ ప్రీత్ లతో ఎక్కువగా షికార్లు చేస్తూ కనిపిస్తోందతి. ఆ ముగ్గురూ కలిస్తే రచ్చ రచ్చే. ఇంతకుముందు బీచ్ వెకేషన్ లో బోట్ షికార్ చేస్తున్న ఫోటోగ్రాఫ్స్ వైరల్ అయ్యాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044